PRAJASAKTI Regd.No. 15795/68

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

సిటీ

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 146 | విజయవాడ, శనివారం 28 డిసెంబర్ 2024 | 6 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Saturday 28 December 2024 | Rs

31న పింఛన్ల పంపిణీ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సామాజిక పింఛన్లు (ఎన్‌టిఆర్ భరోసా పింఛన్లు) ఈనెల 31న పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. జనవరి 1 నూతన సంవత్సరం కావడంతో వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు ఒక రోజు ముందుగానే పింఛన్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు పంచాయతీరాజ్ శాఖ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ శశిభూషణ్ కుమార్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఈనెల 31న పింఛన్ల పంపిణీకి ఏర్పాట్లు చేసుకోవాలని గ్రామ, వార్డు సచివాలయాలకు ప్రభుత్వం ఆదేశాలు పంపింది.

రేణుక, దీప్తి దెబ్బకు విండీస్ ధమాల్

- చివరి వన్డేలో టీమిండియా ఘన విజయం
- 3-0తో వెస్టిండీస్ వైట్‌వాష్

6

అమరావతి రైల్వేలైన్‌కు 534.23 ఎకరాలు

భూ సేకరణకు నోటిఫికేషన్ విడుదల



ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అమరావతి రాజధానిలో కీలకమైన రైల్వే ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం నోటిఫికేషన్ జారీచేసింది. నంబూరు నుండి ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం వరకూ 56.53 కిలోమీటర్ల పరిధిలో కొత్త బిజి (బ్రాడ్ గేజ్) లైన్ ఏర్పాటు చేసేందుకు మొత్తం 534.23 ఎకరాలు అవసరమని అధికారులు పేర్కొన్నారు. దీనిలో గుంటూరు జిల్లాలో 199.71 ఎకరాలు, ఎన్‌టిఆర్ జిల్లాలో 334.52 ఎకరాలు సేకరించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ మేరకు 1989 రైల్వే చట్టంలోని 20ఎ ప్రకారం పబ్లిక్ నోటీసు జారీచేస్తున్నట్లు అందులో పేర్కొన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా నందిగామ డివిజన్ పరిధిలోని కంచికచర్ల, వీరులపాడు మండలాల్లో ఎనిమిది గ్రామాల పరిధిలో భూమిని సేకరించనున్నట్లు నోటిఫికేషన్‌లో తెలిపారు. 2018లో సవరించిన ఎపి భూసేకరణ చట్టం (ఆంధ్రప్రదేశ్) ప్రకారం ఈ భూములు సేకరించనున్నట్లు పేర్కొన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా పరిటాల, గొట్టుముక్కల, జుజ్జూరు, గూడెం మాధవరం, చెన్నారావుపాలెం, పెద్దాపురం, అల్లూరు, నరసింహారావుపాలెం పరిధిలో భూములు సేకరించనున్నారు. గుంటూరు జిల్లా పెదకాకాని మండలం కొప్పురావూరు, పెదకాకాని, తాడికొండ మండలంలోని మోతడక, తాడికొండ, కంతేరు గ్రామాలు, తుళ్లూరు మండలంలోని పెదపరిమి, వడ్డమాను గ్రామాల్లో 199.71 ఎకరాలను రైల్వే ప్రాజెక్టుకు భూసేకరణ చేయనున్నారు. దీనిపై అభ్యంతరాలు ఉన్న వ్యక్తులు ప్రకటన వచ్చినప్పటి నుండి 30 రోజుల్లో తెలపాలని, వాటిని అధికారులు పరిశీలించిన అనంతరం స్వయంగా లేదా న్యాయవాది ద్వారా అభ్యంతరాలను ప్రత్యక్షంగా చెప్పేందుకు అవకాశం కల్పిస్తామని గుంటూరు జిల్లా అధికారులు పేర్కొన్నారు. దాన్ని ఆమోదించాలా, లేదా తిరస్కరించాలా అనేది జిల్లా అధికారుల నిర్ణయంపై ఆధారపడి ఉంటుందని తెలిపారు. అయితే అమరావతి రాజధానికి సంబంధించిన ప్రాజెక్టని చెబుతున్నా కొత్తగా ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారం అమరావతి వెలుపలి వైపు నుండి ఈ లైను వెళ్తోంది. సికింద్రాబాద్ విజయవాడ రైల్వేలైనుపై ఎర్రుపాలెం నుండి అమరావతి లైను ప్రారంభం అవుతుంది. ఈలైను గుంటూరు విజయవాడ మధ్యలో నంబూరు వద్ద కలుస్తుంది. కొత్తగా నిర్మించే లైనులో ఎర్రుపాలెం, పెద్దాపురం, చిన్నారావుపాలెం, గొట్టుముక్కల, పరిటాల, కొత్తపేట, వడ్డమాను, పెదపరిమి, తాడికొండ, కొప్పురావురుల్లో మొత్తంగా తొమ్మిది స్టేషన్లు నిర్మించనున్నారు. వీటన్నిటిలో పెద్దపరిమి, వడ్డమాను మధ్యలో నిర్మించే అమరావతి స్టేషన్‌ను అతిపెద్దగా నిర్మించనున్నారు. ఈ లైనులో భాగంగా గుంటూరు జిల్లాలోని వడ్డమాను రెవెన్యూ, ఎన్‌టిఆర్ జిల్లాలోని కొత్తపేట రెవెన్యూ గ్రామాల మధ్యలో కృష్ణానదిపై సుమారు మూడు కిలోమీటర్ల దూరం వంతెన నిర్మించనున్నారు. ప్రస్తుతం ఈ ప్రాజెక్టు మొత్తాన్ని రైల్వే శాఖ పూర్తిగా భరిస్తుంది. 2017-18 మధ్యలో తొలిసారి ఆమోదం వచ్చిన సమయంలో రాష్ట్ర వాటా భరించాల్సి ఉంటుందని రైల్వేశాఖ తెలిపింది. దీనికి అప్పటి టిడిపి ప్రభుత్వం సిద్ధమైంది. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అంత ఖర్చు తాము చేయలేమని తెలిపింది. దీంతో పనులు నిలిచిపోయాయి. 2024లో మరలా టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో పనులు మళ్లీ మొదలయ్యాయి. సుమారు రూ.2,640 కోట్ల వ్యయంతో చేపట్టనున్న ఈ ప్రాజెక్టుకు ఈ ఏడాది జూన్‌లో కేంద్రం ఆమోదం తెలిపింది. దీనిపై రెండు రోజుల క్రితం గుంటూరు, ఎన్‌టిఆర్ జిల్లాల్లో నోటిఫికేషన్ జారీచేశాయి.

'దండోరా' వేసి మార్చేశారు

- ప్రజాభిప్రాయ సేకరణ ఎక్కడైనా అడ్డుకుంటామని స్పష్టీకరణ 3

'జన్మభూమి' ఎప్పుడు?

- ప్రభుత్వ సూచనల కోసం 3 ప్రణాళికశాఖ ఎదురుచూపులు

సదరం సర్టిఫికెట్లు తాత్కాలిక నిలిపివేత

2

మన్మోహన్‌సింగ్ భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోడీ, సోనియా గాంధీ

మన్మోహన్‌సింగ్‌కు పలువురు నివాళి

నేడు అంత్యక్రియలు

- కేబినెట్ సంతాపం
- బహుళత్వం పట్ల నిబద్ధత గల నేత : సిపిఎం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియలు శనివారం నాడిక్కడి నిగంబోధ్ ఘాట్‌లో జరగనున్నాయి. ఉదయం 9.30 గంటలకు ఎఐసిసి ప్రధాన కార్యాలయం నుంచి రాజ్‌ఘాట్‌కు అంతిమ యాత్ర ప్రారంభమవుతుంది. ఉదయం 11.45 గంటలకు అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు ఎఐసిసి వర్గాలు తెలిపాయి. మాజీ ప్రధానుల స్మారక చిహ్నాలు ఉన్న రాజ్‌ఘాట్ సమీపంలోని యమునా నది ఒడ్డున మన్మోహన్ సింగ్ స్మారక చిహ్నం ఏర్పాటుకు స్థలం కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రధానికి లేఖ రాశారు. దీనిపై కేంద్ర ప్రభుత్వ స్పందన ఏమిటన్నది ఇంకా తెలియరాలేదు.

గురువారం రాత్రి ఎయిమ్స్‌లో కన్నుమూసిన మన్మోహన్ సింగ్ భౌతిక కాయాన్ని శుక్రవారం ఉదయం మోతీలాల్ నెహ్రూ రోడ్‌లోని ఆయన నివాసంలో ఉంచారు. ఆయన భౌతిక కాయం వద్ద పుష్ప గుచ్ఛం ఉంచి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కాంగ్రెస్ నాయకులు సోనియా గాంధీ, మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, బిజెపి జాతీయ అధ్యక్షులు జెపి నడ్డా, కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, మిగతా 7లో

డబ్ల్యుహెచ్‌ఓ డైరెక్టర్ జనరల్ గెబ్రెయెసెస్

బరి తెగించిన ఇజ్రాయిల్

- యెమెన్‌లో భీకర దాడులు
- తృటిలో తప్పించుకున్న డబ్ల్యుహెచ్‌ఓ చీఫ్
- యెమెన్‌పై దాడిని ఖండించిన ఐరాస

సానా : హౌతి రెబెల్స్ అధీనంలో వున్న యెమెన్ రాజధాని సానాతో పాటు పలు ఓడరేవు కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయిల్ గురువారం క్రూరమైన దాడులు చేసింది. సానాలో విమానం ఎక్కేందుకు వెళుతున్న డబ్ల్యుహెచ్‌ఓ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అదనామ్ గెబ్రెయెసెస్ ఈ దాడుల నుండి తృటిలో తప్పించుకున్నారు. ఆయన సిబ్బందిలో ఒకరు గాయపడ్డారు. సానా విమానాశ్రయంపై జరిపిన దాడిలో ముగ్గురు చనిపోయారు. డబ్ల్యుహెచ్‌ఓ చీఫ్ లేదా వారి ప్రతినిధి బృందం యెమెన్‌లో వున్నట్లు తమకు తెలియదని ఇజ్రాయిల్ ఆర్మీ అమాయకత్వం ఒలకబోసింది. యెమెన్‌పై ఇజ్రాయిల్ దాడిని ఐరాస తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు ఐరాస చీఫ్ ఆంటానియో గుటెరస్ ఒక ప్రకటన జారీ చేశారు. అంతర్జాతీయ, మానవతా చట్టాలను ఇజ్రాయిల్ అతిక్రమించిందని విమర్శించారు. ఘర్షణలు కొనసాగుతున్న ఏరియాల్లో కీలకమైన మౌలిక సదుపాయాలను పరిరక్షించాలని అంతర్జాతీయ చట్టాలు పేర్కొంటున్నాయి. ఇటువంటి దాడుల వల్ల ప్రజలపై తీవ్ర ప్రభావమే కాకుండా మానవతా సాయానికి కూడా తీవ్ర ఆటంకం కలుగుతుందని ఆయన హెచ్చరించారు. డబ్ల్యుహెచ్‌ఓ చీఫ్ కూడా మానవతా సాయం అందచేసే కార్యక్రమం కోసమే యెమెన్‌కు వచ్చారన్నారు.

బాలికపై సామూహిక అత్యాచారం

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

ఎనిమిదో తరగతి బాలికపై దుండగులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ సంఘటన కృష్ణా జిల్లా మచిలీపట్నంలోని ఇనకుదురుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మచిలీపట్నం వెంకటేశ్వర థియేటర్ సెంటర్ సమీపంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో ఎనిమిదో తరగతి చదువుతున్న బాలిక తల్లిదండ్రులతో కలిసి కాసానిగూడెంలో నివాసముంటోంది. శుక్రవారం రాత్రి 7.30 గంటల సమయంలో సమీపంలోని చిల్లర దుకాణానికి బాలిక వెళుతుండగా బైక్‌పై వచ్చిన ఇద్దరు దుండగులు అడ్డుకున్నారు. బలవంతంగా పట్టుకుని కాళ్లు, చేతులు కట్టేసి, నోటిని మూసి బైక్‌పై నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లారు. వారితోపాటు మరో దుండగుడు అత్యాచారానికి పాల్పడ్డాడు. ఏడ్చుకుంటూ ఇంటికి వస్తున్న బాలికను బంధువులు, తల్లిదండ్రులు విచారించగా జరిగిన అఘాయిత్యం గురించి తెలిపింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఖర్చు మీరే భరించాలి

సముద్రమట్టం పెరుగుదల రక్షణ చర్యలపై కేంద్రం

న్యూఢిల్లీ : సముద్ర మట్టం పెరుగుదల కారణంగా చోటుచేసుకునే విపత్తులను ఎదుర్కొ,నేందుకు చేపట్టే రక్షణ చర్యలకు అయ్యే ఖర్చును రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని కేంద్రం స్పష్టంచేసింది. ఇటీవల ముగిసిన పార్లమెంటు సమావేశాల్లో ఈ విషయమై అడిగిన ప్రశ్నకు కేంద్ర ప్రభుత్వం ఈ మేరకు ఇచ్చిన జవాబు చర్చనీయాంశంగా మారింది. కేంద్ర ప్రభుత్వం ఇదే వైఖరిని కొనసాగిస్తే రాష్ట్ర ప్రభుత్వాలకు పెనుభారంగా మారుతుందన్న అభిప్రాయం పర్యావరణ వేత్తల్లో వ్యక్తమవుతోంది. కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి డాక్టర్ జితేంద్రసింగ్ రాతపూర్వకంగా ఇచ్చిన జవాబులో ప్రాధాన్యతలు, వనరులను బట్టి సమస్యలకు పరిష్కారాలను, అవసరమైన వ్యూహాలను అమలు చేసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తరపున నేషనల్ సెంటర్ ఫర్ కోస్టల్ రీసెర్చ్ (ఎన్‌సిసిఆర్) అవసరమైన సాంకేతిక మద్దతు అందజేస్తుందని ఆయన చెప్పారు. దేశ వ్యాప్తంగా సముద్రమట్టాల పెరుగుదల గురించి తమ మంత్రిత్వ శాఖ

అధికారికంగా ఎటువంటి అధ్యయనం చేయించలేదని, అయితే, వివిధ ఇతర వనరుల ద్వారా సమాచారాన్ని సేకరిస్తున్నామని ఆయన తెలిపారు.

రాష్ట్రంలో ఎక్కడెక్కడ...?

సముద్రమట్టం పెరుగుదల నుండి తప్పనిసరిగా రక్షణ చర్యలు తీసుకోవాల్సిన కొన్ని ప్రాంతాలను ఇప్పటికే గుర్తించినట్లు ఆ జవాబులో పేర్కొనడం విశేషం. ఈ జాబితాలో షార్‌కు కేంద్రం తొలి ప్రాధాన్యత ఇచ్చింది. నీటిమట్టం పెరుగుదల, తీరప్రాంత కోత నుండి షార్‌కు చెందిన వ్యూహాత్మక మౌలికసదుపాయాలను కాపాడుకోవాలని పేర్కొంది. సముద్ర తీరాన్నే ఉన్న ఒఎన్‌జిసి కూడా ముంపు, కోత ప్రమాదాన్ని ఎదుర్కుంటోందని పేర్కొంది. తీరాన్ని ఆనుకునే ఒఎన్‌జిసి ఏర్పాటు చేసిన సదుపాయాలను పరిరక్షించుకోవాలని సూచించింది. ఉప్పాడ-కాకినాడ తీరం వద్ద ముంపునకు గురవుతున్న మత్స్యకార గ్రామాల రక్షణ కోసం సమగ్ర తీర రక్షణ వ్యూహాన్ని అమలు చేయాల్సి ఉందని, కోత నుండి కోరింగ మడ అడవులను పరిరక్షించుకోవాల్సిఉందని తెలిపింది. విశాఖపట్నం పోర్టు నుండి భీమునిపట్నం వరకు తీర ప్రాంత రక్షణకు కూడా సమగ్ర వ్యూహాన్ని అమలు చేయాల్సి ఉందని పేర్కొంది. విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ దీనికి సంబంధించిన డిపిఆర్‌ను ఇప్పటికే సమర్పించిందని తెలిపింది. శ్రీకాకుళం జిల్లాలోని వంశధార, నాగావళి నదులు సముద్రంలో కలిసే ప్రాంతాల్లో కూడా సముద్రపు నీటి మట్టంలో పెరుగుదల కనిపిస్తోందని, అక్కడి స్థానిక మత్స్యకారుల రక్షణకు చర్యలు తీసుకోవాల్సిఉందని పేర్కొంది. అదేసమయంలో 'ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తన ప్రాధాన్యతలు, వనరుల మేరకు' అవసరమైన రక్షణ చర్యలు తీసుకోవాలి' అని కేంద్రం తెలిపింది.

ప్రభుత్వాలు మారినా విధానాలు మారలేదు

- భోగి మంటల్లో విద్యుత్ బిల్లులు తగలబెట్టండి
- ఫిబ్రవరి 7, 10న విజయవాడ, కర్నూలులో ధర్నాలు
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

ప్రజాశక్తి - నరసాపురం

రాష్ట్రంలో ప్రభుత్వం మారి ఆరు నెలలు గడిచినా విధానాలు మాత్రం మారలేదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు విమర్శించారు. పశ్చిమగోదావరి జిల్లా నరసాపురంలోని అల్లూరి సాంస్కృతిక కేంద్రంలో రెండు రోజులుగా జరుగుతున్న సిపిఎం రాష్ట్ర కమిటీ సమావేశాలు శుక్రవారం ముగిశాయి. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజా పునాది ఎలా పెంచుకోవాలి, ఎలా విస్తరించాలి, ఏయే అంశాలపై ఉద్యమించాలి అనే అంశాలపై ఈ సమావేశాల్లో చర్చించామన్నారు. ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి మూడు రోజులపాటు నెల్లూరులో జరగనున్న రాష్ట్ర మహాసభలో విస్తృత కార్యాచరణపై చర్చిస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రయోజనాలను వైసిపి, టిడిపి, జనసేన పక్కనపెట్టి, వారి సొంత ప్రయోజనాలు, రాజకీయ ప్రయోజ నాలు చూసుకుంటున్నాయని విమర్శించారు. రాష్ట్రంలో అవినీతి విచ్చలవిడిగా పెరిగిపోయిం దన్నారు. ప్రభుత్వం మారినా ప్రజలు ఆశించిన మార్పు జరగలేదన్నారు. 'ప్రజానుకూల ప్రభుత్వం, అసమానతలు లేని అభివృద్ధి రావాలి' అనే నినాదంతో రాష్ట్ర మహాసభలో ప్రధాన అజెండాగా చర్చిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేని విధంగా మూడు నెలల్లో రూ.16 వేల కోట్ల అదనపు భారాన్ని మోపిందని, విద్యుత్ ఛార్జీలు పెంచుతున్నామని చెప్పకుండా దొడ్డిదారిన ట్రూ అప్ ఛార్జీల భారం వేసిందని విమర్శించారు. జనవరి నుంచి మళ్లీ 45 నుంచి 50 పైసలు మేర ఛార్జీలు పెంచబోతున్నారని తెలిపారు. విద్యుత్ బిల్లులను భోగి మంటల్లో తగలబెట్టాలని పిలుపునిచ్చారు. విద్యుత్ రెగ్యులేటర్ కమిటీ నిర్ణయాలపై, ప్రజలపై భారాలు వేయడాన్ని నిరసిస్తూ ఫిబ్రవరి 7, 10 తేదీల్లో విజయవాడ, కర్నూలులో పెద్దఎత్తున ధర్నాలు చేపడతామని చెప్పారు. విద్యుత్ ఛార్జీలు ఎందుకు పెంచారంటే గత ప్రభుత్వం పెంచిందని మిగతా 2లో

సంక్రాంతికి విస్తరణ

మంత్రివర్గ కూర్పుపై చర్చలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో



నాగబాబు



పల్లా శ్రీనివాసరావు

మంత్రివర్గాన్ని విస్తరించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. సంక్రాంతి సందర్భంగా మంత్రివర్గ విస్తరణ ఉండే అవకాశం ఉందని సమాచారం. ఇప్పటికే నాగబాబును మంత్రివర్గంలోకి తీసుకుం టున్నట్లు తెలుగుదేశం కార్యాలయం ప్రకటించిన సంగతి తెలిసిందే. ఆయన్ను ఎంఎల్‌సిగా చట్టసభల్లోకి పంపే అవకాశం ఉందని భావిస్తున్నారు. నాగబాబుతోపాటు టిడిపి నుండి మరో బిసి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని మంత్రివర్గంలోకి తీసుకోవాలనే ఆలోచన చేస్తున్నారు. గాజువాక ఎమ్మెల్యే, ప్రస్తుత టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావును క్యాబినెట్లోకి తీసుకుంటారనే ప్రచారం జరుగుతోంది. తెలుగుదేశానికి గట్టి పట్టున్న ఉత్తరాంధ్ర జిల్లాల నుండి ముగ్గురు మంత్రులు ఉన్నారు. విశాఖ సిటీ నుండి ఒక్కరిని కూడా తీసుకోలేదు. రాష్ట్రం మొత్తం మీద విశాఖ నగరానికి చెందిన టిడిపి అభ్యర్థులకు అత్యధిక మెజార్టీ వచ్చింది. వారిలో పల్లా శ్రీనివాసరావుకు 95 వేలకు పైబడి భారీ మెజార్టీ వచ్చింది. రాష్ట్రంలో అత్యధిక మెజార్టీ ఆయనదే కావడం విశేషం. ఈ నేపథ్యంలో బిసి సామాజికవర్గం కోణంలో ఆయనను క్యాబినెట్లోకి తీసుకుంటారనే వార్తలు వినవస్తున్నాయి. దీంతోపాటు రాయలసీమ జిల్లాల నుండి మరో కీలకమైన మహిళా నేతను కూడా క్యాబినెట్లోకి తీసుకుంటారనే చర్చ జరుగుతోంది. మంత్రివర్గ విస్తరణ అనే ప్రచారం మొదలవడంతో ఏ ప్రాంతం నుండి ఎవరిని తీసుకుంటారనే చర్చలు జరుగుతున్నాయి.

చితికిపోతున్న సంఘటిత రంగం

- 2014..24 దశాబ్దంలో పెరిగిన ప్రయివేటీకరణ
- పెరుగుతున్న కాంట్రాక్టీకరణ, తరుగుతున్న జీతాలు

న్యూఢిల్లీ : నరేంద్ర మోడీ పాలనలో సంఘటిత రంగంలో కూడా పరిస్థితులు దారుణంగా ఉన్నాయి. 2014-2024 మధ్యకాలంలో...అంటే తొలి పది సంవత్సరాల మోడీ హయాంలో సంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులవి కాంట్రాక్ట్ బతుకులయ్యాయి. ప్రయివేటీకరణ ప్రక్రియ వేగం పుంజుకుంది. వేతనాలు పెరగడం మాట అటుంచి తగ్గిపోయాయి. యుపిఎ ప్రభుత్వ చివరి సంవత్సరం (2014)లో భారతీయుల్లో అత్యంత సంపన్నులైన ఒక శాతం మంది చేతిలో 21.4 ఆదాయం ఉంటే 2022లో అది 22.6 శాతానికి పెరిగింది. నరేంద్ర మోడీ నేతృత్వంలోని పది సంవత్సరాల ఎన్డీఏ పాలనలో వారి సంపద వాటా 30.4 శాతం నుంచి 40.1 శాతానికి పెరిగింది.

2014లో దేశ జనాభాలో అత్యంత సంపన్నులైన పది శాతం మంది చేతిలో 56.1 శాతం సంపద ఉంటే 2022లో అది 57.7 శాతానికి పెరిగింది. అదే కాలంలో వారి సంపద వాటా 62.6 శాతం నుంచి 65 శాతానికి పెరిగింది. మోడీ హయాంలో మిగిలిన జనాభాలో ఆదాయం, సంపద...ఈ రెండింటి వాటా పడిపోయింది. ఒక్క మాటలో చెప్పాలంటే దేశంలోని బిలియనీర్లు, మల్టీ బిలియనీర్ల చేతిలోనే దేశ సంపద, ఆదాయం పోగుపడింది. ఇప్పుడు 2014 నుంచి సంఘటిత రంగంలోని కార్మికులు...ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగుల ఆర్థిక స్థితిగతులను పరిశీలిస్తే...

సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు

సుస్థిర అభివృద్ధి లక్ష్యాలకు సంబంధించిన ఒప్పందాలపై భారత ప్రభుత్వం 2015 నుండీ సంతకాలు చేస్తూనే ఉంది. దేశంలోనూ, ఇతర దేశాల మధ్య ఆదాయ-సంపద అసమానతలను తగ్గించడం, ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం ఈ ఒప్పందాలను ఉద్దేశించారు. 2030 నాటికి పేదరికాన్ని తగ్గించడం, ఆకలిని పారద్రోలడం తాజా ఒప్పందాల లక్ష్యం. అయితే వీటిని సాధించాలంటే వేతనాలు, పని పరిస్థితులు, సామాజిక భద్రతకు సంబంధించి కార్మికుల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచాల్సిన అవసరం ఉంది.

నయా ఉదారవాద విధానాల ఫలితం

సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు

కల్పిస్తామని, ప్రతి బ్యాంక్ ఖాతాకు రూ.15 లక్షలు బదిలీ చేస్తామని 2014 ఎన్నికలకు ముందు బిజెపి హామీ ఇచ్చింది. మోడీ పాలనలో తొలి పది సంవత్సరాల కాలంలో ప్రజల ఆదాయాలు చాలా వరకూ ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అనే విధంగా స్థిరంగా ఉన్నాయి. తొలి నాలుగు సంవత్సరాలలో స్వయం ఉపాధి పొందిన వారి నెలసరి ఆదాయం రూ.12,318 నుండి రూ.12,089కి తగ్గింది. దినసరి వేతన కార్మికుల నెలసరి ఆదాయం మాత్రం రూ.6,959 నుండి రూ.7,856కు స్వల్పంగా పెరిగింది. రెగ్యులర్ ఉద్యోగి నెలసరి వేతనం 2017-18లో రూ.19,450 ఉంటే 2021-22లో రూ.19,456 ఉంది. అంటే మూడు సంవత్సరాలలో పెరిగిన సగటు జీతం కేవలం ఆరు రూపాయలు మాత్రమే. పాతిక సంవత్సరాల లోపు వయసున్న విద్యావంతుల్లో నిరుద్యోగ రేట్లు ఆందోళనకరమైన స్థాయిలో ఉన్నాయని స్టేట్ ఆఫ్ వర్కింగ్ ఇండియా నివేదిక (ఎస్‌డబ్ల్యూఆర్) తెలిపింది. 2021-22లో నిరుద్యోగ రేటు పట్టభద్రుల్లో 42.3 శాతం, హయ్యర్ సెకండరీ చదివిన వారిలో 21.4 శాతం, సెకండరీ విద్యను అభ్యసించిన వారిలో 18.1 శాతం, ప్రాథమిక, మాధ్యమిక స్థాయి వరకూ చదివిన వారిలో 15 శాతం, అక్షరాస్యులే అయినా ప్రాథమిక విద్యను కూడా పూర్తి చేయని వారిలో 10.6 శాతం, నిరక్షరాస్యుల్లో 13.5 శాతంగా ఉంది. ప్రభుత్వం అనుసరించిన నయా ఉదారవాద విధానాలే ఈ నిరుద్యోగానికి ప్రధాన కారణం.

ప్రభుత్వ రంగ సంస్థల్లో...

మోడీ హయాంలో ఉపాధి రేటు 42.8 శాతం నుండి 37.4 శాతానికి పడిపోయింది. యువతలో నిరుద్యోగ రేటు 2016-17లో 29 శాతం ఉంటే 2022-23లో 45.4 శాతం ఉంది. మోడీ హయాంలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు తగ్గిపోయాయి. యూపీఏ-2 పాలనలో 2013లో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో (సీపీఎస్‌ఈ) 17.3 లక్షలు, 2014లో 16.9 లక్షల మంది పని చేస్తే మోడీ పాలనలో ఆ సంఖ్య 2019లో 15.1 లక్షలు, 2020లో 14.7 లక్షలు, 2021లో 13.7 లక్షలకు పడిపోయింది. 2022లో 14.6 లక్షలకు మిగతా 2లో

అల్లు అర్జున్ బెయిల్ పిటిషన్‌పై విచారణ 30కి వాయిదా

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

సినీ నటుడు అల్లు అర్జున్ బెయిల్ పిటిషన్‌పై విచారణను నాంపల్లి కోర్టు వాయిదా వేసింది. బెయిల్ పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేసేందుకు చిక్కడపల్లి పోలీసులు కోర్టును సమయం కోరారు. దీంతో న్యాయమూర్తి విచారణను డిసెంబరు 30కి వాయిదా వేసింది. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో పోలీసులు ఇటీవల ఆయన్ను అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడంతో జైలు నుంచి విడుదలయ్యారు. మరోవైపు నాంపల్లి న్యాయస్థానం విధించిన 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ ముగియడంతో శుక్రవారం అల్లు అర్జున్ వర్చువల్‌గా న్యాయమూర్తి ఎదుట హాజరయ్యారు. ఇదిలా ఉంటే, సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనలో విచారణనూ నాంపల్లి కోర్టు జనవరి 10వ తేదీకి వాయిదా వేసింది. అల్లు అర్జున్ రిమాండ్‌పైనా విచారణ ఆ రోజే జరగనుంది.

మరియమ్మ హత్య కేసులో 34 మంది అరెస్టు

- 14 రోజులు రిమాండ్, గుంటూరు జైలుకు తరలింపు

ప్రజాశక్తి - తుళ్లూరు, మంగళగిరి (గుంటూరు జిల్లా)

రాజధాని పరిధిలోని వెలగపూడిలో దళిత మహిళ మెండెం మరియమ్మ హత్య కేసులో 34 మంది నిందితులను పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. 2020 డిసెంబర్ 27న రెండు దళిత సామాజిక వర్గాల మధ్య జరిగిన ఘర్షణలో మరియమ్మ మృతి చెందారు. ఈ కేసులో పోలీసులు అప్పటి బాపట్ల వైసిపి ఎంపి నందిగం సురేష్‌ను 78వ నిందితుడిగా చేర్చారు. కాగా కేసుకు సంబంధించి 34 మందిని అరెస్టు చేసి మంగళగిరి కోర్టులో పోలీసులు హాజరుపరిచారు. న్యాయమూర్తి 14 రోజులు రిమాండ్ విధించడంతో వారిని గుంటూరు సబ్ జైలుకు తరలించినట్లు తుళ్లూరు డిఎస్‌పి తుపాకుల మురళీకృష్ణ తెలిపారు. మంగళగిరి కోర్టు వద్దకు నిందితుల కుటుంబ సభ్యులు, బంధువులు భారీగా వచ్చారు. వారిని మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్ పరామర్శించారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. ఈ హత్య కేసులో దళితులందరిని నిందితులుగా చేర్చారని, వారిలో చాలా మంది అమాయకపు, జరుగుబాటు లేని రోజు వారి కూలీలు, వృద్ధులేనని అన్నారు.కేసును సమగ్రంగా విచారించకుండా అమాయకులను ఇరికించారన్నారు.

గాలివీడు ఎంపిడిఓపై దాడి చేసిన వారిపై చర్యలు

- ఘటనపై నివేదిక ఇవ్వాలని డిప్యూటీ సిఎం ఆదేశం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అన్నమయ్య జిల్లా గాలివీడు ఎంపిడిఓ జవహర్‌బాబుపై దాడి ఘటనను ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోందని డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. విధి నిర్వహణలో ఉన్న ఎంపిడిఓపై దాడి చేయడం అప్రజాస్వామిక చర్య అని, ఇటువంటి దౌర్జన్యాలకు తావు లేదన్నారు. ఈ అప్రజాస్వామిక దాడిపై విచారణ చేయడంతో పాటు ఎంపిడిఓ ఆరోగ్యం గురించి వాకబు చేసి నివేదిక ఇవ్వాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనరును డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ ఆదేశించారు.

నేడు కడపకు పవన్ కల్యాణ్

పవన్ కల్యాణ్ శనివారం కడప వెళ్లి, అక్కడి రిమ్స్‌లో చికిత్స పొందుతున్న ఎంపిడిఓ జవహర్‌బాబును పరామర్శించనున్నారు.

వీడిన డెడ్‌బాడీ డోర్ డెలివరీ మిస్టరీ

- మృతదేహంతో భయపెట్టి ఆస్తి కాజేయాలని కుట్ర
- శ్రీధర్‌వర్మతోపాటు రెండో భార్య, ప్రియురాలు అరెస్టు

ప్రజాశక్తి - భీమవరం టౌన్

మీడియాకు వివరాలు తెలుపుతున్న ఎస్‌పి అద్నాన్ నయీం అస్మి

రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన డెడ్‌బాడీ డోర్ డెలివరీ కేసులో ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. కేసుకు సంబంధించిన వివరాలను శుక్రవారం భీమవరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పశ్చిమగోదావరి జిల్లా ఎస్‌పి అద్నాన్ నయీం అస్మి వెల్లడించారు. ఆయన వివరాల మేరకు.. కృష్ణా జిల్లా బంటుమిల్లి మండలం మల్లంపూడికి చెందిన తిరుమాని శ్రీధర్ తన పేరును చేకూరి శ్రీధర్ వర్మ, సిద్ధార్థ వర్మగా మార్చుకుని పశ్చిమగోదావరి జిల్లా మండల కేంద్రమైన కాళ్లలోని గాంధీనగరంలో నివాసం ఉంటున్నాడు. శ్రీధర్‌వర్మ 2010లో ప్రేమ వివాహం చేసుకున్నాడు. తర్వాత ఉండి మండలం యండగండికి చెందిన రేవతిని ప్రేమపేరుతో రెండో పెళ్లి చేసుకున్నాడు. ఆమెను గాంధీనగరం ఇంట్లో ఉంచాడు. అదే క్రమంలో విజయవాడకు చెందిన వివాహిత సుష్మతో ఫేస్‌బుక్‌లో పరిచయం చేసుకుని సహజీవనం చేస్తున్నాడు. తన బంధువు అని చెప్పి రేవతి వద్ద సుష్మను ఉంచాడు. అయితే రేవతి తల్లిదండ్రుల ఆస్తిపై శ్రీధర్‌వర్మ కన్ను పడింది. ఆస్తి తన ఇద్దరు కుమార్తెలు తులసి, రేవతిలకు సమానంగా పంచుతామని తల్లిదండ్రులు ముదునూరి రంగరాజు, హైమావతి స్పష్టం చేశారు. అప్పటికే తులసికి నిడదవోలుకు చెందిన సుబ్బరాజుతో వివాహమై ఒక కుమార్తె ఉన్నారు. అయితే భర్త ఇల్లు వదిలి వెళ్లిపోవడంతో ఆమె తల్లిదండ్రుల వద్దకు వచ్చేశారు. కుటుంబ విభేదాలతో పాలకోడేరు మండలం గరగపర్రులో అద్దె ఇంట్లో తులసి ఉంటున్నారు. రంగరాజు పేరున ఎకరం 43 సెంట్లు పొలం, తల్లి హైమావతి పేరున ఇల్లు ఉంది. ఆ ఆస్తిని ఎలాగైనా కాజేయాలని రేవతితో కలిసి శ్రీధర్‌వర్మ ప్రణాళిక రచించాడు. యండగండిలో జగనన్న కాలనీలో కేటాయించిన స్థలంలో ఇల్లు కట్టుకునేందుకు రాజమండ్రి క్షత్రియ ఫౌండేషన్ నుంచి పంపుతున్నట్లు తులసికి ఓ ఆటోలో పెయింట్ డబ్బాలు, టైల్స్ వేర్వేరుగా సెప్టెంబర్‌లో శ్రీధర్‌వర్మే పంపాడు. అదే విధంగా ఈ నెల 19న సాయంత్రం ఒక చెక్కపెట్టెలో ఎలక్ట్రికల్ సామగ్రి పేరిట డెడ్‌బాడీని తులసి తండ్రి ముదునూరి రంగరాజు ఇంటికి పంపి, తులసికి సమాచారం ఇచ్చాడు. మృతదేహం చూసి కంగారు పడుతున్న తులసికి, పక్కనున్న లెటర్ చదివి శ్రీధర్‌వర్మ వినిపించాడు. మృతదేహాన్ని మాయం చేయడానికి ఆస్తి తన పేరిట రాయాలని, అలాగైతే ఎలాంటి ఇబ్బందీ లేకుండా చూసుకుంటానని శ్రీధర్ వర్మ బెదిరించాడు. అయితే తులసి చాకచాక్యంగా బంధువుల ద్వారా పోలీసులకు సమాచారం అందించడంతో అతను అక్కడి నుంచి పరారయ్యాడు. తన వద్దకు పనికి వచ్చే బర్రె పర్లయ్యకు మద్యం ఇప్పిస్తామని చెప్పి ఈ నెల 17 రాత్రి శ్రీధర్‌వర్మ, సుష్మ కలిసి కారులో ఎక్కించుకుని వెళ్లారు. మద్యం తాగుతూ స్పృహ కోల్పోయిన పర్లయ్య మెడకు వైరు బిగించి హత్య చేశారు. పర్లయ్య మృతదేహాన్ని ఆ పెట్టెలో పెట్టి, రూ.1.30 కోట్లు ఇవ్వాలని అజ్ఞాత వ్యక్తి రాసినట్లుగా సుష్మతో లేఖ రాయించి దాన్ని పెట్టెకు అంటించారు. 19న శ్రీధర్‌వర్మ, సుష్మ కలిసి గణపవరం మండలం కేశవరం చేరుకున్నారు. అక్కడ పిప్పరకు చెందిన ఆటో మాట్లాడుకుని చెక్కపెట్టె పార్శిల్ యండగండిలో అందజేయాలని చెప్పారు. శ్రీధర్‌వర్మ వెంటనే రేవతికి విషయం తెలిపి కొద్దిసేపటికి తాను కూడా అక్కడికి చేరుకుని తులసిపై ఒత్తిడి తెచ్చి ఆస్తి రాయించుకునే ప్రయత్నం చేశాడు. పోలీసుల రాకతో అక్కడ నుంచి నిందితుడు పరారయ్యాడు. ఈ నెల 26న శ్రీధర్ వర్మ, సుష్మను కానూరు డంపింగ్ యార్డు వద్ద పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తర్వాత రేవతిని కూడా యండగండిలో ఆమె ఇంటి వద్ద అదుపులోకి తీసుకున్నారు. నిందితులను భీమవరం కోర్టుకు తరలించగా వారికి రిమాండ్ విధించింది.

ఇ- బస్సులపై ఆర్‌టిసి సంఘాలతో చర్చలు

- ఎస్‌డబ్ల్యుఎఫ్ డిమాండ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో విద్యుత్ బస్సుల ఏర్పాటుపై ఆర్‌టిసి ఉద్యోగ, కార్మిక సంఘాలతో సమావేశం ఏర్పాటుచేసి చర్చించాలని ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎస్‌కె జిలాని బాషా, అధ్యక్షులు సిహెచ్ సుందరరావు, జనరల్ సెక్రటరీ ఎం అయ్యపరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ఎపిపిటిడి కమిషనరుకు ఎస్‌డబ్ల్యుఎఫ్ నేతలు శుక్రవారం విజ్ఞప్తి చేశారు. విద్యుత్ బస్సుల విధానంలో కేంద్రం సవరణలు చేయాలని, కేంద్ర ప్రభుత్వమే విద్యుత్ బస్సులు కొని ఆర్‌టిసిలకు ఇవ్వాలని, విద్యుత్ బస్సుల ఏర్పాటుకు అవసరమైన నిధులు సమీకరణకు బడ్జెట్ కేటాయింపులకు నిధుల కోసం ఆర్‌టిసి సంస్థల ద్వారా ప్రతిపాదనలు ఇవ్వాలని అన్నారు. పిఎం ఇ-బస్ పథకంలో భాగంగా ఆర్‌టిసి సంస్థ ద్వారా నిర్వహించే బస్సుల్లో ఒక శాతం బస్సుల వరకు విద్యుత్ బస్సులుగా ఉన్నాయని, వీటిలో డ్రైవర్, కండక్టర్, మెకానికల్ సిబ్బంది, ఆర్‌టిసి ఉద్యోగులు లేరని రాష్ట్ర ప్రభుత్వమే ప్రకటించిందని గుర్తు చేశారు. పర్యావరణానికి, కాలుష్య నివారణకు విద్యుత్ బస్సులు ఉపయోగపడితే వాటిని అందరూ ఆహ్వానిస్తారని, ఆ బస్సుల ద్వారా ప్రయాణికులపై అదనపు భారం పడుతుందని అన్నారు. పాలసీలో ఆర్‌టిసి బస్సులు నిర్వహించుకునే వెసులుబాటు కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని, ఆ పథకంలో మార్పులు తేవాలని కోరారు.

నిరుపేద కుటుంబానికి షాక్

- రూ.10,554 విద్యుత్ బిల్లు

ప్రజాశక్తి - నూజివీడు టౌన్ (ఏలూరు జిల్లా)

సెప్టెంబర్ నెలలో వచ్చిన రూ.9,375 విద్యుత్ బిల్లు, అక్టోబర్ నెలలో వచ్చిన రూ.10,554 విద్యుత్ బిల్లు

ఏలూరు జిల్లా నూజివీడు మండలం సుంకొల్లు గ్రామానికి చెందిన నిరుపేద దళిత కుటుంబానికి రూ.10,554 విద్యుత్ బిల్లు వచ్చింది. కూలి పని చేసుకుని జీవిస్తున్న గుడివాడ వెంకటేశ్వరరావుకు చెందిన రెండు గదుల రేకుల షెడ్డుకు సెప్టెంబర్‌లో రూ.9,375, అలాగే అక్టోబర్ నెలకు సంబంధించి రూ.10,554 విద్యుత్ బిల్లు వచ్చింది. వీరి ఇంట్లో కేవలం రెండు ట్యూబ్ లైట్లు, ఒక ఫ్యాను మాత్రమే ఉన్నాయి. అయితే విద్యుత్ బిల్లు మాత్రం రూ.వేలల్లో వచ్చింది. దీంతో ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సత్యనారాయణకు బాధితుడు ఫిర్యాదు చేశారు. రెండు లైట్లు, ఫ్యాను మాత్రమే వాడతామని, రూ.వేలల్లో బిల్లులు వస్తున్నాయని వాపోయారు. అధికారులు పరిశీలించి సమస్యను పరిష్కరించి తనకు న్యాయం చేయాలని బాధితుడు వేడుకుంటున్నారు.

30న రెవెన్యూ ప్రాంతీయ సదస్సులు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో : రెవెన్యూ శాఖలో పేరుకుపోయిన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఈనెల 30న మంగళగిరి సిసిఎల్‌ఎ కార్యాలయంలో జోన్-2, 3 రీజినల్ సదస్సులు నిర్వహించనుంది. ఈ మేరకు సిసిఎల్‌ఎ అడిషనల్ సెక్రటరీ ఎన్ ప్రభాకర్‌రెడ్డి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. అదేరోజు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కాకినాడ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాలకు, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లాలకు సంబంధించిన సమీక్షలు నిర్వహించనున్నారు. భూముల రీ-సర్వే, 22ఎ నిషేధిత భూముల నుంచి తొలగింపు, వాటర్ ట్యాక్స్, ఆక్రమణల తొలగింపు, ఇంటి పట్టాలు, రీ సర్వే యాక్షన్ ప్లాన్, గ్రామసభ గ్రీవెన్స్ రీడ్రెస్సల్, సర్వేరాళ్లపై పేర్ల తొలగింపు అంశాలపై సదస్సుల్లో చర్చించనున్నారు.

ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు

- పారిశ్రామిక అవసరాల మేరకు నైపుణ్య శిక్షణ
- మంత్రి లోకేష్ కార్యాలయం ప్రకటన

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

యువతకు రానున్న ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పనే దిశగా ఉపాధి కల్పన సబ్ కమిటీ ఛైర్మన్‌గా విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నట్లు ఆయన కార్యాలయం పేర్కొంది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. విద్యతోపాటు యువతలో నైపుణ్యాభివృద్ధిని పెంపొందించడం ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు చేపట్టినట్లు తెలిపింది. దేశంలోనే తొలిసారిగా స్కిల్ సెన్సస్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, గ్రామీణ ప్రాంతాల్లో యువతకు స్వయం ఉపాధి ఆధారిత నైపుణ్య కార్యక్రమాలను అభివృద్ధి చేసి తద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పనకు ఇటీవల సెంచూరియన్ యూనివర్సిటీతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు వెల్లడించింది. తద్వారా దుస్తుల తయారీ, ఆటో విడిభాగాలు, డ్రాగన్ ఫ్రూట్‌సాగు, స్మార్ట్ వ్యవసాయం, డ్రోన్ టెక్నాలజీ వంటి రంగాల్లో ఎంటర్‌ప్రైజ్ క్లస్టర్‌లను ఏర్పాటు చేసి ఆయా రంగాల్లో వృత్తి నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొంది. అంతర్జాతీయంగా డిమాండ్ ఉన్న కోర్సుల్లో యువతకు సీడాప్ ద్వారా నైపుణ్య శిక్షణ ఇప్పించి, విదేశాల్లో సైతం ఉద్యోగాలు కల్పించేలా ఇటీవల 2కామ్స్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకుందని తెలిపింది.

కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ సహకారంతో సీడాప్ ద్వారా అమలు చేస్తున్న దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన (డిడియుజికెవై) లక్ష్యానికి అనుగుణంగా ఎంప్లాయిమెంట్ ఓరియంటెడ్ స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్, వీసా సపోర్టు కార్యక్రమాలను అమలు చేస్తుందని పేర్కొంది. స్కిల్ సెన్సస్ కార్యక్రమంలో భాగంగా.. తొలి విడతగా మంగళగిరి నియోజకవర్గం, తుళ్లూరు మండలాల్లోని 1.12 లక్షల గృహాలు, 2.27 లక్షల మంది నివాసితులకు సంబంధించిన నైపుణ్య గణన పూర్తయిందని వెల్లడించింది. త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా స్కిల్ సెన్సస్ ప్రారంభించి ఆరు నెలల్లో పూర్తిచేసేలా ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొంది. రాష్ట్రంలోని పాలిటెక్నిక్, ఐటిఐ విద్యార్థులకు 100 శాతం అపార్ ఐడిలు ఇవ్వాలని, రాష్ట్ర వ్యాప్తంగా స్కిల్ సెన్సస్ కార్యక్రమాన్ని ఆరు నెలల్లో సమర్ధవంతంగా చేపట్టాలని మంత్రి లోకేష్ స్కిల్‌డెవలప్‌మెంట్ శాఖను ఆదేశించారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రయోగశాలలను ఆధునీకరించడం, అప్‌గ్రేడ్ చేయడం, ఐటిఐలలో పరిశ్రమల ప్రయోగశాలలను ఏర్పాటు చేయాలని చెప్పారు. డిప్లమో విద్యార్థులకు 5వ సెమిస్టర్ పాఠ్యపుస్తకాలు, ల్యాబ్ మాన్యువల్‌లను సకాలంలో ముద్రించి అందించాలని సూచించారు.

విద్యుత్ ఛార్జీల పెంపుపై వైసిపి పోరుబాట

- రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ కేంద్రాల వద్ద ధర్నాలు
- పలు ప్రాంతాల్లో బైక్ ర్యాలీలు, నిరసన ప్రదర్శనలు

ప్రజాశక్తి-యంత్రాంగం

అనంతపురం జిల్లా కేంద్రంలో చేపట్టిన ర్యాలీలో పాల్గొన్న వైసిపి నేతలు

విద్యుత్ భారాల పెంపుపై వైసిపి పోరుబాట పట్టింది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో విద్యుత్ కార్యాలయాల వద్ద ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు శుక్రవారం నిరసన ర్యాలీలు చేపట్టారు. సబ్‌స్టేషన్ల వద్ద ధర్నాలు నిర్వహించారు. విద్యుత్ కార్యాలయాల్లో వినతిపత్రాలు అందజేశారు. రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీలు ప్రజలకు పెను భారంగా మారాయని, వాటిని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

విశాఖలోని జగదాంబ జంక్షన్ నుంచి గ్రీన్ పార్క్ హోటల్ జంక్షన్‌లోని ఇపిడిసిఎల్ ఎస్‌ఇ కార్యాలయం వరకూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అక్కడ లాంతర్లు పట్టుకుని నిరసన తెలిపారు. తగరపువలస వై.జంక్షన్ నుంచి చిట్టివలస విద్యుత్ సబ్‌స్టేషన్ వరకు, విశాఖ నగరంలోని గురుద్వారా నుంచి సీతమ్మధారలోని ఎపిఇపిడిసిఎల్ ప్రధాన కార్యాలయం వరకూ నిరసన ర్యాలీలు చేపట్టారు. అనకాపల్లిలో బైక్ ర్యాలీ నిర్వహించి విద్యుత్ శాఖ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. అల్లూరి జిల్లా రంపచోడవరంలోని పందిరి మామిడి జంక్షన్ నుంచి విద్యుత్ శాఖ ఇఇ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి, ధర్నా చేశారు. ఎమ్మెల్సీ అనంతబాబు, మాజీ ఎమ్మెల్యే నాగులాపల్లి ధనలక్ష్మి పాల్గొన్నారు. శ్రీకాకుళం జిల్లాలోని శ్రీకాకుళం, నరసన్నపేట, ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి, ఆమదాలవలస, పాతపట్నం, ఎచ్చెర్ల నియోజకవర్గాల్లో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ర్యాలీలు నిర్వహించి ధర్నాలు చేపట్టారు. నరసన్నపేటలో మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్, పలాసలో మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు పాల్గొన్నారు. గుంటూరులో మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. పల్నాడు జిల్లా మాచర్లలో మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, గురజాలలో మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి, వినుకొండలో మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు నిరసన ర్యాలీల్లో పాల్గొన్నారు. ఏలూరు జిల్లా ఉంగుటూరు మండలం నారాయణపురంలో మాజీ ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు పాల్గొని నిరసన తెలిపారు. నూజివీడులో మాజీ ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి, ధర్నా చేశారు. పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడు సబ్‌స్టేషన్‌ను వైసిపి నేతలు ముట్టడించారు. ఆచంటలో మాజీ ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు, తాడేపల్లిగూడెంలో మాజీ డిప్యూటీ సిఎం కొట్టు సత్యనారాయణ ఆధ్వర్యంలో నిరసనలు తెలిపారు. నరసాపురంలో చేపట్టిన నిరసన ప్రదర్శనలో మాజీ ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు పాల్గొన్నారు. నెల్లూరులో ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు. ప్రభుత్వ విధానాలను ఎండగడుతూ లాంతర్లు చేత పట్టుకొని.. ఉరి తాళ్లు మెడకు తగిలించుకొని వినూత్న రీతిలో నిరసన తెలిపారు. అనంతరం మాజీ ఎంపి ఆదాల ప్రభాకర్ రెడ్డితో కలిసి విద్యుత్ అధికారికి వినతి పత్రం అందజేశారు. తిరుపతిలో ఉమ్మడి జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకర్‌రెడ్డి, ఎంపి డాక్టర్ మద్దిల గురుమూర్తి, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం పాల్గొన్నారు. పుత్తూరు టౌన్‌లో ఆర్‌కె రోజా ఆధ్వర్యంలో బైక్‌ర్యాలీ, గూడూరు టౌన్‌లో... ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేపట్టారు. తూర్పుగోదావరి జిల్లా గోపాలపురంలో జరిగిన ధర్నాలో మాజీ మంత్రి తానేటి వనిత, రాజమహేంద్రవరం రూరల్‌లో మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ పాల్గొన్నారు. కాకినాడలో వైసిపి జిల్లా అధ్యక్షుడు కురసాల కన్నబాబు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కోటనందూరులో మాజీ మంత్రి దాడిశెట్టి రాజా ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. కర్నూలు జిల్లా మంత్రాలయంలో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, ఆలూరులో ఎమ్మెల్యే విరూపాక్షి, ఆదోనిలో ఎమ్మెల్సీ మధుసూదన్, మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి, ఎమ్మిగనూరులో మాజీ ఎంపి బుట్టా రేణుక, నంద్యాలలో మాజీ ఎమ్మెల్యే శిల్పారవిచంద్ర కిషోర్‌రెడ్డి, ఆత్మకూరులో మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి, ఆళ్లగడ్డలో మాజీ ఎమ్మెలే బిజేంద్రారెడ్డి, పాణ్యంలో మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా నందిగామ విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ధర్నాలో ఎమ్మెల్యే మొండితోక అరుణ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్‌రావు పాల్గొన్నారు. విజయనగరం, వైఎస్‌ఆర్ కడప, ప్రకాశం, బాపట్ల, ఉమ్మడి అనంతపురం జిల్లాల్లోని నియోజకవర్గ కేంద్రాల్లో పోరుబాట పేరిట నిరసన కార్యక్రమాలు నిర్వహించారు.


సమావేశంలో చేనేత కార్మిక సంఘం నాయకులు

బడ్జెట్‌లో చేనేతకు రూ.2 వేల కోట్లు కేటాయించాలి

- ఎపి చేనేత కార్మిక సంఘం డిమాండ్

ప్రజాశక్తి సత్తెనపల్లి (పల్నాడు జిల్లా)

చేనేత కార్మికులకు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని ఎపి చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పి.బాలకృష్ణ డిమాండ్ చేశారు. పల్నాడు జిల్లా సత్తెనపల్లిలోని ఫణిదం చేనేత సొసైటీ భవనంలో సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం శుక్రవారం జరిగింది. సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.శివదుర్గారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో బాలకృష్ణ మాట్లాడుతూ.. బడ్జెట్లో చేనేతకు నిధులు లేకుండా చేయడం, నేతన్న నేస్తం పథకం రద్దు అన్యాయమన్నారు. చేనేతలకు తక్షణమే రూ.2 వేల కోట్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సహకార సంఘాలకు చెల్లించాల్సిన యారన్ సబ్సిడీ, పావలా వడ్డీ, రిబేటు బకాయిలను వెంటనే చెల్లించాలని, 30 శాతం రిబేటును ఏడాదంతా కొనసాగించాలని కోరారు. మగ్గం నేస్తున్న ప్రతి చేనేత కార్మికునికీ నేతన్న నేస్తం పథకాన్ని వర్తింపజేయాలన్నారు. బోగస్ చేనేత సహకార సంఘాలను రద్దు చేయాలని, పనిచేస్తున్న సహకార సంఘాలను ప్రోత్సహించాలని, చేనేత కార్మికులకు మూడు సెంట్ల స్థలంలో మగ్గం షెడ్డుతో కూడిన ఇల్లు నిర్మించాలని, సొంత స్థలం ఉన్న కార్మికునికి ఇంటి నిర్మాణానికి రూ.6 లక్షలు మంజూరు చేయాలని కోరారు. ప్రయివేటు రంగంలోని చేనేత కార్మికులకు త్రిఫ్ట్ ఫండు స్కీమ్‌ను అమలు చేయాలని, పట్టు, జరీ నూలు ధరలను 2021 నాటికి తగ్గించాలని, 40 శాతం రాయితీ ఇవ్వాలని కోరారు. చేనేత మహిళలకు ప్రసూతి సమయంలో ఆర్థిక సహాయం చేయాలన్నారు. చేనేతకు కేటాయించిన 11 రకాల రిజర్వేషన్లు కచ్చితంగా అమలు చేయాలని, చేనేత కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, ధర్మవరంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ కార్యాలయం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ అంశాలపై తీర్మానాన్ని సమావేశం ఆమోదించింది. ఈ సమస్యల పరిష్కారం కోసం వచ్చే నెల 24న అన్ని ఎడి కార్యాలయాల వద్ద ధర్నాలకు సంఘం పిలుపునిచ్చింది. సమావేశంలో నాయకులు డి.రామారావు, వి.గంగాధరరావు, ఎ.వీరబ్రహ్మం, వి.శివనారాయణ, కె.వెంకటేశ్వరరావు, జి.రాజు, జి.హేమసుందరరావు(బాబు), ఎం.సత్యనారాయణ, డి.సత్యనారాయణ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న బివి రాఘవులు, పక్కన వి.శ్రీనివాసరావు తదితరులు

బిజెపికి టిడిపి కూటమి జీహుజూర్

- సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు

ప్రజాశక్తి - నరసాపురం

ప్రధాని మోడీకి, బిజెపి పెద్దలకు టిడిపి కూటమి సర్కార్ జీహుజూర్ అంటోందని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు విమర్శించారు. స్థానిక అల్లూరి సత్యనారాయణరాజు సాంస్కృతిక కేంద్రంలో జరిగిన సిపిఎం రాష్ట్ర కమిటీ సమావేశాల అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ... టిడిపి కూటమిలో భాగస్వామిగా ఉన్న జనసేన అధినేత, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ ఏకంగా సనాతన ధర్మ పరిరక్షణ అంటూ బిజెపి మతతత్వ విధానాన్ని భుజానికెత్తుకున్నారని విమర్శించారు. ఇలాంటి ప్రమాదకర ధోరణులు, ఆలోచనలతో సమాజాన్ని పవన్ కల్యాణ్ ఎటువైపుకు తీసుకెళ్దామని అనుకుంటున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ విధానాలను తప్పుపట్టిన చంద్రబాబు అవే విధానాలు ఎందుకు కొనసాగిస్తున్నారని ప్రశ్నించారు. టిడిపి కూటమి సర్కార్ ప్రజావ్యతిరేక విధానాలపై దశలవారీ ఆందోళనలు చేపట్టనున్నట్లు తెలిపారు. పెంచిన విద్యుత్ ఛార్జీలపై దశలవారీ పోరు, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రయివేట్‌పరం చేయకుండా అడ్డుకోవడం, అదానితో కుదుర్చుకున్న ఒప్పందాల రద్దుకు దశల వారీగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పొలిట్‌బ్యూరో సభ్యులు ఎం.ఎ.బేబీ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం.ఎ.గఫూర్, మంతెన సీతారాం, వై.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సదరం సర్టిఫికెట్ల తాత్కాలిక నిలిపివేత

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

జనవరి ఒకటి నుంచి సదరం సర్టిఫికెట్లు జారీ, క్యాంపులు నిర్వహించడాన్ని ప్రభుత్వం నిలిపేసింది. ఈ మేరకు డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్ డైరెక్టర్ ఎ సిరి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 23న సిఎం అధ్యక్షతన జరిగిన సమావేశంలో సదరం అంశానికి సంబంధించి కొన్ని సూచనలు చేశారని తెలిపారు. సెర్ప్, జిఎస్‌డబ్ల్యుఎస్, డిఎస్‌హెచ్, డిఎంఇ, డిపిహెచ్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్‌తో పాటు ఇతర లైన్ డిపార్టుమెంట్ల సహాయంతో పింఛన్‌దారులందరి వైకల్యం ధ్రువీకరణ పూర్తి చేయాల్సి ఉన్న దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వం మరలా ఎప్పటి నుంచి సదరం క్యాంపులు నిర్వహించాలని సూచిస్తే అప్పటి నుంచి తిరిగి సర్టిఫికెట్ల మంజూరు ప్రక్రియ ప్రారంభిస్తామని తెలిపారు.

ఓటరుపై దాడి కేసులో కోర్టుకు అన్నాబత్తుని

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

సార్వత్రిక ఎన్నికల్లో గుంటూరు జిల్లా తెనాలిలో ఈ ఏడాది మే 13న పోలింగ్ సందర్భంగా క్యూ లైనులో ఉన్న ఓటరు గొట్టిముక్కల సుధాకర్‌పై చెయ్యి చేసుకున్న ఘటనలో తెనాలి మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ శుక్రవారం గుంటూరు కోర్టుకు హాజరయ్యారు. తెనాలి ఐతానగర్‌లోని 115వ పోలింగ్ బూత్ వద్ద సుధాకర్‌ను శివకుమార్ కొట్టగా తిరిగి శివకుమార్‌ను సుధాకర్ కొట్టారు. ఈ ఘటనపై తెనాలి పోలీసులు కేసు నమోదు చేశారు. దీనిపై గుంటూరు సివిల్ కోర్టులో విచారణ ప్రారంభమైంది. విచారణను జనవరి 16కి వాయిదా వేశారు. ఇద్దరూ ఒకరిపై ఒకరు దాడి చేసుకున్న ఘటనల్లో ఇరువురిపైనా తెనాలి పోలీసు స్టేషన్‌లో కేసులు నమోదు అయిన విషయం తెలిసిందే.

టిడిపి గ్రీవెన్స్ జాబితా విడుదల

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

టిడిపి కార్యాలయంలో ఈ నెల 30 నుంచి గ్రీవెన్స్ నిర్వహించే మంత్రులు, నాయకుల జాబితా విడుదలైంది. ఈ నెల 30న కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, టిటిడి బోర్డు సభ్యులు మల్లెల రాజశేఖర్ గౌడ్, వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావు నిర్వహిస్తారు. జనవరి 2న ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ పాల్గొంటారు. 3న టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్, జాతీయ ప్రధాన కార్యదర్శి కంభంపాటి రామ్మోహన్, మంత్రి కొల్లు రవీంద్ర నిర్వహిస్తారు. 4న పల్లా శ్రీనివాస్, మంత్రి పొంగూరు నారాయణ, ఎన్‌టిఆర్ వైద్య సేవ ఛైర్మన్ సీతారామ సుధాకర్ పాల్గొంటారు. 6న హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, శెట్టిబలిజ కార్పొరేషన్ ఛైర్మన్ కె సత్తిబాబు, 7న జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి, స్వచ్ఛాంధ్రప్రదేశ్ మిషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ నిర్వహిస్తారు. 8న మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, పర్యాటకాభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ నూకసాని బాలాజీ, మాజీ మంత్రి పీతల సుజాత నిర్వహిస్తారు. 9న మంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, మహిళా కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ కావలి గ్రీష్మ, 10న పల్లా శ్రీనివాస్, మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి, ఎపిఎస్‌ఆర్‌టిసి ఛైర్మన్ కొనకళ్ల నారాయణ పాల్గొంటారు. 11న పల్లా శ్రీనివాస్, ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్, రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు నిర్వహిస్తారు.

నాడు విద్యుత్ భారాలు... నేడు ధర్నాలా?

- మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రజలపై నాడు విద్యుత్ భారాలు మోపి, నేడు ఏమీ ఎరుగనట్లు ధర్నాలకు మాజీ సిఎం జగన్ పిలుపునివ్వడం సిగ్గుచేటని సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి విమర్శించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. తన హయాంలో పెంచిన విద్యుత్తు ఛార్జీలపై తన పార్టీ శ్రేణులతోనే ధర్నాలు చేయించడం సరికాదన్నారు. ఎపిఇఆర్‌సి అనుమతించిన దాని కన్నా రూ.19 వేలకోట్లు అదనంగా విద్యుత్ కొనుగోళ్లకు ఖర్చు చేయడం వాస్తవం కాదా? యూనిట్ రూ.5లకే వచ్చే విద్యుత్తును కమీషన్ల కోసం బహిరంగ మార్కెట్లో రూ.8 నుంచి రూ.14కు కొనుగోలు చేసింది జగన్ కాదా? అని ఆయన ప్రశ్నించారు.

జగన్ వల్లే విద్యుత్ భారాలు : మంత్రి గొట్టిపాటి

విద్యుత్ ఛార్జీల భారం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వల్లేనని విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు. 2019 నాటికి మిగులు విద్యుత్‌గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దితే వైసిపి ప్రభుత్వం రూ.35 వేలకోట్ల విద్యుత్ భారాలతోపాటు రూ.1.20 లక్షల కోట్ల నష్టాన్ని శాఖకు తెచ్చిందన్నారు. గుట్టుచప్పుడు కాకుండా డిస్కంల ద్వారా ఎపిఇఆర్‌సికి ప్రతిపాదనలు పంపిందన్నారు.

వైసిపి దొంగ ఏడుపు : మంత్రి సంధ్యారాణి

విద్యుత్ ఛార్జీలపై వైసిపిది దొంగ ఏడుపు అని గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి ఆగ్రహం వ్యక్తం చేశారు. రుడా ఛైర్మన్ ఒడ్డు వెంకటరమణ చౌదరితో కలిసి టిడిపి కార్యాలయంలో శుక్రవారం గ్రీవెన్స్ నిర్వహించారు. ప్రజల అర్జీలు, వినతులను స్వీకరించారు. అనంతరం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. గత ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వం పదిసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిందని విమర్శించారు.

ప్రభుత్వాలు మారినా విధానాలు మారలేదు

మొదటి పేజీ తరువాయి

తమ తప్పు లేదని టిడిపి కూటమి నేతలు చెప్పడం తగదని, గత ప్రభుత్వ విధానాలను సమీక్షించి మార్చాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వంపై లేదా? అని ప్రశ్నించారు. రూ.500 కోట్లతో కొన్న సర్వే రాళ్లు రద్దు చేశారని, పాస్ పుస్తకాలు మార్చారని, విద్యుత్ ఛార్జీల ప్రతిపాదనలు ఎందుకు మార్చకుండా ఆమోదించారని ప్రశ్నించారు. వైసిపి విధానాలు అమలు పరుస్తున్నామని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. స్మార్ట్ మీటర్లను ధ్వంసం చేయాలని గతంలో లోకేష్ చెప్పారని, నేడు మంత్రి అయ్యాక వాటిని బిగించాలని చెప్పడంలో ఆంతర్యం ఏమిటని నిలదీశారు. అదానితో విద్యుత్ ఒప్పందాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం నేతలు వై.వెంకటేశ్వరరావు, మంతెన సీతారాం, బి.బలరాం పాల్గొన్నారు.

సీడప్ ద్వారా మైనార్టీ యువతకు ఉచిత శిక్షణ

- మంత్రి ఫరూక్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రప్రభుత్వం ఆధ్వర్యంలో సొసైటీ ఫర్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ అండ్ ఎంటర్‌ప్రైజ్ డెవలప్‌మెంట్ ఇన్ ఆంధ్రప్రదేశ్ (సీడప్) నిర్వహణలో పారిశ్రామికరంగంలో ఉపాధి లేదా స్వయం ఉపాధికి ఇస్తున్న ఉచిత శిక్షణకు మైనార్టీ యువత దరఖాస్తు చేసుకోవాలని న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ కోరారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.

నిరుద్యోగ యువత కోసం వివిధ నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలను సిడప్ అమలు చేస్తోందని తెలిపారు. నైపుణ్యం కలిగిన యువతను అవసరమైన పరిశ్రమల యజమానులతో అనుసంధానించడం జరుగుతుందని వెల్లడించారు. పరిశ్రమల అవసరాలకు సరిపోని నైపుణ్యాలు ఉన్నవారికి, నాణ్యమైన రెసిడెన్షియల్ శిక్షణలను ఉచితంగా అందిస్తారని వివరించారు. ఉచిత శిక్షణ రవాణా, కెరీర్ కౌన్సిలింగ్, వసతి, ఆహారం, స్టడీ మెటీరియల్, ఉద్యోగ శిక్షణ ఇస్తారని తెలిపారు. ఎన్ఎస్‌డిసి ద్వారా సర్టిఫికేషన్, ఉద్యోగ నియామకాలు, పోస్ట్ జాబ్ ప్లేస్‌మెంట్‌కు మద్దతు కూడా ఉంటుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో అన్ని జిల్లా కేంద్రాల్లో ఉన్న మైనార్టీ సంక్షేమ, ఫైనాన్స్ కార్యాలయాల్లో బయోడేటా ఫారాలను అందించి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

'దండోరా' వేసి మార్చేశారు

- కుసులవాడ కొండ మైనింగ్ తవ్వకాలపై ప్రజల్లో వ్యతిరేకత
- ప్రజాభిప్రాయ సేకరణ ఎక్కడైనా అడ్డుకుంటామని స్పష్టీకరణ

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

విశాఖ జిల్లా ఆనందపురం మండలం కుసులవాడ కొండపై ప్రయివేట్ మైనింగ్ అనుమతులపై వ్యతిరేకత వస్తున్న క్రమంలో పబ్లిక్ హియరింగ్ స్థలాన్ని మార్చేశారు. ఈ నెల 28న శనివారం ఉదయం 11 గంటలకు చిన్నయ్యపాలెంలో పబ్లిక్ హియరింగ్ ఉంటుందని తొలుత గ్రామంలో దండోరా వేశారు. తర్వాత మండలంలోని ఇచ్చాపురం గ్రామానికి మార్చడంతో స్థానిక గ్రామాల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. కుసులవాడ కొండపైగల సర్వే నెంబరు 104లో క్వార్ట్‌జైట్ మైనింగ్ తవ్వకాలకు సంబంధించి విఆర్ ఇన్‌ఫ్రా అండ్ టెక్నాలజీస్ సంస్థ కోసం ఈ ఏడాది ఆగస్టు 28న పబ్లిక్ హియరింగ్‌ను అధికారులు నిర్వహించిన సంగతి తెలిసిందే. దీన్ని ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించారు. తాజాగా రెండోసారి నిర్వహిస్తున్న ఈ ప్రజాభిప్రాయ సేకరణకు దండోరా వేసి తర్వాత మార్చేయడంతో పలువురిలో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజలు వ్యతిరేకిస్తున్న తరుణంలో ఐదు కిలోమీటర్ల దూరంలోని ఇచ్చాపురం గ్రామానికి తీసుకెళ్లి అక్కడ నిర్వహించడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు.

ఈ కొండపై దాదాపు 20 ఎకరాల్లో ఏటా 34,962 ఎం3 క్వార్ట్‌జైట్, 1,11,019 ఎం3 రఫ్ స్టోన్ గ్రావెల్ మైనింగ్‌కు ప్రభుత్వం నుంచి ఇదివరకే ఇన్‌ఫ్రా టెక్నాలజీస్ సంస్థ అనుమతులు పొందింది. అయితే, ఈ తవ్వకాల కోసం బ్లాస్టింగ్ ప్రక్రియ చేపట్టనుండడంతో ప్రజల్లో వ్యతిరేకత కొనసాగుతోంది. తొలుత ఈ నెల 28న పబ్లిక్ హియరింగ్ నిర్వహిస్తున్న సమాచారమే ఆలస్యంగా ప్రజలకు తెలియడం, తర్వాత వీరంతా ఏకమవుతున్న సందర్భంలో హుటాహుటిన ఐదు కిలోమీటర్ల దూరంలోని ఇచ్చాపురానికి మార్చడంతో ప్రజలు మండిపడుతున్నారు. ఇది సరైన పద్ధతి కాదని వాపోతున్నారు. పబ్లిక్ హియరింగ్‌ను ఎక్కడ నిర్వహించినా అడ్డుకుని తీరుతామని ప్రజలు స్పష్టం చేశారు.

గ్రామాల్లో బైకు ర్యాలీ నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు, స్థానికులు

మైనింగ్ అనుమతులు రద్దు చేయాలని సిపిఎం బైకు ర్యాలీ

పర్యావరణానికి హాని కలిగించే కుసులవాడ మైనింగ్ తవ్వకాల అనుమతులను రద్దు చేయాలంటూ శుక్రవారం సిపిఎం ఆధ్వర్యాన చిన్నయ్యపాలెం, రేగానిగూడెం, గొల్లలపాలెం, కుసులువాడ గ్రామాల్లో బైకు ర్యాలీ నిర్వహించారు. పార్టీ జివిఎంసి 78వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు జెండా ఊపి ఈ బైకు ర్యాలీని ప్రారంభించారు. 28న జరిగే ప్రజాభిప్రాయ సేకరణను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ భీమిలి డివిజన్ కార్యదర్శి ఆర్ఎస్ఎన్.మూర్తి, నాయకులు కె.నాగరాణి, శినగం శ్రీనివాసరావు, స్థానికులు భీమరాజు, అప్పలరాజు, రవి, నూకరాజు, పైడిరాజు పాల్గొన్నారు.

మాకే ఎదురు చెబుతావా

- ఎంపిడిఒపై వైసిపి నేత దాడి

ప్రజాశక్తి-గాలివీడు (అన్నమయ్య జిల్లా)

అన్నమయ్య జిల్లా గాలివీడు ఎంపిడిఒ జవహర్‌బాబుపై వైసిపి లీగల్‌సెల్ జిల్లా అధ్యక్షులు సుదర్శన్‌రెడ్డి, అతని అనుచరులు దాడి చేశారు. బాధితుడు తెలిపిన వివరాల మేరకు... గాలివీడు ఎంపిపి పద్మావతమ్మ కుమారుడు సుదర్శన్‌రెడ్డి 20 మంది అనుచరులతో కలసి శుక్రవారం మండలి పరిషత్ కార్యాలయానికి వెళ్లారు. ఎంపిపి ఛాంబర్ తాళం ఇవ్వాలని సుదర్శన్‌రెడ్డి అడిగాడు. ఎంపిపికి మాత్రమే ఛాంబర్ తాళాలు ఇస్తామని జవహర్‌బాబు సమాదానం చెప్పారు. 'మాకే ఎదురు చెబుతావా' అంటూ జవహర్‌బాబుపై సుదర్శన్‌రెడ్డి, అతని అనుచరులు ఒక్కసారిగా దాడికి దిగారు. కుర్చీలో నుంచి కిందపడిపోయినా ఆగకుండా కాళ్లతో తన్నుతూ పిడిగుద్దులు గుద్దారు. తీవ్రంగా గాయపడిన జవహర్‌బాబును రాయచోటి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. సిఐ కొండారెడ్డి గాలివీడు ఎస్ఐ రామకృష్ణ తమ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకొని సుదర్శన్‌రెడ్డిని అదుపులోకి తీసుకుని ఎస్‌పి కార్యాలయానికి తరలించారు. దాడిలో పాల్గొన్న అతని అనుచరుల కోసం పోలీసులు గాలిస్తున్నారు. టిడిపి నాయకులు ఎంపిడిఒ కార్యాలయానికి చేరుకుని దాడిని ఖండిస్తూ నినాదాలు చేశారు.

వైసిపి నేతల నుంచి ప్రాణహాని : ఎంపిడిఒ

తనపై దాడి జరిగిన తీరును ఎంపిడిఒ జవహర్‌బాబు మీడియాకు వివరిస్తూ కన్నీటి పర్యంతమయ్యారు. గది తాళాలు ఇవ్వనందుకు సుదర్శన్‌రెడ్డి, ఆయన అనుచరులు తనను విచక్షణారహితంగా కొట్టారని తెలిపారు. అడ్డొచ్చిన నా మేనల్లుడినీ కొట్టారని, దాడి తర్వాత అరగంట పాటు కార్యాలయంలోనే ఉన్నారని చెప్పారు. రాత్రిలోగా తనను చంపేస్తామని సుదర్శన్‌రెడ్డి హెచ్చరించారని వాపోయారు. అతను చాలా సందర్భాల్లో అనుచరులతో వచ్చి ఎంపిపి గదిలో మద్యం సేవించేవారని, ఉదయం గది తాళాలు ఇవ్వలేదని మూకుమ్మడిగా దాడి చేశారని పేర్కొన్నారు.. వారి నుంచి నాకు ప్రాణహాని ఉందని, ప్రభుత్వం రక్షణ కల్పించాలని కోరారు.



నరసాపురం కోర్టు వద్ద సిపిఎం నాయకులు

సిపిఎం నేతలపై కేసు కొట్టివేత

ప్రజాశక్తి - నరసాపురం

పశ్చిమగోదావరి జిల్లా భీమవరం మండలం తుందుర్రులో గోదావరి మెగా ఆక్వా ఫుడ్‌పార్కు నిర్మాణానికి వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో సిపిఎం నాయకులపై పెట్టిన కేసును నరసాపురం అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు శుక్రవారం కొట్టివేసింది. ఆక్వా మెగా ఫుడ్ పార్క్ వల్ల కాలుష్యం పెరిగి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని, ఆ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని ఆపాలని అప్పట్లో తుందుర్రు, పరిసర గ్రామాల ప్రజలు చాలా కాలంపాటు ఉద్యమించిన సంగతి తెలిసిందే. ఆ సందర్భంగా ఉద్యమకారులపై పోలీసులు పలు కేసులు నమోదు చేశారు. ఈ క్రమంలో అప్పటి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎంపి పి.మధు, సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం, నాయకులు కవురు పెద్దిరాజు, జుత్తిగ గోపాలన్, ముచ్చర్ల త్రిమూర్తులు, దూసి కళ్యాణి, మామిడిశెట్టి రామాంజనేయులు, ఆరేటి వాసు తదితరులపై... ఫ్యాక్టరీని ధ్వంసం చేయడానికి ప్రజలను రెచ్చగొట్టారనే అభియోగంపై 2017లో పోలీసులు కేసు నమోదు చేశారు. విచారణలో అభియోగాలు రుజువు కాకపోవడంతో కేసును కొట్టి వేస్తూ న్యాయమూర్తి తీర్పు ఇచ్చారు.

ప్రభుత్వానికి నివేదిక అందజేస్తాం

- ఎస్‌సి ఉప వర్గీకరణపై ఏకసభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

షెడ్యూల్ కులాల ఉప వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఏకసభ్య కమిషన్ శుక్రవారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో పర్యటించింది. విశ్రాంత ఐఎఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా నేతృత్వంలో ఏలూరు కలెక్టరేట్‌లోని గోదావరి సమావేశ మందిరంలో ఎస్‌సి ఉప కులాల వర్గీకరణకు సంబంధించిన అంశంపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ముందుగా జిల్లా పరిషత్, పంచాయతీ, విద్యాశాఖ, డిఆర్‌డిఎ, ఇండస్ట్రీయల్ డిపార్ట్‌మెంట్, ఎస్‌సి సబ్‌ప్లాన్‌కు సంబంధించిన అధికారులతో సమావేశమై షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణకు సంబంధించిన సమాచారాన్ని సకాలంలో కమిషన్‌కు సమర్పించాలని చైర్మన్ కోరారు. దీనిపై జిల్లా అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని కలెక్టర్‌కు సూచించారు.

వినతులు స్వీకరిస్తున్న రాజీవ్ రంజాన్ మిశ్రా

అనంతరం పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన షెడ్యూల్ కులాల ప్రతినిధులు, ప్రజలు, ఉద్యోగులు, న్యాయవాదుల నుంచి అభిప్రాయాలు సేకరించారు. ఎస్‌సి ఉప వర్గీకరణపై కమిషన్‌కు 132 వినతులు అందజేశారు. ప్రతి అంశాన్ని రికార్డుల్లో పొందుపరిచారు. ఈ సందర్భంగా రంజన్ మిశ్రా మాట్లాడుతూ అందరి అభిప్రాయాలను క్రోడీకరించి ప్రభుత్వానికి నివేదిక ఇస్తామని స్పష్టం చేశారు. ఇంకా ఏమైనా వినతులు ఉంటే విజయవాడ గిరిజన సంక్షేమ శాఖ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిషన్‌కు 2025 జనవరి 9లోగా పంపించవచ్చని తెలిపారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, ఎస్‌పి కె.ప్రతాప్‌శివకిషోర్, డిఆర్ఒ వి.విశ్వేశ్వరరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మన్మోహన్‌సింగ్ మరణం దేశానికి తీరని లోటు

- మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

ప్రజాశక్తి- పులివెందుల టౌన్

మాజీ ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ మరణం దేశానికి తీరని లోటని మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఆయన మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శుక్రవారం పులివెందులలోని తన నివాసంలో మీడియాతో జగన్ మాట్లాడుతూ.. మన్మోహన్ మృతి పట్ల తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన దార్శనికత ఎప్పటికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.

వివాహ వేడుకల్లో మాజీ సిఎం జగన్

మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సతీమణి భారతి చిన్నమ్మ నరాల శారద, స్టాలిన్‌రెడ్డి మనవరాలు వివాహ వేడుకల్లో జగన్ పాల్గొన్నారు. ఉదయం తొమ్మిది గంటలకు తన నివాసం నుంచి బయలుదేరి పట్టణంలోని కదిరి రోడ్‌లో ఉన్న విజయ గార్డెన్ ఫంక్షన్ హాల్‌కు చేరుకొని నూతన వధూవరులు సంగీత, అహ్మద్‌లను ఆశీర్వదించారు. వివాహ వేడుకల్లో పాల్గొన్న అనంతరం రోడ్డు మార్గం గుండా బెంగళూరు వెళ్లారు.

'జన్మభూమి' ఎప్పుడు?

జన్మభూమి - మా ఊరు

- ప్రభుత్వ సూచనలపై ప్రణాళికశాఖ ఎదురుచూపులు
- తొలి సమావేశమే ఇంకా లేదంటూ పెదవి విరుపు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

ముఖ్యమంత్రి చంద్రబాబుకు అత్యంత ప్రీతిపాత్రమైన జన్మభూమి కార్యక్రమం అమలుపై ఇంకా అయోమయం కొనసాగుతోంది. వాస్తవానికి జనవరి నుంచి ఈ కార్యక్రమాలు ప్రారంభించనున్నట్లు ప్రకటించినప్పటికీ షెడ్యూల్‌లో మార్పులు తప్పవని అంటున్నారు. ఇప్పటి వరకు ప్రణాళికశాఖకు కూడా ఎటువంటి సమాచారం లేదని తెలిసింది. దీనివల్ల జనవరి నెలాఖరులో గానీ, ఫిబ్రవరిలో గానీ జన్మభూమి కార్యక్రమాలు ఉండవచ్చునని తెలుస్తోంది.

గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణకు గతంలో జన్మభూమి కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించారు. ప్రభుత్వం తరపున కొంత నిధులు సమకూరుస్తూనే ఆయా గ్రామాల నుంచి ఉన్నత స్థాయికి ఎదిగిన ప్రముఖులు, పారిశ్రామికవేత్తలు, ఇతరుల నుంచి నిధులు సమీకరించేవారు. ఇతర ప్రాంతాలకు చెందిన వారి నుంచి గ్రామాల దత్తత పేరుతో నిధులు సమీకరించేవారు. ప్రజల నుంచి సమస్యలపై విజ్ఞప్తులను స్వీకరించి పరిష్కారం కోసం ఆయా శాఖలకు పంపించేవారు.

స్పందన కరువు..!

తొలినాళ్లలో ఈ జన్మభూమి కార్యక్రమాలు సజావుగా సాగినప్పటికీ, తరువాత కాలంలో ప్రజల నుంచి పెద్దగా స్పందన కరువైంది. గ్రామాల్లో జరిగే పనుల కన్నా ప్రచారార్భాటాలు, అధికారులు, సిబ్బంది ఖర్చులకే ఎక్కువ నిధులు కేటాయించాల్సిన పరిస్థితి నెలకొందన్న విమర్శలు కూడా ఉన్నాయి. గ్రామాల్లో నిర్వహించే జన్మభూమి సభల్లో ప్రభుత్వ పాలనను వివరించేందుకే ఎక్కువగా సమయం కేటాయించే వారన్న అపవాదు కూడా ఉంది. ఈ నేపథ్యంలోనే మరోసారి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు జన్మభూమి సదస్సుల నిర్వహణకు కసరత్తు చేస్తున్నారు. జనవరిలో ఈ సదస్సులు నిర్వహిస్తామని కూడా గతంలోనే ప్రకటించారు. వీటి నిర్వహణకు సంబంధించి ఇప్పటి వరకు ప్రాథమిక సమీక్ష కూడా జరగలేదు. ఈ జన్మభూమి కార్యక్రమాలను నిర్వహించే, సమన్వయం చేసే శాఖ అయిన ప్రణాళిక శాఖకు కూడా ఇప్పటివరకు ఎటువంటి సంకేతాలు అందలేదని తెలిసింది. ముందుగా సిఎస్, ముఖ్యమంత్రి నేతృత్వంలో సమావేశం నిర్వహించి ఒక నిర్ణయం తీసుకున్న తరువాత జన్మభూమిపై మార్గదర్శకాలు రూపొందించాల్సి ఉంటుంది. ఇప్పటి వరకు ఈ మూడు అంశాల్లో ఒక్కటి కూడా జరగకపోవడంతో జన్మభూమి నిర్వహణ ఆలస్యమయ్యే పరిస్థితి ఉందని ఒక అధికారి వ్యాఖ్యానించారు.

కరిగిపోతోన్న విదేశీ మారక నిల్వలు

- వారంలోనే తగ్గిన 8.4 బిలియన్ డాలర్లు
- ఏడు నెలల కనిష్టానికి పతనం

ముంబయి : భారత విదేశీ మారకం నిల్వలు కర్పూరంలా కరిగిపోతోన్నాయి. వరుసగా మూడో వారంలోనూ క్షీణించాయి. ప్రస్తుత ఏడాది డిసెంబర్ 20తో ముగిసిన వారంలో మారకం నిల్వలు 8.4 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.71వేల కోట్లు విలువ) తరిగిపోయి 644.391 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. దీంతో ఏడు నెలల కనిష్టానికి పడిపోయినట్లయ్యిందని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) శుక్రవారం ఓ రిపోర్ట్‌లో తెలిపింది. ఒక్క నెలలోనే ఒకవారంలో అత్యధికంగా ఫారెక్స్ నిల్వలు పతనం కావడం ఇదే తొలిసారి. అంతకు ముందు రెండు వారాల్లో ఫారెక్స్ రిజర్వ్ నిల్వలు 5.2 బిలియన్ డాలర్లు క్షీణించాయి. అమెరికా డాలర్‌తో రూపాయి మారకం విలువ 85 దిగువకు పడిపోవడంతో విదేశీ మారకం నిల్వలపై ఒత్తిడి పెరిగింది.

అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నికైనప్పటి నుంచి భారత స్టాక్ మార్కెట్ల నుంచి విదేశీ పెట్టుబడుల భారీగా తరలిపోవడంతో పాటుగా సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో జిడిపి వృద్ధి దాదాపు రెండేళ్ల కనిష్టానికి దిగజారడం, రూపాయి విలువ పడిపోవడం విదేశీ మారకం నిల్వలు కరిగిపోవడానికి ప్రధాన కారణాలుగా ఉన్నాయి.

డిసెంబర్ 13తో ముగిసిన వారానికి భారత్ ఫారెక్స్ రిజర్వ్ నిల్వలు 1.988 బిలియన్ డాలర్లు పతనమై 652.869 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. ఈ ఏడాది సెప్టెంబర్ నెలాఖరులో ఫారెక్స్ రిజర్వ్ నిల్వలు 704.885 బిలియన్ డాలర్లతో జీవిత కాల గరిష్టాన్ని తాకాయి. కేవలం గడిచిన మూడు నెలల్లోనే రూ.5.20 లక్షల కోట్ల విలువ చేసే 61 బిలియన్ డాలర్ల విదేశీ మారకం నిల్వలు కరిగిపోవడం ఆందోళనకరం. ఈ నెల 20 నాటి వారంలో విదేశీ కరెన్సీ ఆస్తులు 6.014 బిలియన్ డాలర్లు కోల్పోయి 556.562 బిలియన్ డాలర్లకు పడిపోయాయి. బంగారం రిజర్వులు 2.33 బిలియన్ డాలర్లు పతనమై 65.726 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ (ఐఎంఎఫ్)లో భారత్ రిజర్వ్ నిల్వలు 23 మిలియన్ల డాలర్లు తగ్గి 4.217 బిలియన్ డాలర్లుగా చోటు చేసుకున్నాయి. పరిస్థితులు ఇలాగే కొనసాగితే ఆర్‌బిఐ వద్ద విదేశీ మారకం నిల్వలు భారీగా క్షీణించనున్నాయి. దీంతో విదేశీ రుణాలు, వాణిజ్య చెల్లింపులకు కటకట ఏర్పాడనుంది.

ఐక్య పోరాటాలతో ప్రయివేటీకరణను అడ్డుకుంటాం

- విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

ఐక్య పోరాటాలతో వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను అడ్డుకుంటామని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్ డి.ఆదినారాయణ అన్నారు. స్టీల్‌పాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారానికి 1415వ రోజుకు చేరాయి. దీక్షల్లో ఐఎన్‌టియుసి కార్యకర్తలు, ఉక్కు కార్మికులు కూర్చున్నారు. వారినుద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రతి కార్మికుడూ అంకితభావంతో ఉద్యమబాట నడుస్తున్నారన్నారు. వారి పోరాటం అభినందనీయమని తెలిపారు. ఉక్కు కర్మాగారాన్ని నిర్వీర్యం చేస్తూ లక్షల మంది భవిష్యత్తుతో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చెలగాటమాడటం దారుణమన్నారు. సుదీర్ఘ కాలంగా కార్మికులు చేస్తోన్న పోరాటాన్ని పరిగణనలోకి తీసుకోకపోవడం దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా కేంద్ర తన తీరును మార్చుకొని ప్లాంట్‌కు సొంత గనులు, అవసరమైన ఆర్థిక వనరులు సమకూర్చాలని డిమాండ్ చేశారు. ప్రయివేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకునేంత వరకూ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

నేటి నుంచి తిరుపతి -హుబ్లీ ప్యాసింజర్ రైలు రద్దు

తిరుపతి టౌన్ : తిరుపతి – హుబ్లీ (07657), హుబ్లీ – తిరుపతి (07658) ప్యాసింజరు రైలును దక్షిణ మధ్య రైల్వే అధికారులు రద్దు చేశారు. ఉత్తరప్రదేశ్‌లో జరిగే కుంభమేళా సందర్భంగా రెండు నెలలపాటు తిరుపతి–హుబ్లీ ప్యాసింజర్ రైలును రద్దు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. దక్షిణ మధ్య రైల్వే పరిధిలో ఆరు ప్యాసింజరు రైళ్లను కుంభమేళాకు పంపనున్నట్లు పేర్కొన్నారు. కదిరిదేవరపల్లి – తిరుపతి (07589 / 07590), గుంతకల్లు–తిరుపతి (07655 / 07656), తిరుపతి–హుబ్లీ (07657 / 07658) రైళ్లను ఈ నెల 28 నుంచి రద్దు చేసి, కుంభమేళాకు పంపించనున్నట్లు తెలిపారు.

సభలో మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

ఆర్ఎస్ఎస్ నుంచి రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

ఆర్ఎస్ఎస్ శక్తుల నుంచి భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ పిలుపునిచ్చారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని సుబ్రహ్మణ్య మైదానంలో సిపిఐ శత వసంతాల సందర్భంగా బహిరంగ సభ నిర్వహించారు. ఆ పార్టీ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రామకృష్ణ మాట్లాడుతూ.. మతతత్వ శక్తుల నుంచి దేశాన్ని కాపాడుకోవాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. బిజెపి ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ పుత్రిక అని అన్నారు. భారత స్వాతంత్ర్య పోరాటంలో బిజెపి, ఆర్ఎస్ఎస్‌లకు ఎలాంటి సంబంధం లేదన్నారు. వారు గద్దెనెక్కిన తరువాత స్వాతంత్ర్య సమరయోధులను కించపరిచే విధంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను పార్లమెంట్ సాక్షిగా కేంద్ర మంత్రి అమిత్‌షా అవమానించారన్నారు. అయినప్పటికీ బిజెపి ప్రభుత్వం ఎలాంటి చర్యలూ తీసుకోకపోవడం శోచనీయమన్నారు. భారత తొలి ప్రధాని నెహ్రూని కించపరిచే విధంగా బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 31 వరకు సిపిఐ శత వసంతాల ఆవిర్భావ సభలు జరుగుతాయని చెప్పారు. రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఐదు నెలల్లో రూ.15 వేల కోట్ల విద్యుత్ భారాలను ప్రజలపై మోపిందన్నారు. సిపిఐ ఎప్పుడూ ప్రజల పక్షానే నిలుస్తుందన్నారు. మతతత్వ పాలనకు వ్యతిరేకంగా తమ పోరాటం కొనసాగుతుందని తెలిపారు.

సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు అక్కినేని వనజ మాట్లాడుతూ. పార్లమెంట్‌లో అంబేద్కర్‌ను అవమానించిన కేంద్ర మంత్రి అమిత్‌షా వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దీనిపై ఈ నెల 30న దేశవ్యాప్తంగా వామపక్షాలు ఆధ్వర్యంలో నిరసనలు జరుగుతాయని తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను చంద్రబాబు మర్చిపోయారని విమర్శించారు. ఈ సభలో సిపిఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాతాళ దిశలోనే రూపాయి

- డాలర్@85.50



ముంబయి : ప్రపంచ మార్కెట్‌లో రూపాయి మారకం విలువ ఇప్పటికే భారీగా పడిపోగా.. మరింత అగాథంలోకి జారుకుని నూతన కనిష్టాన్ని చవి చూసింది. గురువారం అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ 23 పైసలు క్షీణించి 85.50 కనిష్ట స్థాయికి దిగజారింది. భారత కరెన్సీ చరిత్రలోనే ఇది మరో అత్యంత కనిష్టం. ఇంటర్ బ్యాంక్ ఫారిన్ ఎక్స్ఛేంజ్ మార్కెట్‌లో రూపాయి విలువ 85.31 వద్ద ప్రారంభమైంది. ఇంట్రాడేలో ఏకంగా 53 పైసలు క్షీణించి 85.80 రికార్డ్ కనిష్ట స్థాయిని తాకింది. 2023 ఫిబ్రవరి 2న రూపాయి ఒక్కపూటలోనే రికార్డ్ స్థాయిలో 68 పైసల విలువ కోల్పోయింది. ఆ తర్వాత అత్యధికంగా తొలిసారి ఇప్పుడే నష్టపోయింది. డిసెంబర్ నెల చివరి రోజులు కావడంతో ఫారెక్స్ ట్రేడర్లు తమ చెల్లింపుల డిమాండ్‌ను చేరుకోవడానికి డాలర్ల కొనుగోళ్లకు ఎగబడుతున్నారు. దేశ ఆర్థిక వ్యవస్థలో చోటు చేసుకుంటున్న అత్యంత బలహీనమైన గణంకాలు, స్టాక్ మార్కెట్ల వరుస పతనం, విదేశీ సంస్థాగత పెట్టుబడులు తరలిపోవడం, పేలవ ఎగుమతుల తీరు, దిగుమతులు పెరగడం తదితర అంశాలు రూపాయి విలువను రోజురోజుకు పడిపోయేలా చేస్తోన్నాయి.

వినియోగదారులకు జియో మరో షాక్

- ఇక డేటా గడువు ఒక్కరోజే

న్యూఢిల్లీ : ఈ ఏడాది జులైలో 25 శాతం వరకు టారిఫ్ ధరలను పెంచిన రిలయన్స్ జియో మరోమారు వినియోగదారులకు షాక్ ఇచ్చింది. రోజువారీ డేటా పరిమితి అయిపోయినప్పుడు.. రూ.19, రూ.29 డేటా వోచర్లతో రీచార్జ్ చేసుకుంటే.. వాటి గడువు ఇక కేవలం ఒకే రోజు ఉంటుందని వెల్లడించింది. ఇంతక్రితం ప్లాన్ గడువు ముగిసే వారకు ఈ డేటాను ఉపయోగించుకునే వీలుండేది. తాజా సవరణతో అనేక మంది వినియోగదారులు తమ డేటా విలువను అన్యాయంగా కోల్పోనున్నారు.

సుజుకి మాజీ చైర్మన్ ఒసాము సుజుకి కన్నుమూత

న్యూఢిల్లీ : ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీ సుజుకి మోటార్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఒసాము సుజుకి డిసెంబర్ 25న కన్నుమూశారు. 94 ఏళ్ల వయస్సులో ఆయన లింఫోమాతో మరణించారని ఆ కంపెనీ శుక్రవారం అధికారికంగా వెల్లడించింది. దాదాపు 40 సంవత్సరాలకు పైగా సుజుకి మోటార్ కార్ప్‌కు నాయకత్వం వహించారు. 91వ ఏట 2021 సంవత్సరంలో ఒసాము పదవీ విరమణ ప్రకటించారు. జపాన్‌లోని గెరోలో 1930 జనవరి 30న జన్మించిన ఒసాము.. సుజుకి వ్యవస్థాపక కుటుంబంలో వివాహం చేసుకున్న తర్వాత 1958లో ఆటోమేకర్‌లో చేరారు. తన భార్య ఇంటిపేరును తీసుకొని, ప్రపంచవ్యాప్తంగా చిన్న కార్లు, మోటార్‌సైకిళ్లను పరిచయం చేశారు.

పిఎస్‌బిలకు రూ.1.5 లక్షల కోట్ల లాభాలు

న్యూఢిల్లీ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024–25)లో ప్రభుత్వ రంగ బ్యాంక్‌లు రూ.1.5 లక్షల కోట్ల లాభాలు సాధించొచ్చని ఆర్‌బిఐ అంచనా. తగ్గుతున్న మొండి బాకీలు, రెండంకెల స్థాయిలో రుణాల జారీ బ్యాంక్‌లకు లాభాలకు మద్దతును అందించనుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి సెప్టెంబర్‌తో ముగిసిన ప్రథమార్థం (హెచ్1)లో 25 శాతం వృద్ధితో రూ.85,520 కోట్ల లాభాలు ఆర్జించాయి. ఇంతక్రితం ఏడాది హెచ్1లో రూ.68,500 కోట్ల లాభాలు నమోదు చేశాయి. 2023–24లో రూ.1.41 లక్షల కోట్ల నికర లాభాలు సాధించాయి.

VIJAYAWADA MUNICIPAL CORPORATION
'E' Procurement Notice No. 37/VMC/CDB/2024-25, Dt. 27-12-2024

Roads, Pipe Lines, Toilets, Drain, Culvert, Compound Wall, Water Supply, Repairs (Total 27 works)- Est. Amount Rs. 505.87 Lakhs

All rights are reserved to the commissioner to Cancel or Reject the tenders without assigning any reasons there of

Further detaisl and any corrigendum can be seen @ www.tender.apeprocurement.gov.in

SD/- FOR COMMISSIONER

సంపాదకీయం

మిట్టల్‌పై ఎందుకంత ప్రేమ?

నోటితో నవ్వి నొసటితో వెక్కిరించాడన్న సామెత విశాఖ ఉక్కు విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు వైఖరికి సరిగ్గా నప్పుతుంది. దశాబ్దాల పోరాటాల చరిత్ర కలిగిన వైజాగ్ స్టీల్‌ను ప్రైవేటుపరం చేసేందుకు మోడీ ప్రభుత్వం పన్నిన కుట్రలకు వ్యతిరేకంగా ఉద్యోగులు, కార్మికులు 1,400 రోజులకుపైబడి ఆందోళనలను హోరెత్తిస్తున్నారు. ఇప్పుడే బుధవారం ఢిల్లీలో ప్రధాని మోడీతో సమావేశమైన చంద్రబాబు, వైజాగ్ స్టీల్‌కు సమీపంలోనే అనకాపల్లి జిల్లాలో నెలకొల్పదలిచిన ఆర్సెల్లార్ మిట్టల్ ప్రైవేటు స్టీల్ సంస్థకు ముడి ఇనుప ఖనిజం కేటాయించాలని విన్నవించారు. ఆ వెంటనే కేంద్ర ఉక్కు మంత్రి కుమారస్వామిని కలుసుకొని విశాఖ స్టీల్‌ను బలోపేతం చేయాలన్నారు. ఈ సంఘటన ప్రధాని వద్ద వైజాగ్ స్టీల్‌ను సిఎం కావాలనే విస్మరించారని అర్థం కావట్లేదా? విశాఖ ఉక్కును సొంత గనులు కేటాయించాలని, సెయిల్‌లో విలీనం చేయాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. కాగా అసలు ఇప్పటికి భూమి కూడా కేటాయించని మిట్టల్ సంస్థకు నిరంతరాయంగా ఇనుప ఖనిజం అందుబాటు, ప్లాంట్ ఏర్పాటుకు అన్ని రకాల అనుమతులు కేంద్రం నుంచి కావాలంటున్న రాష్ట్రంలోని టిడిపి కూటమి ప్రభుత్వానికి మిట్టల్‌పై ఎందుకంత మమకారం? వైజాగ్ స్టీల్‌పై ఎందుకు శీతకన్ను?

ప్రైవేటీకరణను నిరసిస్తూ దాదాపు నాలుగేళ్లుగా నిర్వహిస్తున్న విశాఖ ఉక్కు కార్మికుల ఉద్యమం టిడిపి కూటమి సర్కారుకు తెలియనిది కాదు. ప్రైవేటీకరణను అడ్డుకుంటామని, వైజాగ్ స్టీల్‌ను రక్షిస్తామని ఎన్నికల్లో టిడిపి, మిత్ర పార్టీ జనసేన హామీ ఇవ్వగా, కూటమిలోని బిజెపి నోరు కట్టేసుకుంది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చి ఆర్నెల్లుకాగా విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను కేంద్రంలోని మోడీ సర్కారు వదిలిపెట్టలేదు సరికదా ఫ్యాక్టరీని దెబ్బతీసేందుకు పలు దుశ్చర్యలకు తెరతీసింది. ఉత్పత్తిని తగ్గించేందుకు ఉద్యోగులను ఇంటికి పంపేందుకు నిరంతరాయంగా కుట్రలు చేస్తూనే ఉంది. పలు విభాగాలను మూసేయడమో, ఖాయిలా పెట్టడమో, ప్రైవేటీకరించడమో చేస్తోంది. మోడీ ప్రభుత్వం, సంస్థ యాజమాన్యం అనుసరిస్తున్న ఈ కుయుక్తులను కార్మికులు ఎదిరించి పోరాడుతున్నారు. కొన్నింటిని తాత్కాలికంగానైనా అడ్డుకోగలిగారు. సుమారు 26 వేల మంది పని చేస్తుండగా, వేలాది మందికి మూడు నెలల నుంచి వేతనాల్లేవు. వారి జీతభత్యాలనే పెట్టుబడిగా పెట్టి ప్లాంట్‌ను నడిపిస్తున్న దుర్మార్గం ప్రతిష్టాత్మక వైజాగ్ స్టీల్‌లో రాజ్యమేలడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సిగ్గుచేటు.

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రైవేటు పెట్టుబడుల వెంపర్లాటలో ఆర్సెల్లార్ మిట్టల్ పాట పాడుతోంది. ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ బోర్డు, కేబినెట్ సమావేశాల్లో మిట్టల్‌కు అధిక ప్రాధాన్యమిస్తోంది. భూముల బదలాయింపు, జిఎస్‌టి మినహాయింపు, విద్యుత్ రాయితీ, ఫీజుల మినహాయింపు, పెట్టుబడిసాయం, మంచినీరు, రోడ్లు, రైల్వే లైన్ల కల్పనకు సిద్ధమైంది. మరో వైపు ఆంధ్రుల హక్కు అయిన ప్రభుత్వరంగంలోని వైజాగ్ స్టీల్‌కు మాత్రం ఎలాంటి పన్నులు, విద్యుత్ రాయితీలు ఇవ్వట్లేదు. కనీసం మంచినీటి బిల్లుల వాయిదాకు సైతం ఇష్టపడట్లేదు. దీన్నిబట్టి రాష్ట్ర ప్రభుత్వం ఎవరి పక్షమో తెలుస్తుంది. ఎన్నికలకు ముందు టిడిపి ఇచ్చిన హామీల్లో విశాఖ స్టీల్‌కు ఇనుప గనుల కేటాయింపు, సెయిల్‌లో విలీనం, రూ.18 వేల కోట్ల ప్యాకేజి ముఖ్యమైనవి. అధికారంలోకి వచ్చి ఆరు మాసాలైనా ఆ హామీల ఊసు లేదు. కేంద్రంలో ఎన్‌డిఎ ప్రభుత్వంలో చేరిన టిడిపి, కేంద్ర ప్రభుత్వం వైజాగ్ స్టీల్‌ను దెబ్బతీస్తున్నా మౌనం దాల్చడం రాజకీయ అవకాశవాదం అనిపించుకుంటుంది. వైజాగ్ స్టీల్ పరిరక్షణ బాధ్యత టిడిపి-జనసేనలది. కేవలం 243 మంది పని చేసే పొరుగునున్న కర్ణాటకలోని విశ్వేశ్వరయ్య ఉక్కు ఫ్యాక్టరీకి మోడీ ప్రభుత్వం రూ.15 వేల కోట్ల ప్యాకేజి ఇచ్చింది. మోడీ ప్రభుత్వంపై ఒత్తిడి చేసి ప్రైవేటీకరణ సహా విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని నిర్వీర్యం చేసే అన్ని చర్యలనూ టిడిపి కూటమి సర్కారు అడ్డుకోవాలి. రాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణకు కట్టుబడటమంటే ఇదే.

మహనీయుల మాట



బలంతో శాంతిని కాపాడలేం. అర్థం చేసుకోవడం ద్వారా మాత్రమే సాధించగలం.

ఆల్బర్ట్ ఐన్‌స్టీన్



ఆర్‌ఎస్‌ఎస్ అధినేత రెండు నాలుకలు

వ్యాఖ్య

చర్చిలు మసీదుల కింద ఆలయాలున్నాయంటూ సరికొత్త వివాదాలు లేవనెత్తడంపై ఆరెస్సెస్ అధినేత మోహన్ భగవత్ చేసిన ప్రసంగాన్ని ఎవరైనా ఎలా అర్థం చేసుకోగలుగుతారు? చర్చిలు మసీదుల కింద ఆలయాలున్నాయంటూ కొత్త వివాదాలు లేవనెత్తడం సరికాదంటూ ఆయన డిసెంబర్ 19న పూనేలో మాట్లాడారు. రామమందిరం అనేది హిందువుల విశ్వాసానికి సంబంధించిన అంశమని ఆయన అన్నారు. అయోధ్యలో హిందువుల విశ్వాసానికి సంబంధించిన అంశమైన రామమందిర నిర్మాణం మరిన్ని వివాదాలకు దారితీయరాదని చెప్పారు."ప్రతిరోజూ ఒక కొత్త విషయం (వివాదం) రగిలించబడుతున్నది. దీన్ని ఎలా అనుమతించగలం? ఇది కొనసాగకూడదు" అని ఆయన ముగింపులో అన్నారు.

ఈ వ్యాఖ్యలపై పరిపరివిధాల వ్యాఖ్యానాలు వెలువడ్డాయి. ఆలయాలను ధ్వంసం చేసి ఆ స్థానంలో మసీదులు నిర్మించడం ద్వారా చరిత్రలో జరిగిన తప్పుల పట్ల ఆరెస్సెస్ వైఖరిలో ముఖ్యమైన మార్పు వచ్చినట్టుగా కొందరు భావించారు. అలాటి వివాదాల విషయంలో ఆరెస్సెస్ అసలైన వైఖరిని కప్పిపుచ్చేందుకు మార్పు వచ్చినట్లుగా చేస్తున్న ప్రయత్నంగా మరికొందరు భావించారు.

ఆ వైఖరి నిజంగా మారిందా?

మోహన్ భగవత్ ప్రసంగాన్ని బట్టి ఆరెస్సెస్ ప్రకటిత వైఖరిలో నిజంగా తలకిందులుగా మార్పు వచ్చినట్టుగా అనుకుంటే అది అమాయకత్వమే. భగవత్ నిజంగా ఏం చెప్పారంటే అర్థం చేసుకోవడానికి ఏవైనా ఆధారాలు కావాలంటే మనం 2020లో ఆయన చేసిన ప్రసంగాన్ని గుర్తు చేసుకోవాలి. నాగపూర్‌లో సంఘ్ కార్యకర్తల శిక్షణా తరగతుల్లో మాట్లాడుతూ ప్రతి మసీదు కిందా ఒక శివలింగాన్ని కనుగొని కొత్త వివాదం లేవనెత్తే ధోరణిని ఆయన విమర్శించారు. ఒక నిర్దిష్ట పరిస్థితుల్లో కొన్ని చారిత్రిక అవశ్యకతల వల్ల ఆరెస్సెస్ రామజన్మభూమి ఆందోళనలో చేరిందని ఆయన వివరించారు. మనం ఆ పని పూర్తి చేశాం. ఇక మరిన్ని ఆందోళనలు చేపట్టాలని మనం కోరుకోవడం లేదు' అన్నారు. అనంతరం ఆయన గ్యానవాపి మసీదు- కాశీ విశ్వనాథ ఆలయం వివాదం గురించి వివరించారు. ఇందుకు సంబంధించి అన్ని వైపుల వారూ ఒక చోట కూర్చుని పరిష్కారం వెతకాలనీ లేదంటే న్యాయవ్యవస్థ అత్యున్నతమైనది గనక కోర్టు నిర్ణయాన్ని ఆమోదించాలనీ పేర్కొన్నారు. ఇస్లాం ఆక్రమణదారులతో భారత్‌కు వచ్చి ఆలయాలను ధ్వంసం చేసిన చారిత్రక నేపథ్యంలో గ్యానవాపి మసీదు వివాదాన్ని ఆయన ముందుకు తీసుకొచ్చారు.

అయోధ్య, కాశీ, మధుర మందిరం/మసీదు వివాదాలు హిందువులకు అనుకూలంగా పరిష్కరించబడాలనేది బిజెపి ఆరెస్సెస్ వైఖరి. ఇదే జరిగితే మిగిలిన వివాదాలను చేపట్టనవసరం వుండదు. మోహన్ భగవత్ ప్రసంగం ఆంతర్యం ఏమంటే బాబరీమసీదు విధ్వంసానికి దారితీసిన ఆందోళనలో ఆరెస్సెస్ పాల్గొన్నది గనక అది విలక్షణమైనది. గ్యానవాపి మసీదు వివాదం కూడా ప్రాధాన్యత కలిగిందే గానీ దానికోసం ఆందోళన అవసరం లేదు. దాన్ని హిందువులు ముస్లిముల మధ్య పరస్పర ఆమోదంతో లేదంటే ఒక కోర్టు నిర్ణయంతో పరిష్కరించాలి. మధురలో ఈద్గా మైదాన్ కృష్ణమందిరం తగాదాకూ ఇదే వర్తిస్తుంది.

> **అయోధ్య, కాశీ, మధుర మందిరం/మసీదు వివాదాలు హిందువులకు అనుకూలంగా పరిష్కరించబడాలనేది బిజెపి ఆరెస్సెస్ వైఖరి. ఇదే జరిగితే మిగిలిన వివాదాలను చేపట్టనవసరం వుండదు. మోహన్ భగవత్ ప్రసంగం ఆంతర్యం ఏమంటే బాబరీమసీదు విధ్వంసానికి దారితీసిన ఆందోళనలో ఆరెస్సెస్ పాల్గొన్నది గనక అది విలక్షణమైనది. గ్యానవాపి మసీదు వివాదం కూడా ప్రాధాన్యత కలిగిందే గానీ దానికోసం ఆందోళన అవసరం లేదు. దాన్ని హిందువులు ముస్లిముల మధ్య పరస్పర ఆమోదంతో లేదంటే ఒక కోర్టు నిర్ణయంతో పరిష్కరించాలి. మధురలో ఈద్గా మైదాన్ కృష్ణమందిరం తగాదాకూ ఇదే వర్తిస్తుంది.**

PEOPLE'S DEMOCRACY
THE WEEKLY PAPER OF THE COMMUNIST PARTY OF INDIA (MARXIST)

నిజంగా జరుగుతున్నదేమిటి?

మోహన్ భగవత్ ప్రస్తుత ప్రసంగం ఆనాటి ప్రసంగం పరిధిలోనే వుంది. రామమందిర ఉద్యమం దానికదే విభిన్నమైందని ఆయన చెబుతున్నారు. అయోధ్యలో రామమందిర నిర్మాణం జరిగిపోయింది గనక మరిన్ని ఆందోళనలు వుండకూడదు. వారణాసి మధుర వివాదాలకు సంబంధించి కోర్టులో వాజ్యాలు నడుస్తున్నాయి. అవి కాకుండా ఇతర చోట్ల మసీదు/మందిరం వివాదాలు వద్దని ఆరెస్సెస్ అధినేత అంటున్నారు. అయితే భగవత్ బోధిస్తున్న దానికి వాస్తవంగా క్షేత్రస్థాయిలో జరుగుతున్నదానికి మధ్య లోతైన గండి వుంది.

ప్రతి మసీదులోనూ శివలింగాన్ని వెతకాల్సిన పనిలేదని 2020లో ఆయన ప్రసంగం చేసిన తర్వాత వివిధ రాష్ట్రాలలో వివిధ మసీదుల మత స్వభావాన్ని గురించి అనేక లీగల్ వివాదాలు లేవనెత్తబడ్డాయి. దాదాపు 17 వాజ్యాలు నడుస్తున్నాయి. సంబాల్ షాహిఇమామ్ జామా మసీదు గురించీ, అజ్మీర్‌లో షరీఫ్ దర్గా గురించిన వాజ్యాలు... వాటిలో తాజాగా వేసినవే.

భగవత్ ఆంతర్యం ఆర్గనైజర్ సంకేతం

మతపరమైన విభజన రగిలించడం ద్వారా ఎవరూ 'హిందువుల నాయకుడు' కాలేరని మోహన్ భగవత్ అన్నారు. ఈ విధంగా చెప్పడం ద్వారా ఆయన రెచ్చగొట్టే కార్యక్రమాలకు పాల్పడవద్దని ఆరెస్సెస్ వెలుపల వున్న చెదురుమదురు వర్గాలను హెచ్చరిస్తున్నారన్నమాట. న్యాయవ్యవస్థలో కొన్ని వర్గాలు మత ప్రదేశాల వివాదాలపై వాజ్యాలను అనుమతిస్తున్నారని భగవత్‌కు తెలుసు. ఇందుకు సంబంధించిన 1991 ప్రార్థనా స్థలాల చట్టం నిబంధనలను విరుద్ధంగా వారు ఉల్లంఘిస్తున్నారు. ఈ న్యాయప్రక్రియ ద్వారా కాశీ మధుర వివాదాలు హిందువులకు అనుకూలంగా పరిష్కారమవుతాయని ఆయన ఆశిస్తున్నారు. న్యాయప్రక్రియపై ఆయన నమ్మకం నిరాధారమేమీ కాదు. ఎందుకంటే అప్పటి ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ గ్యానవాపి మసీదు సర్వేను కొనసాగించడానికి అనుమతినిచ్చారని భగవత్‌కు తెలుసు.

ఒక పథకం లేకుండా దేశమంతా మందిరం మసీదు వివాదాలు రగిలించే చిత్తానుసార చర్యలు మోహన్ భగవత్ కోరుకోవడం లేదు. అవి సంబాల్‌లో జరిగినట్టుగా హింసాకాండకు అల్లర్లకు దారితీస్తాయి. చాపకిందనీరులా పాలిస్తూ హిందూత్వ ఎజెండాను ఒక వ్యూహాత్మక రీతిలో ముందుకు తీసుకుపోయేపని ఆర్‌ఎస్‌ఎస్ మోడీ ప్రభుత్వానికి అప్పగించింది. ప్రభుత్వ వ్యవస్థల్లో అనేకం అంతకంతకూ ఎక్కువగా ఆర్‌ఎస్‌ఎస్ పట్టులోకి వస్తుండడంతో వారణాసి మధుర స్థలాలు శాంతియుతంగా చట్టబద్ధమైన పద్ధతిలో స్వాధీనం చేసుకోవడం సాధ్యమయ్యేట్టు కనిపిస్తుంది. సరైన పథకం లేని అరాచక చర్యలు ప్రతికూలంగా పరిణమిస్తాయి. ఇక్కడ భగవత్ మౌలిక హిందూత్వ ఎజెండా దెబ్బతినకుండా కార్యాచరణ పథకం రూపొందిస్తున్నారు. ప్రస్తుతానికి మొదట అనుకున్న మూడింటికే కట్టుబడి వుండింది. హిందూత్వ రాజ్యం కుదుటపడిన తర్వాత మిగిలిన 'చారిత్రక తప్పులు' సరిదిద్దవచ్చు. 'నాగరిక న్యాయం కోసం సమరం' వదలిపెట్టడం లేదని ఆర్‌ఎస్‌ఎస్ అధికార పత్రిక 'ఆర్గనైజర్' తాజా సంచిక చూస్తే అర్థమవుతుంది. సంబాల్ గుడిని పున:స్వాధీనం చేసుకోవడమే ముఖచిత్రంగా ప్రచురించింది. పచ్చి రెండునాల్కల ధోరణి/ద్వంద్వనీతి ఇదే.

సుప్రీం కోర్టుకే సాధ్యం

ఈ కారణంగానే 1991 ప్రార్థనా స్థలాల చట్టం చెల్లుబాటును సవాలు చేస్తూ సుప్రీం కోర్టుముందున్న కేసు కీలకంగా మారుతుంది. అలాటి వివాదాలపై అన్ని దిగువ కోర్టుల ముందున్న చట్టపరమైన తగాదాలపై కోర్టు స్టే విధించింది. ఈ రిట్ పిటిషన్లపై నాలుగు వారాల్లో కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఇప్పటి వరకూ ప్రభుత్వం ఆ పని చేయకుండా దాటవేస్తున్నది. దీనిపై కేంద్రం ఎలా స్పందిస్తుందనే దాన్నిబట్టి ఈ విషయంలో బిజెపి -ఆర్‌ఎస్‌ఎస్ వ్యూహం అర్థం చేసుకునే ఆధారం దొరుకుతుంది. ప్రార్థనా స్థలాల చట్టం చెల్లుబాటును సమర్థించడమే గాక గట్టిగా అమలులో పెట్టడం ద్వారా సుప్రీం కోర్టు మాత్రమే దీన్ని మొగ్గలోనే తుంచి వేయగలుగుతుంది.

(డిసెంబర్ 25వ తేదీ సంపాదకీయం)

కఠిన చట్టాలతోనే ప్రజారోగ్య పరిరక్షణ

పరిశీలన

-జలీల్ ఖాన్

మనిషికి ఔషధాలు ప్రాణావసరం. తయారీదారులకు ఇవి కామధేనువులు. వైద్యులకు కల్పతరువులు. ప్రజారోగ్య పరిరక్షణలో ఔషధ తయారీ పరిశ్రమలు, వైద్య, ఆరోగ్య సిబ్బంది కీలకపాత్ర పోషించాలి. ఔషధ నియంత్రణలో ప్రమాణాలన్నింటినీ నిర్దిష్టంగా పాటించాలి. అప్పుడే ప్రజారోగ్యానికి భద్రత. ఈ మూడింటి మధ్య అనుసంధానంలో ఎక్కడ లింకు తెగినా, అంతరాయాలేర్పడినా, వారు కట్టుదాటినా అది ప్రజారోగ్య వ్యవస్థనే కుప్పకూలుస్తుంది. అలాంటి పరిస్థితులిప్పుడు ఫార్మా రంగ ప్రమాదకర పోకడల వల్ల ఏర్పడుతోంది. ఇండియా, ఖతార్, యూకేలకు చెందిన నూతన అధ్యయన బృందం ప్రచురించిన ఒక నివేదికలోని అంశాలు భారత్ ఫార్మా రంగంలోని ప్రమాదకర పోకడలను తేటతెల్లం చేసింది. భారత్‌లో అనుమతులు లేని, నిషేధించిన 'స్థిర మోతాదు మిశ్రమం' (ఫిక్స్ డోస్ కాంబినేషన్'- ఎఫ్‌ఎసీ)తో కూడిన యాంటీబయోటిక్స్ అమ్మకాలు అపరిమితంగా ఉన్నాయని ఆ పరిశోధనా బృందం ఆందోళన వ్యక్తం చేసింది. ఫార్మా ఎస్టీసీ డేటా ప్రకారం 2020లో 60.5 శాతం ఎఫ్‌ఎసీ బయోటిక్స్ (239 ఫార్ములేషన్) అనుమతులు లేనివి. మరో 9.9 శాతం (39 ఫాద్యులేషన్) నిషేధించినప్పటికీ.. అమ్మకాలు జరుగుతూనే ఉన్నాయి. . వీటిలో అతి ప్రమాదకరమైన యాంటీ బయాటిక్స్, వీటిలో అధిక మోతాదులో యాంటీ బ్యాక్టీ రియల్ మైక్రో బయోలైన్ నిరోధకాలు ('ఏఎంఆర్) ఉన్నాయి. ఈ ఎఫ్‌ఎసీ అనేది ఒకటికి మించిన స్థిర మోతాదు మిశ్రమం. ఇలాంటి సమ్మిళిత ఔషధాలవల్ల సైడ్ ఎఫెక్ట్స్ ఎక్కువగా ఉంటున్నాయి. ఈ కారణంగా ఎఫ్‌ఎసీల ఉత్పత్తికి శాస్త్రీయ, నిర్ణీత అనుమతుల ప్రక్రియ సంక్లిష్టం అవుతున్నది. అయితే, మనదేశంలో ఈ పరిశ్రమకు ఈ ఎఫ్‌ఎసీ ఎంతో ఇష్టమైంది. కాసులు కురిపించే కల్పతరువు. ప్రజారోగ్యాన్ని ఆ పరిశ్రమలు పెద్దగా పట్టించుకోవు. ఔషధాల ఉత్పత్తి ధరల నియంత్రణలో విధానాలు, లోపాలు పరిశ్రమల యాజమాన్యాలకు తెలుసు. మనదేశంలో డ్రగ్ ప్రైస్ కంట్రోల్ ఆర్డర్ అనే చట్టం మందుల ధరలను నిర్దేశిస్తుంది. డీపీసీఓ పరిధిలో ఈ స్థిర డోస్ కాంబినేషన్' లేదు. ఈ అవకాశాన్ని ఈ రంగం ఉపయోగించుకుంటోంది. తమకు తోచిన కాంబినేషన్లలో ఎఫ్టీసీలను ఉత్పత్తి చేసి మార్కెట్ లోకి జొప్పిస్తోంది. ఎంత ముప్పు ఏర్పడినా విచారణకు ఆస్కారం ఉండదు. డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ యాక్ట్ 1940 ఉన్నప్పటికీ, మహా అయితే మార్కెట్లో శాంపిల్స్ తీస్తే వాటిని నాణ్యత పరీక్షల కోసం తిరిగి తయారీదారులకే పరీక్ష నిమిత్తం పంపుతారు. ఏతావాతా వారి ఉత్పత్తులకు వాళ్లే తయారీ, పంపిణీ, శాంపిల్స్ తనిఖీ ప్రమాణాలన్నిటికి వారే సర్వాధికారులు. ఈ ఎఫ్‌ఎసీల ఉత్పత్తివల్ల ఆయా పరిశ్రమలకు మరో ప్రయోజనం ఉంది. వాటి ధరలను ఆయా సంస్థలు తమ ఇష్టానుసారం నిర్ణయించుకోవచ్చు. దండుకోవచ్చు. ఇలా రోగులను ఆరోగ్యపరంగానూ, ఆర్థికంగానూ పీల్చిపిప్పి చేస్తున్నారు.

> **ఎఫ్‌ఎసీ అనేది ఒకటికి మించిన స్థిర మోతాదు మిశ్రమం. ఇలాంటి సమ్మిళిత ఔషధాలవల్ల సైడ్ ఎఫెక్ట్స్ ఎక్కువగా ఉంటున్నాయి. ఈ కారణంగా ఎఫ్‌ఎసీల ఉత్పత్తికి శాస్త్రీయ, నిర్ణీత అనుమతుల ప్రక్రియ సంక్లిష్టం అవుతున్నది. అయితే, మనదేశంలో ఈ పరిశ్రమకు ఈ ఎఫ్‌ఎసీ ఎంతో ఇష్టమైంది. కాసులు కురిపించే కల్పతరువు. ప్రజారోగ్యాన్ని ఆ పరిశ్రమలు పెద్దగా పట్టించుకోవు.**

దీనిపై 1978లోనే మొదటి ప్రభుత్వ అధ్యయన కమిటీ అధ్యయనం చేసి సమస్య ఉన్నట్లు అంగీకరించింది. డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ యాక్ట్ 1940 ప్రకారం కేంద్ర ప్రభుత్వానికి డ్రగ్స్ భద్రత, నాణ్యతకు సంబంధించి ఇండియాలో అమ్మకాలపై 1982 వరకూ ఎలాంటి నియంత్రణా లేదు. స్టేట్ డ్రగ్ కంట్రోలర్స్ ఆధీనంలో ఆయా రాష్ట్రాల్లో డ్రగ్స్ తయారీ లైసెన్స్, నాణ్యత ప్రమాణాలు వగైరాలు ఉండేవి. అయితే 1982లో మన పార్లమెంటు చట్టం చేసింది. దీంతో కేంద్ర ప్రభుత్వానికి అధికారాలు సంక్రమించాయి. అవి రోగ నివారణలో (థెరపీయూటిక్ వాల్యూ) న్యాయబద్ధంగా లేకుంటే వాటి తయారీని బహిష్కరించాలనేది. అనంతరం 1988లో కేంద్ర ప్రభుత్వం నిబంధనలను సవరించింది. నూతన డ్రగ్స్ తయారీలో కావలసిన, ఉండాల్సిన అవసరమైన షరతులు విధించింది. దీని పరిధిలోకి ఎఫ్‌ఎసీలను తెచ్చింది. భద్రతకు సంబంధించిన ఆధారాలు, డ్రగ్స్ లోని మూలకాల పనితీరులాంటి వివరాలను 'డ్రగ్స్ కంట్రోల్ జనరల్ ఆఫ్ 'ఇండియా' (డీజీసీఐ)కి సమర్పించాలి. దీని ప్రకారం స్టేట్ డ్రగ్ కంట్రోలర్స్ కొత్త డ్రగ్స్ తయారీ లైసెన్సు ఇవ్వరాదు. అవి డ్రగ్ కంట్రోల్ జనరల్ ఆఫ్ ఇండియా వారి భద్రత, నిర్దేశిత ప్రయోగాల అనంతరం సత్ఫలితాల్ని బట్టి డ్రగ్ కంట్రోల్ జనరల్ ఆఫ్ ఇండియా ప్రమాణాల అనుమతి మేరకే ఉత్పత్తి చేయాలి. చట్టం ఇంత స్పష్టంగా ఉన్నప్పటికీ ...డ్రగ్ కంట్రోలర్ జనరల్ ఆఫ్ ఇండియా తయారీ లైసెన్సులివ్వనప్పటికీ, స్టేట్ డ్రగ్స్ కంట్రోలర్స్ లైసెన్సులు ఇవ్వడం ఆశ్చర్యకరం.. వాస్తవానికి ఆయా చట్టాలను, నియమాలను ఉల్లంఘించినప్పుడు. డీసీజీఐ అనుమతి పొందకుండా ఉత్పత్తి చేసిన పరిశ్రమలను సాంకేతికంగా విచారించవచ్చు. ఈ క్రిమినల్ నేరాలన్నింటినీ. విచారించడానికి, తగు రీతిలో శిక్షించడానికి బదులు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతోంది... పైపెచ్చు చట్టంలోని సెక్షన్ 26వ సెక్షన్ అడ్డం పెట్టుకుని వీటి తయారీ బహిష్కరణకు అడ్డుతగులుతున్నది. వాస్తవానికి 2020లో 239 ఎఫ్టీసీ ఔషధాలకు అనుమతి లేకుండానే ఉత్పత్తి చేసినట్లు ఈ అధ్యయనం పేర్కొంది. ఈ సమస్య ఆరంభమైన 42 సంవత్సరాల తర్వాత కూడా డ్రగ్ నియంత్రణ చట్టం నిరుపయోగంగా ఉండటం బాధాకరం. ఇప్పటికైనా ఆరోగ్య మంత్రిత్వ శాఖ తక్షణ చర్యలు తీసుకోవాలి, ఆంక్షలు, నిబంధనల బంధనాలు వేయాలి. ప్రజారోగ్యం రక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలి. అందుకు తగ్గట్టు చట్టాలను కఠినతరం చేయాలి.

జనవాక్యం

మన్మోహన్ పాత్ర విస్మరించలేనిది !

మౌనంగానే ఎదిగి, తన 92వ యేట అంతే మౌనంగా చరిత్ర పుటల్లోకి నిష్క్రమించిన మౌనయోగి మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్. ఆయనే ఒక సారి అభిప్రాయపడ్డట్టు సమకాలీన మాధ్యమాలు ఎలా తనను బేరీజు వేసినా, రానున్న చరిత్ర తన పట్ల గౌరవంగా, దయతో ఉంటుంది. ఆధునిక భారత చరిత్ర ఆయన ఊసు లేకుండా సాగడం సాధ్యం కాదు. దేశ నిర్మాణంలో, వ్యవస్థ కొత్త రూపు దిద్దుకోవడంలో ఆయన పాత్ర విస్మరింపలేనిది.

ఉన్నత విద్యావంతుడు, వినయ సంపన్నుడు, వివాద రహితుడైన ఆయనకు పెద్దపెద్ద అవకాశాలు వెతుక్కుంటూ వచ్చాయి. వచ్చిన వాటిని ఆయన చిత్తశుద్ధితో వందశాతం న్యాయం చెయ్యడానికి కషి చేశారు. ఆర్థిక వేత్తగా రాణించిన ఆయన్ని 1991లో రాజకీయ నేపథ్యం లేకపోయినా దేశ ఆర్థిక మంత్రిగా నాటి ప్రధాని పీవీ ఎంచుకున్నారు. రాజ్యసభ సభ్యునిగా పలు మార్లు కొనసాగుతున్న ఆయన్ని సంకీర్ణ ప్రభుత్వం నడిపే ప్రధానిగా అవకాశం వరించింది. పదేళ్ల పాటు సాగిన ఆయన హయాంలో భారత దేశ విదేశాంగ విధానం ప్రభావితమైంది. పార్టీ అధినేత పట్ల అలవిమాలిన విధేయత తరహా విమర్శలు ఎదుర్కొన్నా, గుంభనంగా తన పనేదో తాను చేసుకుంటూ పోయారు. 13వ లోక్‌సభలో నేను సభ్యునిగా ఉన్న కాలంలో ఆయన రాజ్యసభ సభ్యులుగా ఉన్నారు. ఆయన అప్పుడే దగ్గరగా చూడడం. నీలిరంగు తలపాగా లోని తల ఎప్పుడూ పుస్తకాల్లో మునిగి ఉండడమే సజీవ జ్ఞాపకం.. ఆయనకు నివాళి.

డా.డి.వి.జి. శంకరరావు,మాజీ ఎంపీ. విజయనగరం.

వ్యాపార సంస్థగా రైల్వే

దేశంలో రైళ్లు ఎవరి కోసం పనిచేస్తున్నాయో అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. సమీపంలో ఉన్న రైల్వే స్టేషన్‌కు వెళ్లి ప్లాట్‌ఫారం మీద ఉన్న రైలుకు టికెట్ ఇవ్వమంటే...ఈ రైలుకు టికెట్టు ఇవ్వరు, ఆన్‌లైన్‌లో చేసుకోవాలని చెపుతున్నారు. ఇంటర్నెట్ సౌకర్యం ఎంతమందికి ఉంది? ఎంతమందికి అవగాహన ఉంది.? చాలా రైళ్లకు ఎసి బోగీలు ఉంటున్నాయి. వందేభారత్ రైళ్లన్నీ ఎసీనే, పేద, మధ్య తరగతి ప్రజలకు వీటిల్లో ఛార్జీల భారం ఉండనే ఉంది. గరబీరథ్ రైళ్లల్లోనూ జనరల్ బోగీలుండవు. అన్నీ ఎసి బోగిలే... నాలుగు నెలలు ముందుగానే విజయవాడ నుండి తిరుచ్చికి రిజర్వేషన్ చేసినా....వెయిటింగ్ లిస్టు 1,2,3,4 తో వచ్చింది. ప్రయాణ తేదీకి ముందురోజు...టిక్కెట్లు కన్‌ఫర్మ్ కాలేదని మెసేజ్ వచ్చింది. నాలుగు నెలల ముందు చేసినా రిజర్వేషన్ కాకపోతే ఎలా అనుకోవాలి. ఏ రకంగా చూసినా ..రైల్వే వ్యాపార సంస్థగా మారిపోయింది..

-నార్నె వెంకటసుబ్బయ్య, ఒంగోలు

బియ్యం బొక్కిన వారిని ఉపేక్షించొద్దు!

రాష్ట్రంలో గోదాములలో నిల్వ ఉండవలసిన రేషన్ బియ్యం మాయమైన ఘటనలు నిత్యం వెలుగు చూస్తున్నాయి. ఇందుకు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ అధికారులే బాధ్యత వహించాలి. అలాగే పలువురు గత పాలకపక్ష నేతలు రాజకీయాధికారాన్ని అడ్డుపెట్టుకుని అక్రమాలకు పాల్పడినట్లు పత్రికా కథనాలు ధవ పరుస్తున్నాయి. అయితే దొంగలు దొంగలు ఊళ్ళు పంచుకున్న చందంగా అధికారులు, వైకాపా నేతలు అక్రమాలకు పాల్పడినట్లు స్పష్టంగా తెలుస్తుంది. వారిని రక్షించడానికి కొందరు కూటమి నేతలు, పోలీసులు శతవిధాలా ప్రయత్నిస్తున్న వార్తలు విస్తు గొలుపుతున్నాయి! ముఖ్యమంత్రి ఈ విషయంలో మరింత జాప్యం జరగకుండా దోషులను వెంటనే అరెస్ట్ చేసి బొక్కిన బియ్యాన్ని కక్కించాలి.భారీ జరిమానాలు విధించి ప్రభుత్వానికి జరిగిన నష్టాన్ని పూర్తిగా రాబట్టాలి!

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు

- పంజాబ్‌లో శుక్రవారం జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో 8 మంది చనిపోయారు. ప్రమాదం చోటుచేసుకుంది. మరో 18 మంది గాయపడ్డారు. భటిండా వెళ్తున్న ఒక ప్రయివేటు బస్సు గమ్యస్థానానికి సమీపంలోని జీవన్ సింగ్వాలా గ్రామంలో బ్రిడ్జి రెయిలింగ్‌ను ఢీకొని కాల్వలో పడిపోయింది. ఆ సమయంలో బస్సులో 50 మంది వరకు ప్రయాణికులున్నారు.

మన్మోహన్ సింగ్‌కు ప్రపంచ నేతల సంతాపం

న్యూఢిల్లీ : మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మృతిపై ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాల నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. రష్యా, అమెరికా, చైనా, కెనడా, ఫ్రాన్స్, రష్యా, మలేషియా, శ్రీలంక, బంగ్లాదేశ్, ఇరాన్ తదితర దేశాల నుంచి సంతాపాలు వెల్లువెత్తాయి. రష్యా అధ్యక్షులు వ్లాదిమిర్ పుతిన్ మన్మోహన్‌ను అత్యుత్తమ రాజనీతిజ్ఞుడిగా ప్రశంసించారు. భారత ఆర్థికాభివృద్ధిని ప్రోత్సహించడం లోనూ, ప్రపంచ వేదికపై భారత ప్రయోజనాలను ప్రస్తావించడంలోనూ మన్మోహన్ చాలా సాధించారని పుతిన్ పేర్కొన్నారు. 'భారత్-రష్యాల మధ్య స్నేహపూర్వక సంబంధాలను బలోపేతం చేసి వాటిని ప్రత్యేక, విశేషమైన, వ్యూహాత్మక భాగస్వామ్య స్థాయికి పెంచడానికి మన్మోహన్ వ్యక్తిగత సహకారం అందించారు' అని తెలిపారు. 'ఈ అద్భుతమైన వ్యక్తితో వివిధ సందర్భాల్లో అనేక సార్లు మాట్లాడాను' అని పుతిన్ గుర్తు చేసుకున్నారు.

మన్మోహన్ సింగ్ మృతి పట్ల చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ శుక్రవారం ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేసింది. భారత్-చైనా సంబంధాలకు సింగ్ సానుకూల సహకారం అందించారని పేర్కొంది. మన్మోహన్ సింగ్‌ను భారత ప్రజలు విస్తృతంగా గౌరవించే 'అత్యుత్తమ నాయకుడు' అని భారత్‌లో చైనా రాయబారి జు ఫీహాంగ్ అభివర్ణించారు.

అమెరికా-భారత్ వ్యూహాత్మక భాగస్వామ్యం కోసం కృషి చేసిన 'గొప్ప ఛాంపియన్లలో' మన్మోహన్ సింగ్ 'ఒకరు' అని అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోని బ్లింకెన్ పేర్కొన్నారు. ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలను మార్చివేసిన పౌర అణు సహకార ఒప్పందానికి పునాది వేసిన ఘనత మన్మోహన్‌దేనని తెలిపారు. భారత దేశ ఆర్థికవృద్ధిని ప్రోత్సహించిన ఆర్థిక సంస్కరణల విషయంలో మన్మోహన్ ఎప్పటికీ గుర్తుండిపోతారని తెలిపారు. అలాగే, భారత్ ఒక గొప్ప వ్యక్తిని కోల్పోయిందని ఫ్రాన్స్ అధ్యక్షులు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ తన సంతాప సందేశంలో తెలిపారు. మన్మోహన్‌ను ఫ్రాన్స్‌కు నిజమైన స్నేహితుడిగా కితాబిచ్చారు. భారత్‌లో జర్మనీ రాయబారి ఫిలిప్ అకెర్మాన్ తన సంతాప సందేశంలో 'ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని నూతన శిఖరాలకు చేర్చడంలో మన్మోహన్ సింగ్‌ది కీలక పాత్ర' అని పేర్కొన్నారు.

జపాన్ ప్రధాని ఇషిబా షిగేరు తన సంతాప సందేశంలో 'ప్రస్తుత జపాన్-భారత్ సంబంధాల అభివృద్ధికి పునాది నిర్మించడంలో సింగ్ కృషి అద్భుతమైనది' అని పేర్కొన్నారు. ఆస్ట్రేలియా కూడా మన్మోహన్ సింగ్ మృతిపై సంతాప సందేశం పంపించింది. ఆర్థిక సంస్కరణల్లో ఆయన చేసిన కృషిని ప్రశంసించింది. మన్మోహన్ సింగ్ సంస్కరణలు భారతదేశాన్ని మార్చాయని, సంక్షేమ లేని ఆర్థిక వ్యవస్థను తయారు చేసిందని ఐఎంఎఫ్ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ గీతా గోపీనాథ్ సంతాపం తెలిపారు.

భారత సరిహద్దు దేశాలైన పాకిస్తాన్, బంగ్లాదేశ్, భూటాన్, మాల్దీవులు, శ్రీలంక, నేపాల్ నాయకులు కూడా మన్మోహన్ సింగ్ మృతిపై సంతాప సందేశం విడుదల చేశారు.

పాకిస్తాన్ విదేశాంగ మంత్రి ఎం ఇషాక్ దార్ తన సందేశంలో మన్మోహన్ సింగ్‌ను విశిష్ట వ్యక్తిగా, రాజకీయ నాయకుడిగా అభివర్ణించారు. వివేకం, సున్నిత ప్రవర్తనకు మన్మోహన్ గుర్తిండిపోతారని తెలిపారు.

బ్రిక్స్ వంటి సంకీర్ణాలకు మన్మోహన్ సింగ్ అందించిన సహకారాన్ని శ్రీలంక అధ్యక్షుడు అనూర కుమార దిసనాయకే తన సందేశంలో గుర్తు చేసుకున్నారు. "శ్రీలంక ప్రజల తరుపున, నా తరుపున భారత్‌కు, మన్మోహన్ సింగ్ కుటుంబానికి, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆయన అసంఖ్యాక అభిమానులకు నా హృదయపూర్వక సానుభూతిని తెలియజేస్తున్నాను. ఆయన దార్శనిక కలిగిన నాయకుడు. ఆయన ప్రభావం దేశ సరిహద్దులను అధిగమించింది. 2004 నుండి 2014 వరకు ప్రధానమంత్రిగా, విద్యా హక్కు చట్టం, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం వంటి ఆయన విధానాలు ఐక్యత, కలుపుకుపోవడం పట్ల ఆయన దృఢమైన నిబద్ధతను ప్రతిబింబించాయి" అని అన్నారు.

బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వంలో చీఫ్ అడ్వైజర్ ముహమ్మద్ యూనస్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపాన్ని తెలిపారు. మన్మోహన్ సింగ్ గొప్ప వినయం కలిగిన వ్యక్తిగా, దూరదృష్టి గల నాయకుడిగా, రాజనీతిజ్ఞుడిగా, దేశ ప్రజల సంక్షేమానికి భరోసా ఇవ్వడంలో అచంచలమైన నిబద్ధతను పెరుగుతోంది వ్యక్తిగా అభివర్ణించారు. మన్మోహన్ మృతిపై ఢిల్లీలోని ఇరాన్ రాయబార కార్యాలయం సంతాపం తెలిపింది. ఆఫ్ఘనిస్తాన్ మాజీ అధ్యక్షుడు హమీద్ కర్జాయ్ తన సంతాప సందేశంలో భారత్ తన అత్యంత ప్రసిద్ధ కుమారుల్లో ఒకరిని కోల్పోయిందని తెలిపారు.

మోడీ, మన్మోహన్ హయాంలో రెండు జెఎన్‌యులు

న్యూఢిల్లీ: ఢిల్లీలోని జవహర్‌లాల్ యూనివర్సిటీ (జెఎన్‌యు)లో నిరసనల పట్ల మన్మోహన్ సింగ్ ఎంతో సంయమనంతో, దయతో వ్యవహరించారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో అలాంటి సంయమనం, దయ మచ్చుకు కూడా కానరావు. 2005లో ప్రధాని హోదాలో మన్మోహన్ సింగ్ జెఎన్‌యుని సందర్శించినప్పుడు విద్యార్థులు నల్లజెండాలు చేబూని నిరసన తెలిపారు. దీనిపై ఆగ్రహించిన యూనివర్సిటీ యాజమాన్యం ఆందోళన చేస్తున్న విద్యార్థులకు నోటీసులు జారీ చేసింది. కొందరిని ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆ మరుసటి రోజు సింగ్ జోక్యం చేసుకుని, విద్యార్థులతో వ్యవహరించే విషయంలో సున్నితంగా ఉండాలని అప్పటి వైస్ ఛాన్సలర్ బిబి భట్టాచార్యకు సూచించారు. 2015లో జరిగిన ఒక ఇంటర్వ్యూలో భట్టాచార్య ఈ సంఘటన గురించి స్వయంగా మాట్లాడారు."దయచేసి సానుభూతితో ఉండండి సార్ అని మన్మోహన్ సింగ్ నాతో అన్నారు. నేను కనీసం వారిని హెచ్చరించాలని చెప్పాను. కానీ ఈ రోజు సమస్య ఏమిటంటే విద్యార్థులతో కమ్యూనికేషన్ లైన్లు విచ్ఛిన్నమయ్యాయి, "అని మాజీ వైస్ ఛాన్సలర్ చెప్పారు.

మోడీ హయాంలో అణచివేత

విద్యార్థుల నిరసనలు కొత్త విషయం కాదు. విశ్వవిద్యాలయం ప్రారంభం నుండి ఇది ఒక సంప్రదాయం. అయితే, మోడీ ప్రభుత్వం వచ్చాక జెఎన్‌యులో విద్యార్థుల నిరసనలపై ఉక్కుపాదం మోపింది. దేశద్రోహ నేరం కింద కేసులు పెట్టి జైలుకు పంపడం, క్యాంపస్‌లో పోలీసుల నిఘా, విద్వేష మూకల దాడులు పెరిగిపోయాయి. విద్యా సంవత్సరానికి విశ్వవిద్యాలయ పాలకవర్గమే పెద్ద అడ్డంకిగా మారింది.

మన్మోహన్‌సింగ్‌కు పలువురు నివాళి

(మొదటి పేజీ తరువాయి)

అమిత్ షా, నిర్మలా సీతారామన్, రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్ తదితరులు నివాళులర్పించారు. అనంతరం మన్మోహన్ సింగ్ సతీమణి గురుశరణ్ కౌర్, ఇతర కుటుంబ సభ్యులను ఓదార్చారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తుల తరపున జస్టిస్ సూర్యకాంత్ నివాళులర్పించారు.

నివాళులర్పిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

మాజీ ప్రధానికి నివాళులర్పించిన ఇతర ప్రముఖుల్లో ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు (ఆంధ్రప్రదేశ్), రేవంత్ రెడ్డి (తెలంగాణ), ఎంకె స్టాలిన్ (తమిళనాడు), సుఖ్వీందర్ సింగ్ (హిమాచల్‌ప్రదేశ్), అతిషి (ఢిల్లీ), ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు కెసి వేణుగోపాల్, జైరాం రమేష్, పవన్ ఖేరా, డిఎంకె నేత టిఆర్ బాలు, తెలంగాణ మంత్రులు జూపల్లి కృష్ణారావు, దామోదర రాజనర్సింహ తదితరులు ఉన్నారు.. అనంతరం అక్కడి నుంచి అక్బర్ రోడ్ 24లోని కాంగ్రెస్ ప్రధాన కార్యాలయానికి మన్మోహన్ భౌతిక కాయాన్ని తరలించారు. ఇక్కడ సిపిఎం సమన్వయకర్త ప్రకాశ్ కరత్, ఇతర నాయకులు మన్మోహన్ సింగ్‌కు నివాళులర్పించారు.

కేంద్ర కేబినెట్ సంతాపం

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి కేంద్ర కేంద్ర మంత్రివర్గం సంతాపం తెలిపింది. ఆయన మృతిపట్ల మంత్రివర్గం తీవ్ర విచారం వ్యక్తం చేసింది. శుక్రవారం ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర మంత్రివర్గం సంతాప తీర్మానాన్ని ఆమోదించింది. ఈ సమావేశంలో మన్మోహన్ మృతికి సంతాపంగా రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. జనవరి 1 వరకు ఏడు రోజులపాటు సంతాప దినాలుగా ప్రకటించారు. ఈ ఏడు రోజులపాటు దేశవ్యాప్తంగా, విదేశాల్లోని ఇండియన్ మిషన్స్, రాయబార కార్యాలయాల్లో జాతీయజెండాను సగం వరకు అవతననం చేయనున్నారు. మన్మోహన్ సింగ్ అంత్యక్రియలను ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించాలని క్యేబినేట్‌లో నిర్ణయించారు. అంత్యక్రియల రోజు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేసే ఉద్యోగులకు హాఫ్ డే సెలవు ప్రకటించారు.

నిజమైన రాజనీతిజ్ఞుడిని కోల్పోయాం : సిడబ్ల్యుసి తీర్మానం

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సిడబ్ల్యుసి) శ్రద్ధాంజలి ఘటించింది. ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీతోపాటు ఇతర కాంగ్రెస్ ముఖ్య నేతలు ఈ సమావేశానికి హాజరయ్యారు. మన్మోహన్ సింగ్ మృతికి సిడబ్ల్యుసి తీవ్ర విచారం వ్యక్తం చేసింది. ఈ సమావేశంలో మన్మోహన్ మృతికి సంతాపంగా రెండు నిమిషాలపాటు మౌనం పాటించారు. ఆయన మరణం పార్టీకి తీరని లోటని పేర్కొంది. ఈ సందర్భంగా తీర్మానం ఆమోదించింది. దేశ రాజకీయ, ఆర్థిక రంగంలో ఆయన ఒక మహోన్నత వ్యక్తి అని తీర్మానంలో పేర్కొంది. "నిజమైన రాజనీతిజ్ఞుడిని" భారతదేశం కోల్పోయిందని పేర్కొంది.

స్నేహితుడ్ని, మార్గదర్శకుడిని కోల్పోయా: సోనియా గాంధీ

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతిపై కాంగ్రెస్ నాయకులు సోనియాగాంధీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన లేని లోటు పార్టీకి, దేశానికి పూడ్చలేనిదని పేర్కొన్నారు. వ్యక్తిగతంగా తాను ఓ స్నేహితుడిని, తత్వవేత్తను, మార్గదర్శకుడిని కోల్పోయానని ఆమె భావోద్వేగానికి గురయ్యారు. మన్మోహన్ సింగ్ వ్యక్తిగతంగా సౌమ్యుడే అయినప్పటికీ.. విశ్వాసాలకు సంబంధించిన అంశాల్లో దృఢ నిశ్చయంతో ఉండేవారని తెలిపారు. అలాగే, వివేకానికి, వినయానికి ప్రతిరూపమైన ఓ గొప్ప నాయకుడిని, మార్గనిర్దేశకుడిని పార్టీ కోల్పోయిందన్నారు. ఆయన దూరదృష్టితో దేశంలోని లక్షలాది మంది ప్రజల జీవితాల్లో వెలుగులు విరిశాయన్నారు. గొప్ప రాజనీతిజ్ఞుడిగా ప్రపంచవ్యాప్తంగా మన్మోహన్ మన్ననలు పొందారని గుర్తు చేసుకున్నారు.

బహుళత్వం పట్ల నిబద్ధత గల నేత : సిపిఎం పొలిట్‌బ్యూరో

మాజీ ప్రధానమంత్రి, ప్రముఖ ఆర్థికవేత్త డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల సిపిఎం పొలిట్‌బ్యూరో సంతాపం వ్యక్తం చేసింది. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసింది. మన్మోహన్ సింగ్ నిస్సందేహంగా నిజాయితీ గల నాయకుడని ప్రకటనలో స్పష్టం చేసింది. మన్మోహన్ సింగ్ తన పదేళ్ల పదవీ కాలంలో లౌకిక, ప్రజాస్వామ్య విలువల కోసం దృఢంగా నిలిచారని, దేశ ప్రయోజనాల కోసం తాను నమ్మిన విధానాలను అనుసరించారని తెలిపింది. మన్మోహన్ సింగ్ భార్య గురుశరణ్ కౌర్, కుమార్తెలకు పొలిట్ బ్యూరో హృదయపూర్వక సంతాపాన్ని తెలియచేసింది.

సిపిఎం బీహార్ రాష్ట్ర కార్యదర్శిగా లలన్ చౌదరి

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

సిపిఎం బీహార్ రాష్ట్ర కార్యదర్శి లలన్ చౌదరి ఎన్నికయ్యారు. ఇటీవల జరిగిన పార్టీ రాష్ట్ర మహాసభలో 50 మందితో రాష్ట్ర కమిటీని, కార్యదర్శిగా లలన్ ఎన్నికయ్యారు. వామపక్ష, లౌకిక శక్తుల ఐక్యతను బలోపేతం చేయాలని మహాసభ పిలుపునిచ్చింది.

కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంక్ లిమిటెడ్
కార్పొరేట్ ఆఫీసు: విజయవాడ, డోర్ నెం.59-12-6, గ్రేస్ లైన్, గాయత్రినగర్, ఘంటసాలవారి వీధి, విజయవాడ, కృష్ణా జిల్లా-520008

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)
(అపెండిక్స్ IV SARFAESI చట్టం నందలి రూల్-8(1) ప్రకారం)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (54/2002) ప్రకారం **కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంక్ లిమిటెడ్, జగ్గయ్యపేట బ్రాంచ్, ఎన్.టి.ఆర్. జిల్లా** యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సెక్షన్ 13(12) కు అనుబంధమైన నిబంధన 3 ప్రకారం సంక్రమించిన అధికారములతో సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 సదరు నోటీసు తేది నుండి 60 రోజులలోగా నోటీసులో పేర్కొనబడిన బకాయి టర్మ్‌లోన్ అకౌంట్ నెం. 96007459362 క్రింద **రూ.1,99,183/- (ఒకలక్షా తొంభైతొమ్మిది వేల నూట ఎనభైమూడు రూపాయలు)** మరియు తేది. **10-10-2024** నుండి వడ్డీ కలుపుకుని మొత్తమును చెల్లించవలసినదిగా **ఋణగ్రహీత: శ్రీమతి. యడ్లపల్లి రాధిక, భర్త: వై. గోపి చంద్, డి.నెం.6-57/2, సీతారామపురం, జగ్గయ్యపేట-521175, ఎన్‌టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్** మరియు **హామీదారు: శ్రీ. యడ్లపల్లి గోపి చంద్, తండ్రి: వై. మల్లిఖార్జునరావు, డి.నెం.6-57/2, సీతారామపురం, జగ్గయ్యపేట-521175, ఎన్‌టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్** వారిని కోరుతూ **తేది.11-10-2024** న **డిమాండ్ నోటీసును** జారీచేయడమైనది.

సదరు ఋణగ్రహీతలు డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 చట్టంలోని సెక్షన్ 13, సబ్-సెక్షన్(4) కు అనుబంధమైన రూల్ 8 ప్రకారం దిగువ వివరించిన ఆస్తిని తేది **24-12-2024**న **స్వాధీనత తీసుకోవడమైనదని** ఋణగ్రహీత/హామీదారు మరియు ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

సర్ఫేసీ చట్టం సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) ప్రకారము ఋణగ్రహీత తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరు. ముఖ్యంగా ఋణగ్రహీత/ హామీదారులు మరియు ప్రజానీకమును ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియు మరియు సదరు ఆస్తితో జరిపే ఏ లావాదేవీలైనా బకాయి **రూ.1,99,183/- (ఒక లక్షా తొంభై తొమ్మిది వేల నూట ఎనభై మూడు రూపాయలు)** మరియు తేది. **10-10-2024** నుండి వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు మొదలగునవి **కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంక్ లిమిటెడ్, జగ్గయ్యపేట బ్రాంచ్** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి. ఒకవేళ డిమాండ్ నోటీసు జారీచేసిన తరువాత జమలు ఉన్నట్లయితే అవి సర్దుబాటు చేయబడును.

స్థిరాస్తి వివరములు:
గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు ఎస్ఆర్ఒ, ప్రత్తిపాడు మండలం, చౌదవరం గ్రామం, ఆర్‌విఆర్ & జెసి కాలేజి, సమీప డి.నెం.1-41-808, ఆర్.ఎస్. నెం.156-బి లోని **423.5 చ॥గ॥ ఖాళీ స్థలం. హద్దులు: తూర్పు:** పెనుమత్స సత్యనారాయణ రాజు యొక్క స్థలం, **దక్షిణం:** మన్నవ వెంకటేశ్వరరావు యొక్క స్థలం, **పడమర:** యడ్లపల్లి ప్రమీల యొక్క స్థలం, **ఉత్తరం:** బండ్రెడ్డి రామారావు స్థలం మరియు బజారు. **రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.1204/2019, తేది: 26/04/2019.**

తేది: 24-12-2024, సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: విజయవాడ **కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంక్ లిమిటెడ్**

ADITYA BIRLA CAPITAL PROTECTING INVESTING FINANCE ADVISING
ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్: ఇండియన్ రేయాన్ కాంపౌండ్, వెరావల్, గుజరాత్-362266
బ్రాంచ్ చిరునామా: ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్, 3వ అంతస్తు, కానూరు బాపయ్య కన్‌స్ట్రక్షన్స్ అండ్ లీజింగ్ బిల్డింగ్ (కెబిసిఎల్), డి.నెం.40-1-52సి, ఆచార్య రంగా నగర్, కెఎఫ్‌సి పక్కన, ఎంజి రోడ్, బెంజ్ సర్కిల్ దగ్గర, విజయవాడ-520010"

"అనుబంధం-4-ఏ"
(రూల్ 8(6) నిబంధం చూడండి)
స్థిరాస్తి అమ్మకం కోసం అమ్మకపు ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9(1)తో చదవగల 8(6)కు నిబంధనతో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన. [illegible]

[illegible] అమ్మకం 29 జనవరి, 2025న [illegible]

స్థిరాస్తి యొక్క వివరణ	రిజర్వు ధర	ధరావత్తు (రిజర్వు ధరలో 10%)
మంగళగిరి, మంగళగిరి సబ్-రిజిస్ట్రీ, గుంటూరు జిల్లాలోని డి.నెం.209/13, 209/1సి, డోర్ నెం.5-589, అసెస్‌మెంట్ నెం.1023015073 కలిగిన [illegible] 96.82 చ.గల లేదా 81.312 చ.మీ.ల విస్తీర్ణంలోని ఆస్తి మొత్తం భాగం. సరిహద్దులు: తూర్పు: [illegible]; దక్షిణం: [illegible]; పడమర: [illegible]; ఉత్తరం: [illegible]	Rs. 53,22,540/-	Rs. 5,32,254 /-

అమ్మకపు వివరణాత్మక నియమ నిబంధనలు, దయచేసి సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ అనగా https://mortgagefinance.adityabirlacapital.com/Pages/Individual/Properties-for-Auction-under-SARFAESI-Act.aspx లో ఇచ్చిన లింకును పరిశీలించండి, వెబ్‌సైట్: https://BestAuctionDeal.com లో కూడా లభించును.

తేది: 27-12-2024, ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్ కొరకు
ప్రదేశం: విజయవాడ అధీకృత అధికారి
రుణ ఖాతా నెంబర్లు : ABFLVJWLAP0000070813, ABFLVJWLAP0000095873 & ABFLVJWLAP000000535653. (9686701466)

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
దర్గామిట్ట బ్రాంచ్-2
కెవిఆర్ పెట్రోల్ బంక్ దగ్గర, ట్రంక్ రోడ్డు, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు-524003
ఈ-మెయిల్: ubin0801364@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియజేస్తూ 30 రోజుల ప్రకటన
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క నిబంధన 6(2)/8(6) ప్రకారం)

చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి యాక్ట్ 54 ఆఫ్ 2002 క్రింద యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, దర్గామిట్ట బ్రాంచ్-2 కొరకు దిగువ వారికి **తేది: 09.12.2024**

ఋణగ్రహీత/తనఖాదారు: 1.మెస్సర్స్ శ్రీ శివ సాయి ఏజన్సీస్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొ: **శ్రీ దండమూడి హేమంత్ కుమార్, రిజిష్టర్డ్ చిరునామా:** నెం. 17/8, రాయాజీ వీధి, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు-524001. **యూనిట్ చిరునామా:** నెం.జి-12, ఎస్‌విఎస్ కాంప్లెక్స్, వహబ్‌పేట, ఆచారి వీధి, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు-524003. **2.శ్రీ దండమూడి హేమంత్ కుమార్, తండ్రి: దండమూడి చంద్రశేఖర్ రావు,** ఫ్లాట్ 2బి, డి.నెం.24-2-1860, దేగ ఎన్‌క్లేవ్, 3వ క్రాస్ రోడ్డు, మాగుంట లేఅవుట్, దర్గామిట్ట, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు-524003. **హామీదారులు: 1.శ్రీమతి దండమూడి రాజశ్రీ, భర్త: దండమూడి హేమంత్ కుమార్,** ఫ్లాట్ 2బి, డి.నెం.24-2-1860, దేగ ఎన్‌క్లేవ్, 3వ క్రాస్ రోడ్డు, మాగుంట లేఅవుట్, దర్గామిట్ట, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు-524003. **2.శ్రీ దేవినేని కోటేశ్వరరావు, తండ్రి: పురుషోత్తం,** డి.నెం.23/1505, అభిరామ్ హోటల్ దగ్గర, వహబ్‌పేట, కృష్ణ చైతన్య కాలేజీ రోడ్డు, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు-524003. **3.శ్రీ కావూరు సుబ్బారావు, తండ్రి: రంగారావు,** డి.నెం.23/1505, 1వ ఫ్లోర్, హోటల్ అభారామ్ వెనుకవైపు, వహబ్‌పేట, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు-524003
డియర్ సర్ / మేడమ్

విషయము: యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెల్లించవలసిన బకాయి మొత్తము రాబట్టుటకు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ (యాక్ట్ 54 ఆఫ్ 2002) క్రింద మీకు చెందిన ఆస్తిని విక్రయించుట

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, దర్గామిట్ట బ్రాంచ్-2, సెక్యూర్డ్ క్రెడిటార్, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(2) క్రింద **డిమాండ్ నోటీసు తేది: 05.04.2022**లో అందులోని నిర్ణీత గడువులోగా బకాయి చెల్లించవలసినదిగా మిమ్మల్ని కోరారు. నిర్దేశిత కాల వ్యవధిలోగా సదరు నోటీసు ను పాటించుటలో మీరు విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 6/8 తో చదువబడే చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద స్థిర సెక్యూర్డ్ ఆస్తులను **06.01.2023 మరియు 07.01.2023 తేదీన అధీకృత అధికారి స్వాధీనం** చేసుకున్నారు.

సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనం చేసుకున్న తరువాత కూడా బ్యాంకునకు బకాయి ఉన్న మొత్తం మీరు చెల్లించలేదు. అందువలన ఈ నోటీసు అందిన తేది నుండి 30 రోజుల తరువాత ఆన్‌లైన్ విధానం ద్వారా బహిరంగ వేలం నిర్వహించడం ద్వారా దిగువ తెలిపిన ఆస్తులను విక్రయించుట తప్పనిసరి అయినది. ఈ వేలం నిర్వహించబడుతున్న ఆస్తి రిజర్వు ధర మరియు సర్వీస్ ప్రొవైడర్ వివరాలతోపాటు ఇ-వేలం తేది మరియు సమయం మీకు విడిగా తెలియచేయబడును.

అందువలన అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా బ్యాంకునకు అయిన వ్యయాలు మరియు ఛార్జీలు, ఖర్చులు తదుపరి వడ్డీతో పాటు బ్యాంకునకు ఉన్న బకాయి మొత్తం మీరు చెల్లిస్తే ఆస్తి అమ్మకం కోసం తదుపరి చర్య చేపట్టడం జరుగదు. మరియు చట్టంలోని సెక్షన్ 13(8)లో నిర్దేశించిన విధంగా మీ ఆస్తిని మీరు విడిపించుకోవచ్చును.

స్థిరాస్తి వివరములు

ఆస్తి-1: కృష్ణా జిల్లా, గన్నవరం మండలం, ఎంపీడీవో ఆఫీస్ వెనుకవైపు, వెటర్నరీ హాస్పిటల్ మరియు బరూక్ మందిర్ దగ్గర, గన్నవరం గ్రామం మరియు పంచాయితీ, శ్రీనగర్ కాలనీ, వార్డు నెం.2, డి.నెం.2-118, 2-199 వద్ద గల 614 చ॥గ॥ల భూ విస్తీర్ణంలో గల ఆర్‌సిసి రెసిడెన్షియల్ బిల్డింగ్ మరియు భూమి అందు యావదాస్తి **శ్రీ దండమూడి హేమంత్ కుమార్, తండ్రి: చంద్రశేఖర్ రావు** గారి పేరున కలదు. **హద్దులు: తూర్పు:** జాస్తి కనకదుర్గా దేవి గారికి చెందిన సొంత గోడ, **దక్షిణం:** మండల ప్రజా పరిషత్‌కు చెందిన భూమి, **పడమర:** పంచాయితీ రోడ్, **ఉత్తరం:** బివిఎన్‌కె ఆచార్యులు గారికి చెందిన స్థలం

ఆస్తి-2: ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా, నెల్లూరు మున్సిపల్ కార్పోరేషన్, వేదాయపాలెం, ఆటోనగర్ ఫేజ్ 2, ప్లాట్ నెం.ఎ-53, సర్వే నెం.23/1 భాగం వద్ద 200 చ॥గ॥ల ఖాళీ భూమి అందు యావదాస్తి **మెస్సర్స్ శ్రీ శివ సాయి ఇండస్ట్రీస్, ప్రొ: శ్రీ దండమూడి హేమంత్ కుమార్** గారి పేరున కలదు. **హద్దులు: తూర్పు:** ప్లాట్ నెం.ఎ-38, **దక్షిణం:** ప్లాట్ నెం.52, **పడమర:** 40అ॥ వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** ప్లాట్ నెం.ఎ-54.

ఆస్తి-3: ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు, నెల్లూరు మున్సిపల్ కార్పోరేషన్, మాగుంట లేఅవుట్, ప్లాట్ నెం.286, 287 మరియు 288, సర్వే నెం.610 వద్ద నున్న 1200 చ॥గ॥లలోని అవిభాజ్యపు వాటా 60 చ॥గ॥లలో 1557.13 చ॥అ॥లతో (కామన్ ఏరియాతో కలుపుకుని) డిఆర్ రెసిడెన్సీ, మూడవ అంతస్థు, ఆర్‌సిసి రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.403 **శ్రీ దండమూడి హేమంత్ కుమార్ మరియు శ్రీమతి దండమూడి రాజశ్రీ** గారి పేరున కలదు. **హద్దులు: తూర్పు:** ప్లాట్ నెం.292, 293 మరియు 294, **దక్షిణం:** ప్లాట్ నెం.285, **పడమర:** 40అ॥ వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** మనస్వీ కుటీర్ కు చెందిన ప్లాట్ నెం.289. **అపార్ట్‌మెంట్ ఫ్లాట్‌నకు హద్దులు: తూర్పు:** కామన్ కారిడార్, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **పడమర:** ఓపెన్ టు స్కై, **ఉత్తరం:** ఓపెన్ టు స్కై.

తేది : 09.12.2024 సం/-చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
స్థలం : నెల్లూరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, దర్గామిట్ట బ్రాంచి-2

Union Bank of India
అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ, 4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరుచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6(2)/RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీతలు/కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు: 1) మెస్సర్స్ రామకృష్ణ ట్రేడింగ్, ప్రొ శ్రీ సికటపు రామకృష్ణ, డి.నెం:41-23/5-42, గంగానమ్మ గుడి రోడ్డు, కృష్ణలంక, విజయవాడ-520013. **2) శ్రీ మోటూరి రవి కుమార్,** తండ్రి: ఎం.సత్యనారాయణ, డి.నెం: 54-14/1, పి.నెం.9, రోడ్డు నెంబర్ 11/ఏ, భారతి నగర్, విజయవాడ-520008.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్ఫోర్సెమెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170) వారికి శ్రీ మోటూరి రవి కుమార్ కి చెందిన బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను/బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.14-05-2019** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది.10-12-2024** న అధీకృత అధికారి లాంఛనాత్మక స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170)** కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లుయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి ప్రక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.14-05-2019** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం విముక్తి హక్కు అందుబాటులో ఉంది.

షెడ్యూల్ ఆస్తి
తనఖా పెట్టబడిన ఆస్తుల వివరాలు దిగువ వివరించబడ్డాయి:
గుంటూరు జిల్లా, సంగం జాగర్లమూడి, తెనాలి మండలం, ఆర్.ఎస్.నెం.128/బి2, 1085 చ.గ.ల గ్రామకంఠం ఇంటి స్థలంలో అసంపూర్తిగా నిర్మించిన నివాస ఇల్లు శ్రీ మోటూరి రవి కుమార్, తండ్రి: ఎం.సత్యనారాయణ గారికి చెందినది. హద్దులు **ఉత్తరం:** కొత్త వెంకట రామయ్య & ఇతరుల స్థలం, **దక్షిణం:** గల్లీ బజారు, **తూర్పు:** గల్లీ బజారు, **పడమర:** పగడాల గురవయ్య గారి పై కప్పు నీరు పడే స్థలం.

తేది: 24-12-2024 అధీకృత అధికారి
ప్రదేశము: విజయవాడ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఖాళీలకు సంబంధించిన సర్క్యులర్
నెం.4(9)/2024-ఏబిసిడి
భారత ప్రభుత్వం
ఎలక్ట్రానిక్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ (Meity),
ఎలక్ట్రానిక్స్ నికేతన్, 6-సిజిఓ కాంప్లెక్స్, న్యూఢిల్లీ 110003

విషయం: **మెటీ కింద స్వయంప్రతిపత్త సంస్థ అయిన సెంటర్ ఫర్ మెటీరియల్స్ ఫర్ ఎలక్ట్రానిక్స్ టెక్నాలజీ (C-MET) డైరెక్టర్ జనరల్ పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.**

ఎలక్ట్రానిక్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ డైరెక్టర్ జనరల్, సెంటర్ ఫర్ మెటీరియల్స్ ఫర్ ఎలక్ట్రానిక్స్ టెక్నాలజీ (C-ME), మేటీ కింద అటానమస్ బాడీ, డైరెక్ట్ రిక్రూట్‌మెంట్/అబ్సార్ప్షన్/డిప్యూటేషన్ ద్వారా (స్వల్పకాలిక కాంట్రాక్ట్‌తో సహా) విధానంలో పే మ్యాట్రిక్స్ (రూ. 1.44,200 రూ.2,18,200)లో లెవెల్ 14 పే స్కేల్‌లో భర్తీ చేయాలని ప్రతిపాదించింది. దరఖాస్తును స్వీకరించడానికి చివరి తేదీ ఎంప్లాయ్‌మెంట్ న్యూస్‌లో ప్రకటన ప్రచురించబడిన తేదీ నుండి 45 రోజుల తర్వాత వచ్చే రోజు.

2) వివరణాత్మక ప్రకటన మరియు అప్లికేషన్ ప్రొఫార్మా మేటి (www.meity.gov.in); C-MET (www.cmet.gov.in); డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ & ట్రైనింగ్ (DoPT) (www.persmin.gov.in); మరియు నేషనల్ కెరీర్ సర్వీసెస్ పోర్టల్ (www.ncs.gov.in) వెబ్‌సైట్‌ల నుండి పొందవచ్చు.

06101/11/0002/2425

బహిరంగ ప్రకటన
ICICI Home Finance **రిజిస్టర్డు ఆఫీసు:** ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, బంద్ర కుర్ల కాంప్లెక్స్, బంద్ర (ఈస్ట్), ముంబయి-400051.
కార్పొరేట్ ఆఫీసు: ఐసిఐసిఐ హెచ్ఎఫ్‌సి టవర్, జెబి నగర్, అంధేరి కుర్ల రోడ్, అంధేరి ఈస్ట్, ముంబయి-400059.
బ్రాంచి చిరునామా: 54-20-1బి, యూనిట్ సం.4, మూడవ అంతస్తు, సూర్య ప్రకాశ్ స్క్వైర్, గురునానక్ కాలనీ, రెవెన్యూ వార్డు సం.2, విజయవాడ, ఆం.ప్ర-520007.
బ్రాంచి చిరునామా: సుప్రియ టవర్స్, అప్పర్ గ్రౌండ్ ఫ్లోర్, డోర్ నం.5-37-155, 4/15, బ్రోడిపేట్, గుంటూరు, ఆం.ప్ర.-522002.

దిగువ రుణగ్రహీతలు ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ("ఐసిఐసిఐ హెచ్ఎఫ్‌సి") నుండి పొందిన రుణ సదుపాయంలో అసలు మరియు వడ్డీని తిరిగిచెల్లించుటలో డిఫాల్టిచెందుట ద్వారా వారి ఖాతాలు నాన్-పెర్ఫామింగ్ అసెట్ (ఎన్‌పిఏ)గా వర్గీకరించబడినవి. వారి గతంలో తెలిసిన చిరునామా పై సెక్యూరిటైజేషన్ అండ్ రీ-కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్-2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద వారికి నోటీసు జారీచేయబడినది. అయితే, వారికి బట్వాడా కానందున, ఈ బహిరంగ ప్రకటన రూపేనా ఇందుమూలంగా తెలియజేయబడుచున్నది.

క్ర. సం.	రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు పేరు/ (రుణ ఖాతా నంబరు) & చిరునామా	స్వాధీనంచేసుకున్న సెక్యూర్డ్ అసెట్ ఆస్తి చిరునామా	పంపిన నోటీసు తేదీ/ నోటీసు తేదీ నాటికి బకాయి మొత్తాలు	ఎన్‌పిఏ తేది
1.	సిరిగిరి నరసింహా రావు (రుణగ్రహీత), సిరిగిరి సంగీత (సహ-రుణగ్రహీత), డోర్ సం.48-11-3/6/3, 8వ లైన్, కరెన్సీ నగర్, విజయవాడ, ఆం.ప్ర-520008. LHVJW00001452446.	201, ఆర్ఎస్ నం.431/11, అయోధ్యాస్ బొంతు విజయ రెసిడెన్సీ, ఎన్‌టిఆర్ విగ్రహం, నున్నా-431/11, విజయవాడ, ఆం.ప్ర-520004. సరిహద్దులు: ఉత్తరం: ఒపెన్ టు స్కై, దక్షిణం: ఫ్లాట్ నం.ఎఫ్ఎఫ్ 202, తూర్పు: ఒపెన్ టు స్కై, పడమర: ఉమ్మడి కారిడార్.	23-12-2024 Rs. 35,71,739.94/-	09-Dec-2024
2.	షేక్ నాగుల్ మీరా (రుణగ్రహీత), షేక్ నాగుల్ బీ (సహ-రుణగ్రహీత), డోర్ నం.7-55, లేమల్లె, అమరావతి, గుంటూరు, ఆం.ప్ర-522016. LHGTR00001408621.	డోర్ నం.7-55, డి.నం.333/1, లేమల్లె గ్రామపంచాయతి, అమ్మవారి టెంపుల్ దగ్గర, 333/1, గుంటూరు, ఆం.ప్ర-522016. సరిహద్దులు: ఉత్తరం: సి. షెడ్యూలు ఆస్తి, దక్షిణం: ఎ షెడ్యూలు ఆస్తి, తూర్పు: యజమాని షేక్ హుసేన్ సాహెబ్, పడమర: పంచాయతి బాజారు.	23-12-2024 Rs. 5,52,735.12/-	09-Dec-2024

నోటీసుకు ప్రత్యామ్నంగా చర్యలు తీసుకోబడుచున్నవి. పై రుణగ్రహీతలు మరియు/లేదా వారి హామీదారులు (వర్తించునట్లుగా) ఈ నోటీసు ప్రచురించబడిన తేది నుండి 60 రోజుల కాలవ్యవధిలోగా బకాయిని తిరిగి చెల్లించవలసిందిగా సలహా ఇవ్వబడుచున్నది లేనిచో, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క నియమాల ప్రకారం తదుపరి చర్యలు తీసుకోబడుతాయి.

తేది: డిసెంబర్ 28, 2024, ప్రదేశం: విజయవాడ, గుంటూరు. **అధీకృత అధికారి, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**

ఇ-వేలం అమ్మకపు ప్రకటన
ఇడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్
CIN: U67100MH2007PLC174759
రిటైల్ సెంట్రల్ & రిజిష్టర్డు ఆఫీసు: ఇడెల్‌వీస్ హౌస్, ఆఫ్ సిఎస్‌టి రోడ్, కలినా, ముంబయి-400098

ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("రూల్స్") యొక్క రూల్ 8(6)తో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిర సెక్యూర్డ్ అసెట్స్ అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

దిగువ పేర్కొన్న అసైనర్ యొక్క (ఇకమీదట ('అసైనర్/ ఒరిజినల్ లెండర్')యొక్క ఫైనాన్సియల్ వసతులను సంబంధించి దిగువ కాలమ్‌లో మరింత స్పష్టంగా పేర్కొన్న వివిధ ట్రస్టీల యొక్క ట్రస్టీగా దీని సామర్థ్యంలో వ్యవహరిస్తున్న **ఇడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్** కు కేటాయించింది. సదరు అసైన్‌మెంట్‌ను అనుసరించి, అసైనర్ యొక్క షూస్‌లోకి ఇఏఆర్‌సి ప్రవేశించింది మరియు సెక్యూర్డు క్రెడిటార్‌గా దీని అన్ని హక్కులను ఇఏఆర్‌సి వినియోగిస్తుంది. ఇఏఆర్‌సి, సెక్యూర్డు క్రెడిటార్‌గా దీని సామర్థ్యంలో వ్యవహరిస్తూ SARFAESI చట్టంలోని సెక్షన్ 13(4) మరియు అందులోని రూల్స్‌ను అనుసరించి దిగువ పేర్కొన్న సెక్యూర్డు అసెట్స్‌ను స్వాధీనంలోకి తీసుకున్నారు. ఇందుమూలంగా 15 రోజుల నోటీసును సర్వజనులకు మరియు రుణగ్రహీత మరియు హామీదారులకు ప్రత్యేకంగా ఇవ్వబడునది ఏమనగా, సెక్యూర్డ్ క్రెడిటార్ వారి పేరున దిగువ వివరించిన స్థిరా సెక్యూర్డ్ అసెట్స్ తాకట్టుపెట్టినవాటిని ఏదైతే సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి (ఏఓ) ద్వారా భౌతికంగా స్వాధీనం చేసుకోబడినది, దానిని "ఎక్కడ ఉన్నది మరియు అది అక్కడ అలాగే ప్రాతిపదికన" రుణగ్రహీత మరియు హామీదారుల నుండి ఇఏఆర్‌సిచే స్వీకరించబడిన ఏదేని నగదును తీసివేసి దానిపై తదుపరి వడ్డీ మరియు ఇతర వ్యయాలు/ఖర్చులతోపాటు ఇఏఆర్‌సికి బాకీయున్న ఇందు దిగువ పేర్కొన్న బకాయిల రికవరీ కొరకు విక్రయించబడుతుంది. రిజర్వు ధర మరియుధరావత్తు ప్రతి ఆస్తి కొరకు దిగువ పేర్కొనబడినవి.

వేలం కొరకు పెట్టబడిన సెక్యూర్డు అసెట్ వివరాలు:

క్ర సం	రుణ ఖాతా నెంబరు	రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ హామీదారుల పేరు	ట్రస్టు పేరు	26.12.2024 నాటికి పూర్తి బకాయి మొత్తాలు రూ.లలో	రిజర్వు ధర (రూ.లలో)	ధరావత్తు (ఇఎండి) (రూ.లలో)	వేలం తేది & సమయం	స్వాధీనతా విధానం
2.	02400005793/ PHFL	1) శ్రీ కిరణ్ కుమారి చప్పిడి ("రుణగ్రహీత"), 2) శ్రీ విజయ్ కుమార్ కొంగల ("సహ-రుణగ్రహీత")	ఇఏఆర్‌సి ట్రస్టు ఎస్‌సి477	Rs. 32,70,945.99	Rs. 4,00,000	Rs. 40,000	21-01-2025 at 3:00pm	భౌతికంగా

తనఖాపెట్టిన ఆస్తి వివరణ: కొమరవోలు గ్రామం, పామర్రు మండలం కృష్ణా జిల్లా పామర్రు సబ్-రిజిస్ట్రీ అధికార పరిధిలో మరియు సబ్-రిజిస్ట్రీ పరిధిలో జిల్లా-విజయవాడ తూర్పు రిజిస్ట్రీ పరిధిలోని కిరణ్ బాబు డ్రీమ్ సిటీ ఫేజ్ 2, ఏపి సిఆర్‌డిఏ ఆమోదించబడిన లేఅవుట్ నెం.11/2016/విజేఏ ఆధారంగా ఎక1-64 సెంట్ల మొత్తం విస్తీర్ణంలోని ఆర్ఎస్ నెం.196/1లోని 181 చ.గ.ల విస్తీర్ణంతో ప్లాట్ నెం.83 యొక్క మొత్తం భాగం. **సరిహద్దులు: తూర్పు:** ఇతరుల ఆస్తి 30-0 అ.లు, **దక్షిణం:** ప్లాట్ నెం: 84యొక్క 54-5 అ.లు, **పడమర:** 40-అ.ల వెడల్పు రోడ్డు-30.0 అ.లు, **ఉత్తరం:** ప్లాట్ నెం: 82 యొక్క 53.8 అ.లు. పైన పేర్కొన్న సరిహద్దుల మధ్య ప్లాట్ నెం:83 విస్తీర్ణంలో 181 చ.గజాలు లేఅవుట్ ప్లాన్‌లో చూపబడిన అన్ని సౌలభ్య హక్కులతో.

వేలం ప్రక్రియకు సంబంధించి ముఖ్యమైన సమాచారం:

1	ముంబయి వద్ద చెల్లుబాటగునట్లు "ఇడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్-ఈఎండి ఖాతా" పేరున అన్ని డిమాండ్ డ్రాఫ్టులు (డిడి) తీయవలెను.	
2	ధరావత్తు చెల్లింపులు ఆర్టీజిఎస్ ద్వారా వీరికి చెల్లించాలి: **ఖాతా నెం.పేరు. ఇడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్-ఈఎండి ఖాతా" ఖాతా నెంబరు: 000405158602; బ్యాంక్ పేరు -ఐసిఐసిఐ బ్యాంక్, ఐఎఫ్ఎస్‌సి కోడ్: IFSC ICIC0000004**	
3	ధరావత్తు సమర్పించుటకు చివరి తేది:	వేలం తేదికి 1 రోజు ముందు అందవలెను
4	బిడ్లు దాఖలుచేయు ప్రదేశం:	1వ అంతస్తు, ఇడెల్‌వీస్ హౌస్, ఆఫ్ సిఎస్‌టి రోడ్, ముంబయి-400098
5	వేలం ప్రదేశం (వేలం కొరకు వెబ్‌సైట్)	**ఇ-వేలం (https://auction.edelweissarc.in)**
6	సంప్రదించు వివరాలు	**టోల్ ఫ్రీ నెంబరు: 1800 266 6540**
7	ఆస్తి తనఖీచేయు తేది & సమయం	ముందస్తు అనుమతి ప్రకారం

అమ్మకపు వివరణాత్మక నియమ& నిబంధనల కొరకు, దయచేసి ఇఏఆర్‌సి వెబ్‌సైట్ అనగా, **https://auction.edelweissarc.in** లో ఇవ్వబడిన లింకును చూడండి.

ప్రదేశం: ముంబయి సం/- అధీకృత అధికారి
తేది: 26-12-2024 ఇడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ తరపున
Edelweiss Asset Reconstruction

మీకోసం

పాలను చాలాసేపు కాయడం మర్చిపోతే అవి విరిగిపోయే అవకాశం ఉంటుంది. అలా కాకుండా ఉండాలంటే పొయ్యిమీద పెట్టేటప్పుడు రెండు చుక్కల కొబ్బరినూనె వేయాలి.

జీవన సౌరభం

ప్రశంసలకు ఎక్కువ పొంగిపోవద్దు. ఎందుకంటే విమర్శలను తట్టుకోవడం కష్టమౌతుంది.

తెలివైన జింక

ఒక రోజు చిత్రసేన మహారాజు వేట కోసం గుర్రంపై అడవికి వెళ్ళాడు. అడవిలో చాలా సేపు జంతువుల కోసం తిరిగాడు. ఒక్క జంతువూ కూడా కనిపించలేదు. తిరిగి తిరిగి అలసిపోయి కాసేపు చెట్టు కింద విశ్రాంతి తీసుకున్నాడు. దగ్గరలో ఉన్న చెరువు నీరు తాగి, మళ్ళీ వేట మొదలుపెట్టాడు. ఈసారి దారిలో ఒక జింక కనిపించింది. దానిని చంపబోయాడు. ఆ జింక తెలివైనది. ఎలాగోలా తప్పించుకోవాలనుకుంది.

వెంటనే 'రాజు గారు నన్ను చంపకండి. ఈ అడవిలో బంగారు నిధి ఉన్న చోటు చెబుతాను' అంది.

నిధి మాట వినగానే రాజుకు ఆశ కలిగింది. 'నిధి ఎక్కడ?' అని అడిగాడు. 'నన్ను చంపను అని మాట ఇస్తే, చూపిస్తాను' అంది జింక. రాజు 'సరే' అన్నాడు. జింక రాజును ఒక గుహ లోపలికి తీసుకెళ్ళింది. చాలా దూరం తీసుకెళ్ళింది. రాజు ఆశతో జింక వెనుక వెళ్ళాడు. తర్వాత జింక వేగంగా పరుగెత్తి, తప్పించుకుని బయటకు వచ్చింది. రాజు జింకను వెంబడించలేక మధ్యలోనే ఆగిపోయాడు. జింక ఎంతసేపటికీ కనిపించకపోవడంతో వెనుదిరిగి వెళ్లిపోయాడు.

– బొల్లవేని రంజిత్,
8వ తరగతి,
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,
అనంత సాగర్,
సిద్ధిపేట జిల్లా.

ఆటలంటే మాకిష్టం

ఇష్టం .. ఇష్టం.. మాకిష్టం
వైకుంఠపాళీ మా కిష్టం
వాన పడవలు మాకిష్టం
బొంగరాలాట మాకిష్టం
కోతి కొమ్మచ్చి మాకిష్టం

ఇష్టం.. ఇష్టం.. మాకిష్టం
తొక్కుడు బిళ్ళ మాకిష్టం
అష్టా చెమ్మ మాకిష్టం
కుంటుడు ఆట మాకిష్టం
కళ్ళకి గంతాట మాకిష్టం

ఇష్టం.. ఇష్టం.. మాకిష్టం
దాగుడు మూతలు మాకిష్టం
పరుగు పందెం మాకిష్టం
చదరంగం అంటే మాకిష్టం
ఖో..ఖో.. అంటే మాకిష్టం

ఇష్టం.. ఇష్టం.. మాకిష్టం
కబడ్డీ అంటే మాకిష్టం
గోటు బిళ్ళ మాకిష్టం
గిల్లా దండా మాకిష్టం
క్రికెట్ అంటే మాకిష్టం

– కయ్యూరు బాలసుబ్రమణ్యం,
77802 77240.

నేను గీసిన బొమ్మ

- భవాని,
10వ తరగతి,
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, హవేళి ఘణపూర్, మెదక్ జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

అవగాహన.. అప్రమత్తతే కీలకం

డాక్టర్ సిహెచ్.మనోజ్‌కుమార్,
ఎంబిబిఎస్, ఎండి, ఎఫ్ఐసిపి, ఎఫ్ఐఎసిఎం,
ఎఫ్ఐఎంఎస్ఎ, ఎఫ్‌జిఎస్ఐ, కన్సల్టెంట్ ఫిజీషియన్,
మణిపాల్ ఆసుపత్రి, తాడేపల్లి, గుంటూరుజిల్లా,
9440441461

ఏటేటా ప్రపంచవ్యాప్తంగా అంటువ్యాధులు (ఇన్ఫెక్షన్ డిసీజెస్) ప్రబలుతూ ప్రజలను భయానికి గురిచేస్తున్నాయి. ఇవి ఒక వ్యక్తి నుంచి మరొకరికి వ్యాప్తిచెందుతూ నిరంతరం సవాల్‌గా మారుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలు వివిధ రంగాల్లో పరస్పరం అనుసంధానించబడటంతో వ్యాధులు కూడా సరిహద్దులు దాటుతున్నాయి. పరస్పర సమన్వయంతో ప్రపంచం మొత్తంగా వీటి నియంత్రణకు కృషిచేయాల్సిన ఆవశ్యకత నేడు పెరిగింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఒ) ఆ దిశగా పరిశోధనలు, నియంత్రణకు కృషి చేస్తోంది.

ప్రపంచవ్యాప్తంగా పరిశీలిస్తే 17 లక్షల వైరస్‌లు ఉన్నట్లుగా సమాచారం. ఇవి ముఖ్యంగా జంతువులు, పక్షులకు వ్యాప్తిస్తున్నాయి. ఇవి ఎప్పుడైనా మానవాళిపై ప్రభావాన్ని చూపించొచ్చు. ఇప్పటికే పశ్చిమ ఆఫ్రికాలో ఎబోలా ప్రకంపనలు సృష్టిస్తోంది. జికా వైరస్, ఇంకా డింగా డింగా జబ్బు నేడు భయపెడుతున్నాయి. కరోనా–19 మనకు అనేక పాఠాలు నేర్పింది. ఆరోగ్యపరంగా మనం ఎలా ఉండాలో, ఏయే జాగ్రత్తలు పాటించాలో ప్రపంచ పౌర సమాజానికి తెలియజెప్పింది. డబ్ల్యుహెచ్ఒ ఏటేటా డిసెంబర్ 27న అంతర్జాతీయ అంటువ్యాధి సంసిద్ధత దినోత్సవాన్ని నిర్వహిస్తోంది. 'అంటువ్యాధులు–పరిశోధనలు– నివారణా మార్గాలు– అవగాహనా కార్యక్రమాలు' ఏర్పాటు చేయటం ఈ కార్యక్రమం ప్రధానోద్దేశ్యం.

అంటువ్యాధులను ఇలా చూడొచ్చు

అంటువ్యాధులను రెండు రకాలుగా వర్గీకరించొచ్చు. ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందేవి. ఇవి సూక్ష్మక్రిములు (బ్యాక్టీరియా), వైరస్, ఫంగస్, పరాన్న జీవికి సంబంధించిన జబ్బులు. రెండోది అంటువ్యాధి కాకుండా మిగిలిన జబ్బులు. ఇవి మొత్తం జీవన శైలికి సంబంధించినవి.

ఉదా : షుగర్, గుండె జబ్బులు, బిపి.

మానసిక వ్యాధులు : డిప్రెషన్, యాంగ్జైటీ,

వాతావరణంతో వచ్చే జబ్బులు : ఫుడ్ పాయిజన్, కలుషిత నీటి వ్యాధులు

ఆహార లోపంతో వచ్చే జబ్బులు (న్యూట్రీషనల్ డిసీజెస్): ఊబకాయం, విటమిన్ లోపంతో వచ్చేవి.

ఎలా వ్యాప్తి చెందుతాయంటే...

అంటువ్యాధులు మానవ నిర్లక్ష్యంతో కూడా వస్తుంటాయి. అందువల్ల ముందస్తుగా జీవనశైలికి సంబంధించిన మార్పులు, జాగ్రత్తలు తీసుకోవటం ద్వారా వాటి బారి నుంచి దూరంగా ఉండొచ్చు. అయితే ఎపిడమిక్స్ (అంటువ్యాధులు), ఎండమిక్స్ (ప్రదేశం వాతావరణం), పాండమిక్ (మహమ్మారి)గా చెప్పుకోవచ్చు.

ఎపిడమిక్స్ : ఒకే సమయంలో ఒకే ప్రాంతంలో ఏదైనా ఒక వ్యాధి ఎక్కువగా నమోదు అవ్వడాన్ని ఎపిడమిక్ అంటారు. ఉదా : వర్షాకాలంలో డెంగ్యూ జ్వరాలు ఎక్కువగా రావటం

ఎండమిక్స్ : ఏదైనా ఒక ప్రాంతంలో ఒక వ్యాధి సంవత్సరం పొడగునా వ్యాప్తి చెందటం ఉదా : మలేరియా

పాండమిక్ : ఏదైనా వ్యాధి ప్రపంచవ్యాప్తంగా అనేక మందికి ఒకేకాలంలో నమోదు కావటం. ఉదా : కోవిడ్ 19. ఇది అనేక దేశాల్లో ఒకేసారి అనేక మందికి వ్యాప్తి చెందింది.

ఎండమిక్ జబ్బులు ఏడాది పొడవునా కన్పిస్తాయి. ఎఫెండమిక్, పాండమిక్ మాత్రం సంవత్సరంలో కొన్ని నెలలు మాత్రమే ఉండి తగ్గిపోతాయి. ఎండమిక్ సంసిద్ధతలో మనం ముఖ్యంగా ఒక వ్యాధి గురించి ఎలా వ్యాప్తి చెందుతుందో తెలుసుకొని వ్యాప్తి చెందకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటారు

దీనికి ముఖ్యంగా కావాల్సిన ప్రణాళికను తయారుచేసుకోవటం, దానిని ఆచరణల్లో పెట్టడానికి తగిన ఏర్పాట్లు చేసేందుకు ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఒ) సంస్థ కృషిచేస్తూ ఉంటుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, స్థానిక సంస్థలు తమవంతుగా కృషిని కొనసాగిస్తుంటాయి.

అరికట్టడమే ముఖ్యం

ముందుగా అంటువ్యాధి ప్రబలుతుందని గుర్తించటం, ఆ తర్వాత ప్రభుత్వ యంత్రాంగం ఆరోగ్య సంస్థల ద్వారా తగిన పరీక్షలు నిర్వహించి ఆ వ్యాధిని గుర్తిస్తారు. వ్యాధిని గుర్తించిన తర్వాత దాంతో వచ్చే పరిణామాలు, దుష్పరిణామాలు గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తారు. అంతేకాకుండా ఆ వ్యాధి ఎక్కువగా ప్రబలకుండా విస్తృత ప్రచారం చేయటం, నియంత్రణ చర్యలు చేపట్టి ఎక్కువ సంఖ్యలో ప్రజలు ఇబ్బంది పడకుండా చూస్తూ ఉంటారు.

ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు సమన్వయంతో ఆ వ్యాధి గురించి పరీక్షలు చికిత్స చేసే విధానం గురించి తోడ్పాటును అందించుకుంటూ ఉంటాయి. వ్యాధికి సంబంధించిన పరిశోధనల్లో టీకాలు, చికిత్సకు కావాల్సిన పరిజ్ఞానాన్ని పెంపొందించుకుంటాయి. వ్యాధి తగ్గుముఖం పట్టిన తర్వాత మళ్లీ ప్రబలకుండా దాని గురించి పర్యవేక్షణ జరుపుతూ ఉండాలి.

సన్నద్ధత కూడా ముఖ్యమే

అంటువ్యాధులను నివారించేందుకు డబ్ల్యుహెచ్ఒతోపాటు ప్రపంచంలోని పలు దేశాలు పరిశోధనలు కొనసాగిస్తూనే ఉన్నాయి. అంటువ్యాధుల కారకాలను ముందస్తుగా గుర్తించటం, వ్యాధుల ముప్పును ముందుగానే అంచనా వేయటం, విస్తృత వేగంతో వాటిని ఎదుర్కొనే చర్యలు చేపట్టడానికి ప్రయత్నాలు చేయాల్సివుంది. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసిఎంఆర్), నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ (ఎన్ఐవి), నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎపిడమాలజీ (ఎన్ఐఇ) వంటి సంస్థలు పనిచేస్తున్నాయి. వీటికి అమెరికా అంటువ్యాధుల నియంత్రణ, నివారణా కేంద్రం (సిడిసి) కూడా కొంత ఆర్థిక సహాయం అందిస్తోంది. వీటిలో ప్రధానంగా 'వన్ హెల్త్' పద్ధతిలో జంతువుల నుంచి మానవులకు సంక్రమించే వ్యాధులను ముందుగానే గుర్తించి నియంత్రించటం, వ్యాక్సిన్ భద్రత వ్యవస్థలను పర్యవేక్షించటం, అంటువ్యాధుల విజృంభణ సమయంలో అవసరమైన ప్రజారోగ్య సిబ్బందిని క్షేత్రస్థాయిలో ఉపయోగించటం వంటి చర్యలకు ఇవి ప్రాధాన్యత ఇస్తున్నాయి.

సంభాషణ : యడవల్లి శ్రీనివాసరావు

రంగవల్లి



20 చుక్కలు 2 వరుసలు, 2 వచ్చేవరకు (సరి చుక్క)

అనుమోలు రజిత,
గాంధీచౌక్,
వైరా.

మా చిరునామా
మెయిల్ ఐడి : jeevanapageps@gmail.com
వాట్సాప్ : 83329 25496

విద్యుత్ ప్రైవేటీకరణను ఆపండి

- ఛండీగఢ్‌లో బిజిలి పంచాయతీ డిమాండ్
- 31న అన్ని రాష్ట్రాల్లోనూ చలో రాజ్‌భవన్

ఆందోళన చేస్తున్న విద్యుత్ ఉద్యోగులు

ఛండీగఢ్ : విద్యుత్ ప్రైవేటీకరణను ఆపాలని నేషనల్ కోర్డినేషన్ కమిటీ ఆఫ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ అండ్ ఇంజనీర్స్ (ఎన్‌సిసిఒఇఇ) డిమాండ్ చేసింది. ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఆందోళనలను చేపట్టనున్నట్లు తెలిపింది. ఎన్‌సిసిఒఇఇ ఆధ్వర్యంలో ఈ నెల 25న ఛండీగఢ్‌లో జరిగిన 'బిజిలీ పంచాయితీ'కు విశేష స్పందన లభించిందని పేర్కొంది. ఛండీగఢ్ కేంద్ర పాలిత ప్రాంత విద్యుత్ విభాగాన్ని ప్రైవేటీకరించ డానికి వ్యతిరేకంగా నిర్వహించిన ఈ పంచాయతీలో వేలాది మంది ప్రజలు పాల్గొన్నారు. హర్యానా, పంజాబ్‌తో పాటు హిమాచల్‌ప్రదేశ్, జమ్మూకాశ్మీర్ సైతం వందలాది మంది ఈ కార్యాక్రమానికి తరలివచ్చారు. ప్రైవేటీకరణ చర్యలను విరమించే వరకు దేశవ్యాప్తంగా పోరాటం కొనసాగించాలని తీర్మానించారు. ఇందుకు ఉద్యమ కార్యాచరణను రూపొందించారు. ఈ నెల 31న మధ్యాహ్నం 12 గంటల నుంచి ఒంటి గంట వరకూ విద్యుత్ ఉద్యోగులు విధులను బహిష్కరించి అన్ని రాష్ట్ర రాజధానుల్లోనూ రాజ్‌భవన్‌లకు ర్యాలీగా వెళ్లనున్నారు. కాగా, ఈ పంచాయతీ సందర్భంగా విద్యుత్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ ర్యాలీలో మహిళలు, చిన్నారులు, కార్మికులు, వినియోగదారులు, నిర్వాసితుల సంక్షేమ సంఘాల సభ్యులు, రైతు సంఘాలు, గ్రామ పోరాట కమిటీలు, వివిధ రాజకీయ పార్టీలు కలిసికట్టుగా పాల్గొని విద్యుత్ ప్రైవేటీకరణను వ్యతిరేకించారు. ఈ బిజిలీ పంచాయితీలో ఇఇఎఫ్ఐ ఉపాధ్యక్షులు, ఎఐఎస్‌జిఇఎఫ్ ప్రధాన కార్యదర్శి సుభాష్ లాంబ, ఇఇఎఫ్ఐ కార్యదర్శి సుదీప్ దుత్తా,కిసాన్‌సభ ప్రధాన కార్యదర్శి విజూ కృష్ణన్, ఎఐపిఇఎఫ్ చైర్మన్ శైలేందర్ దుబే, చండీగఢ్ మేయర్ కుల్దీప్ కుమార్ పాల్గొన్నారు.

తాత్కాలిక అధ్యక్షుడిపైనా అభిశంసన

- హన్ డక్ తొలగింపునకు దక్షిణ కొరియా పార్లమెంటు తీర్మానం
- అధినేతలపై వేటు వరుసగా రెండోసారి

సియోల్ : దక్షిణ కొరియా తాత్కాలిక అధ్యక్షుడు హన్ డక్ సూ సైతం అభిశంసనకు గురయ్యారు. ఈ మేరకు పార్లమెంట్‌లో మెజారిటీ సభ్యులు శుక్రవారం ఓటు వేశారు. దేశంలో సైనిక పాలన (మార్షల్ లా) విధించినందుకు ఈ నెల 14న నాటి అధ్యక్షుడు యూన్ సుక్ యోల్‌ను అభిశంసించిన సంగతి తెలిసిందే. యూన్ సస్పెండ్ కావడంతో అప్పటి నుండి ఆయన స్థానంలో ప్రధాని హన్ తాత్కాలిక అధ్యక్షులుగా వ్యవహరిస్తున్నారు. తాజాగా హన్‌పైనా అభిశంసన తీర్మానం ద్వారా వేటు పడింది. దీంతో ఆర్థిక మంత్రి చోయి సంగ్ మొక్‌ను తాత్కాలిక అధ్యక్ష బాధ్యతలు చేపడతారని భావిస్తున్నారు. 300 మంది సభ్యులు గల పార్లమెంట్‌లో 192 మంది ఎంపీలు హన్‌ను అభిశంసించేందుకు అనుకూలంగా ఓటు వేశారు. కాగా ప్రతిపక్ష ఎంపీలు హన్‌ను ప్రధానిగా కూడా తొలగించాలని కోరుతున్నారు. తాత్కాలిక అధ్యక్షుడిని అభిశంసించడం దక్షిణ కొరియా చరిత్రలో ఇదే మొదటిసారి.

పనామా జోలికొస్తే ఊరుకోం!

- ట్రంప్ వ్యాఖ్యలపై లాటిన్ అమెరికా దేశాల ఆగ్రహం



వాషింగ్టన్/పనామా : అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ వారం రోజులుగా వెలువరిస్తున్న క్రిస్మస్ సందేశాల్లో కెనడా, పనామా కెనాల్, గ్రీన్‌ల్యాండ్‌ను అమెరికా కలుపుకోవాలన్న దుర్మార్గమైన ఆలోచనలను ముందుకు తెచ్చారు. తన సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లో ఈ సందేశాలను వరుసగా పోస్ట్ చేస్తూ, పనామా కెనాల్‌ను స్వాధీనం చేసుకోవడం గురించి ప్రస్తావించారు. పనామా వసూలు చేస్తున్న సుంకాలు హాస్యాస్పదంగా ఉన్నాయని, జనవరి 1 నుంచి ఈ చార్జీలు పెంచితే .పనామా కాలువ "తప్పు చేతుల్లోకి" పడుతోందని. ఇలా అయితే పనామా కాల్వను తమ అధీనంలోకి తెచ్చుకుంటామని బెదిరించారు. ట్రంప్ వ్యాఖ్యలపై పనామా , వెనిజులా తదితర లాటిన్ అమెరికన్ దేశాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి.

అట్లాంటిక్ , పసిఫిక్ మహాసముద్రాలను కలిపే ఈ పనామా కాలువ 1914లో ప్రారంభించబడింది. 1977 వరకు అమెరికా దీనిని నియంత్రించింది. 1999లో పనామా పూర్తి ప్రాదేశిక సార్వభౌమత్వం కిందికి తిరిగి వచ్చింది. ఆదివారం, పనామా ప్రెసిడెంట్ జోస్ రౌల్ ములినో లో పోస్ట్ చేసిన వీడియోలో పనామా కెనాల్ దాని ప్రక్కనే ఉన్న మండలాల్లోని ప్రతి అంగుళం పనామా సార్వభౌమాధికారంలో భాగమేనని చెప్పారు. దేశ సార్వభౌమాధికారం, స్వాతంత్ర్యానికి సంబంధించిన అంశంపై అమెరికాతో చర్చించే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. చైనాతో సంబంధాలు పరస్పర ప్రయోజనాలతో కూడుకున్నవేనని పనామా అధ్యక్షుడు చెప్పారు. ట్రంప్ వ్యాఖ్యలను వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురో నిర్ద్వంద్వంగా తిరస్కరించారు. లాటిన్ అమెరికా ప్రజల సార్వభౌమత్వాన్ని కాపాడుకునేందుకు టోరిజో స్ఫూర్తితో పోరాడతామని ఆయన చెప్పారు. పనామా గడ్డ నుంచి చివరి వలస పాలనకు చరమ గీతం పాడిన యోధుడు ఒమర్ టోరిజో. ప్రాణాలైనా అర్పిస్తాం కానీ, సామ్రాజ్యవాదానికి తలొంచం అన్న టోరిజో మాటలను వ ఆయన ఉటంకిస్తూ పనామా కాలువపై పనామా ప్రజలకే నియంత్రణాధి కారం ఉంటుందని చెప్పారు. ఈ ప్రాంతంలో చైనా పట్టు పెరిగపోతోందని ట్రంప్ చేసిన ఆరోపణలను ఆయన తోసిపుచ్చారు.

రేణుక, దీప్తి దెబ్బకు
విండీస్ ఢమాల్

- చివరి వన్డేలో టీమిండియా ఘన విజయం
- 3–0తో వెస్టిండీస్ వైట్‌వాష్

వన్డే సిరీస్ ట్రోఫీతో భారత మహిళల జట్టు

వడోధర: భారత మహిళల జట్టు వెస్టిండీస్‌పై మూడో వన్డేలోనూ గెలిచి సిరీస్‌ను 3–0తో క్లీన్‌స్వీప్ చేసింది. శుక్రవారం జరిగిన నామమాత్రపు మూడో, చివరి వన్డేలో హర్మన్‌ప్రీత్ సేన ఐదు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. టాస్ గెలిచిన వెస్టిండీస్ తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. భారత బౌలర్ల ధాటికి విండీస్ బ్యాటింగ్ ఆర్డర్ కుప్పకూలింది. పేసర్ రేణుకా ఠాకూర్ సింగ్ నాలుగు వికెట్లతో చెలరేగగా.. స్పిన్నర్ దీప్తి శర్మ ఆరు వికెట్లతో దుమ్ములేపింది. దీంతో వెస్టిండీస్ 38.5 ఓవర్లలో కేవలం 162 పరుగులకే ఆలౌట్ అయింది. వెస్టిండీస్ బ్యాటర్లలో వికెట్ కీపర్ షెమానే కాంప్‌బెల్(46), చినెల్లె హెన్రీ(61), అలియా అలెనె(21) మాత్రమే రాణించారు. స్వల్ప లక్ష్యంతోనే బరిలోకి దిగిన టీమిండియాకు శుభారంభం దక్కలేదు. ఓపెనర్ స్మృతి మంధాన 4 పరుగులకే నిష్క్రమించగా.. మరో ఓపెనర్ ప్రతికా రావల్(18) నిరాశపరిచింది. వన్‌డౌన్‌లో వచ్చిన హర్లీన్ డియోల్(1) కూడా విఫలమైంది. ఆ తర్వాత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ ధనాధన్ దంచికొట్టింది. మొత్తంగా 22 బంతులు ఎదుర్కొని 7 ఫోర్ల సాయంతో 32 పరుగులు చేసింది. జెమీమా రోడ్రిగ్స్(29), దీప్తి శర్మ(39 నాటౌట్) రాణించారు. ఇక ఆఖర్లో రిచా ఘోష్ మెరుపులు మెరిపించింది. కేవలం 11 బంతుల్లోనే 23 పరుగులు చేసి జట్టును విజయతీరాలకు చేర్చింది. దీంతో భారత్ 28.2 ఓవర్లలో ఐదు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. ఈ సిరీస్‌కు ముందు జరిగిన మూడు టి20ల సిరీస్‌ను భారత్ 2–1తో చేజిక్కించుకోగా.. వన్డే సిరీస్‌ను 3–0తో కైవసం చేసింది. దీప్తి శర్మకు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్', రేణుకా సింగ్‌కు 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డులు దక్కాయి.

స్కోర్‌బోర్డు...

వెస్టిండీస్ మహిళల ఇన్నింగ్స్: జోసెఫ్ (సి)రిచా (బి)రేణుక 0, మాథ్యూస్ (బి)రేణుక 0, క్యాంప్‌బెలె (సి)రావల్ (బి)దీప్తి 46, డోటిన్ (బి)రేణుక 5, హెన్రీ (బి)దీప్తి 61, జేమ్స్ (సి)హర్మన్‌ప్రీత్ (బి)దీప్తి 1, అలెయానే (సి)రోడ్రిగ్స్ (బి)దీప్తి 21, మంగ్రు (సి)రోడ్రిగ్స్ (బి)రేణుక 9, ఫ్లెచర్ (సి)రోడ్రిగ్స్ (బి)దీప్తి 1, మునీసర్ (బి)దీప్తి 4, రాంబరాక్ (నాటౌట్) 3, అదనం 11. (38.5ఓవర్లలో ఆలౌట్) 162పరుగులు.

వికెట్ల పతనం: 1/0, 2/1, 3/9, 4/100, 5/102, 6/141, 7/150, 8/152, 9/158, 10/162 **బౌలింగ్:** రేణుక సింగ్ 9.5–0–29–4, టిటాస్ సద్దు 7–1–28–0, తనుజ 9–0–44–0, ప్రియా మిశ్రా 3–0–30–0, దీప్తి శర్మ 10–3–31–6

భారత మహిళల ఇన్నింగ్స్: స్మృతి మంధాన (సి)మున్సార్ (బి)అలియానే 4, ప్రతిక రావల్ (సి)క్యాంప్‌బెలె (బి)మాథ్యూస్ 18, హర్లిన్ డియోల్ (సి)క్యాంప్‌బెలె (బి)డోటిన్ 1, హర్మన్‌ప్రీత్ (బి)ఫ్లెచర్ 32, రోడ్రిగ్స్ (సి)డోటిన్ (బి)రాంబరాక్ 29, దీప్తి శర్మ (నాటౌట్) 39, రిచా ఘోష్ (నాటౌట్) 23, అదనం 21. (28.2ఓవర్లలో 5వికెట్ల నష్టానికి) 167పరుగులు. **వికెట్ల పతనం:** 1/22, 2/23, 3/55, 4/72, 5/129 **బౌలింగ్:** డోటిన్ 5–2–27–1, అలియానే 4–0–28–1, మాథ్యూస్ 9–1–31–1, ఫ్లెచర్ 4.2–0–42–1, రాంబరాక్ 5–0–29–1, మునీసర్ 1–0–9–0

కష్టాల్లో టీమిండియా

- భారత్–164/5
- ఆస్ట్రేలియా–474ఆలౌట్

మెల్‌బోర్న్: బాక్సింగ్ డే టెస్ట్ పట్టు జారుతోంది. రెండో రోజు ఆస్ట్రేలియాను 474పరుగులకు ఆలౌట్ చేసిన టీమిండియా.. ఆ తర్వాత 164పరుగులకే 5వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. సీనియర్ బ్యాటర్ స్టీవ్ స్మిత్(140) శతకానికి తోడు, కెప్టెన్ కమిన్స్(49) తృటిలో అర్ధసెంచరీని మిస్ చేసుకోగా.. టీమిండియా యువ ఓపెనర్ జైస్వాల్(82) అర్ధసెంచరీలతో రాణించడం రెండోరోజు ఆటలో విశేషాలు. టీమిండియా ఒక దశలో రెండు వికెట్ల నష్టానికి 153పరుగులతో ధీటుగా బదులిస్తున్నట్లు కనబడినా.. వరుసగా మూడు వికెట్లను చేజార్చుకుంది. నైట్‌వాచ్‌మెన్‌గా వచ్చిన ఆకాశ్ దీప్ 13 బంతులు ఆడి డకౌట్ అయ్యాడు. క్రీజ్‌లో పంత్(6), జడేజా(4) క్రీజ్‌లో ఉన్నారు.

కోహ్లికి ఆగ్రహం



నాలుగో టెస్టులో విరాట్ కోహ్లిని ఆసీస్ అభిమానులు తీవ్ర ఆగ్రహానికి గురిచేశారు. కోహ్లి ఔటై డ్రెస్సింగ్ రూమ్‌కు వెళ్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. కోహ్లి (36; 86 బంతుల్లో 4ఫోర్లు) బోలండ్ బౌలింగ్‌లో ఔటయ్యాడు. తర్వాత డ్రెస్సింగ్ రూమ్ వైపు వెళ్తున్న అతడ్ని ఆసీస్ అభిమానులు తమ మాటలతో రెచ్చగొట్టారు. ఇది గమనించిన కోహ్లి వెనక్కి వచ్చి వారిపైపు సీరియస్‌గా చూశాడు. దీంతో భద్రతా అధికారి ఒకరు కోహ్లికి నచ్చజెప్పి లోపలికి తీసుకెళ్లాడు. తొలుత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు సంతాపంగా భారత ఆటగాళ్లంతా నల్ల రిబ్బన్లు ధరించారు.



ఫైనల్‌కు హర్యానా, పట్నా

ప్రొ కబడ్డీ సీజన్–11

పూణే: ప్రొ కబడ్డీ సీజన్–11 ఫైనల్‌కు హర్యానా స్టీలర్స్, పట్నా పైరెట్స్ జట్లు ప్రవేశించాయి. శుక్రవారం జరిగిన సెమీస్‌లో హర్యానా జట్టు 28–25తో యుపి యోధాస్‌ను, పట్నా జట్టు 32–28 పాయింట్ల తేడాతో దబాంగ్ ఢిల్లీని ఓడించాయి. ఉత్కంఠభరితంగా సాగిన తొలి సెమీస్‌లో హర్యానా రైడర్ శివమ్ పటారే(7), వినయ్(6)రైడ్స్‌లో రాణించగా.. రాహుల్, సంజయ్ ట్యాకిల్స్‌లో మెరిసారు. హర్యానా జట్టు రెండుసార్లు యుపిని ఆలౌట్ చేసింది. పట్నా జట్టులో దేవంక్(8), అయాన్(8) రైడ్స్‌లో రాణించారు. పట్నా, హర్యానా స్టీలర్స్ మధ్య ఆదివారం టైటిల్ పోరు జరగనుంది.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68